ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

గుంటూరు

శుక్రవారం 25 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★

జిల్లా వ్యాప్తంగా చవితి సందడి

● ముస్తాబైన పందిళ్లు ● నేడు వినాయక చవితి



2

గుంటూరు నల్లచెరువు విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం

ప్రైవేటు పాఠశాలల రక్షణకు చట్టం తేవాలి


● ప్రైవేటు పాఠశాలల బంద్ విజయవంతం

19




గుంటూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రైవేటు స్కూల్ యాజమానులు, ఉపాధ్యాయులు

కాస్కో.. పందెం



● పోలింగ్ ముగిసినా నంద్యాలపై ఆగని బెట్టింగులు ● కౌంటింగ్‌కు నాలుగు రోజులు గడువు ఉండటమే కారణం ● భారీ పోలింగ్‌తో రెండు పార్టీలలో ధీమా ● సై...సై.. సయ్యారే అంటున్న టీడీపీ శ్రేణులు ● లగడపాటి సర్వేతో వైసీపీ వెనుకంజ



(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

నంద్యాల ఉప పోరు భారీగా జరిగింది. పోలింగ్‌కు ఓటర్లు పోటెత్తారు.. అదే క్రమంలో బెట్టింగ్‌ల జోరు కూడా తీవ్రమైంది. సహజంగా పోలింగ్ రోజు వరకే ఏ ఎన్నికలపైనైనా పందేలు జరుగుతాయి. అయితే నంద్యాల ఉపఎన్నికపై మాత్రం ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా తీవ్రమవుతున్నాయి. పోలింగ్‌కు కౌంటింగ్‌కు మధ్య నాలుగు రోజులు గడువు ఉండటంతో బెట్టింగుల జోరుకొనసాగుతున్నది. సోమవారం కౌంటింగ్‌తో పోలింగ్ సరళిని పరిశీలించి, ప్రశాంతంగా ఆలోచించుకొని బెట్టింగ్‌లు కాస్తున్నారు. పోలింగ్‌కు ముందే రెండు తెలుగు రాష్టాలలోనే కాకుండా అమెరికాలో ఉండే ఎన్‌ఆర్‌ఐలు సైతం భారీ ఎత్తున పందేలు వేసుకున్నారు. అప్పట్లో జరిగిన బెట్టింగులు రూపాయికి రూపాయి ఇచ్చే విధంగా జరిగాయి. పోలింగ్ తరువాత పందేల తీరు మారింది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగా ఉన్నందు వల్లే ఎక్కువ శాతం ఓట్లు పోలయ్యాయని వైసీపీ శ్రేణులు పైకి ధీమా వ్యక్తం చేస్తూనే పందెం మాత్రం ధైర్యంగా వెయ్యలేకపో తున్నాయి. రూపాయన్నరకు తాము రూపాయ మాత్రమే ఇచ్చుకుంటామని ముందుకు వస్తున్నారు.

దేనికైనా టీడీపీ శ్రేణుల సై...

అభివృద్ధికి పట్టం కట్టేందుకే ఓటర్లు పెద్దఎత్తున తరలివచ్చి పోలింగ్‌లో పాల్గొన్నారని, పైగా భూమా కుటుంబంపై పెల్లుబికిన (మిగతా 19లో)

ప్రభుత్వాస్పత్రుల్లో ఆధునిక లేబర్ రూంలు

మాతృ మరణాల నియంత్రణే లక్ష్యంగా చర్యలు ● కేంద్రం నూతన మార్గదర్శకాలు 19

ఉప రాష్ట్రపతి పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు

8

మట్టి గణపతికి.. జై

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వద్దు.. మట్టి గణపతిని పూజిద్దాం అంటూ పర్యావరణ స్పృహతో పలువురు ముందుకు వస్తున్నారు. చిలకలూరిపేట క్రేజీ గైస్ ఆధ్వర్యంలో రూ.1.5లక్షల వ్యయంతో పర్యావరణ మట్టి గణపతిని, పొన్నూరులోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ ఆధ్వర్యంలో 15 అడుగుల ఎకో ఫ్రెండ్లీ గణపతిని ఏర్పాటు చేశారు.



చిలకలూరిపేట : క్రేజీ గైస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి



పొన్నూరు : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన మట్టి గణనాథుడు





గుంటూరు మార్కెట్ వద్ద కొనుగోలు దారులు

జిల్లా వ్యాప్తంగా చవితి సందడి

● ముస్తాబైన పందిళ్లు ● నేడు వినాయక చవితి



అరండల్‌పేట 11/1లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం

గుంటూరు(సాంస్కృతికం): జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలకు పందిళ్లు ముస్తాబయ్యాయి. గుంటూరు నగరంతో పాటు జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో వాడవాడలా శుక్రవారం చవితి వేడుకలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్లు రంగురంగుల విద్యుత్ దీప కాంతులతో వెలుగులీనుతున్నాయి. పందిళ్లలోని వేదికలపై 9 నుంచి సుమారు 25 అడుగుల భారీ గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారు. పలు భంగిమల్లో ఉన్న స్వామి విగ్రహాలకు పందిళ్లలో వాయు ప్రతిష్ట చేశారు. మామిడి తోరణాలతో, అరటి బోదెలతో, కొబ్బరి మట్టలతో పలు రకాల రంగుల వస్త్రాలతో వేదికలను అలంకరించారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. పందిళ్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.



గణనాథులను కొనుగోలు చేస్తున్న ప్రజలు





వినాయక చవితి ఉత్సవాల్లో చిన్నారి అనన్య

జోన్‌లో 19 మంది ఏఈవోలకు ఏవోలుగా పదోన్నతులు

● కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ ఆదేశాలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జోన్‌లోని వ్యవసాయ శాఖలో పని చేస్తున్న ఏఈవోలకు ఏవోలుగా పదోన్నతులు కల్పిస్తూ ఆ శాఖ రాష్ట్ర కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ గురువారం రాత్రి ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల వ్యవసాయశాఖలో పదోన్నతులు కల్పించారు. జేడీలు అడిషనల్ డైరెక్టర్లుగా, డీడీలు జేడీలుగా, ఏడీలు డీడీలుగా, ఏవోలు ఏడీలుగా పదోన్నతులు పొందారు. దీనిలో భాగంగా ఏఈవోలకు ఏవోలుగా పదోన్నతులు ఇచ్చారు. చివరి దశలో ఎంపీవోలకు ఏఈవోలుగా పదోన్నతులు కల్పించాల్సి ఉంది.

గుంటూరు జిల్లా: బాపట్ల మండలంలో పని చేస్తున్న కీతావత్ శారదను బాపట్లలోని ప్రాంతీయ భూసారపరీక్షా కేంద్రానికి కేటాయించారు. దాచేపల్లి మండలం తంగెడలో పని చేస్తున్న కాసరగడ్డ రామమ్మకు పదోన్నతి కల్పించి ప్రకాశం జిల్లా వలేటివారిపాలెం మండల వ్యవసాయశాఖాధికారిగా నియమించారు. ఫిరంగిపురంలో పని చేస్తున్న విప్పర్ల ప్రసాద్‌ను అచ్చంపేట మండల వ్యవసాయశాఖాధికారిగా నియమించారు. వట్టిచెరుకూరు మండలం చెమళ్ళమూడిలో పని చేస్తున్న ఉల్లంగుంట సుధాకర్‌ను బాపట్ల మండల వ్యవసాయ శాఖాధికారిగా నియమించారు. మాచవరం మండలం మల్లవోలులో పని చేస్తున్న ఎం. అరుణను ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం వ్యవసాయశాఖాధికారిగా నియమించారు. పెదకాకానిలో పని చేస్తున్న చిర్రావూరు సత్యానందంను ప్రకాశం జిల్లా తర్లుబాడు మండల వ్యవసాయశాఖాధికారిగా నియమించారు. ప్రత్తిపాడు మండలం పాత మల్లాయపాలెంలో పని చేస్తున్న మునగపాటి చంద్రశేఖర్‌ను ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం వ్యవసాయ శాఖాధికారిగా కేటాయించారు. ప్రత్తిపాడు మండలం గొట్టిపాడులో పని చేస్తున్న జంపని శైలజారాణిని చిలకలూరిపేట ఏవోగా నియమించారు. తెనాలిలో పనిచేస్తున్న తాడిబోయిన బాలాజీ గంగాధర్‌ను నగరం ఏవోగా నియమించారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో పనిచేస్తున్న కొలిశెట్టి శ్రీనివాసరావును కలెక్టరేట్‌లోని జేడీ కార్యాలయం ఏవోగా నియమించారు. మాచవరంలో పని చేస్తున్న పల్లెపోగు యాకోబును బాపట్ల ఎరువుల పరిశోధనా కేంద్రంలో నియమించారు. వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడులో పని చేస్తున్న వేమూరి రమేష్‌బాబును ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం ఏవోగా నియమించారు. నాదెండ్ల మండలం సాతులూరులో పనిచేస్తున్న తూబాటి శ్రీలతను నూజెండ్ల ఏవోగా బదిలీ చేశారు.

ప్రకాశం జిల్లా: ఒంగోలు ఏడీ పరిధిలోని గోనుగుంటలో పని చేస్తున్న పి.సుమతిని డీడీ కార్యాలయానికి బదిలీ చేశారు. చీరాలలో పని చేస్తున్న ఎం.సరితను ఒంగోలు భూసార పరీక్షా కేంద్రానికి బదిలీ చేశారు.

నెల్లూరు జిల్లా: జలదంకిలో పని చేస్తున్న బి.శైలజను ఉదయగిరి ఏడీ కార్యాలయానికి బదిలీ చేశారు. గూడూరులోపని చేస్తున్న ఎ.జ్యోతిర్మయిని తడా మండల వ్యవసాయ శాఖాధికారిగా నియమించారు. విడవలూరులో పని చేస్తున్న పి.వెంకట కృష్ణయ్యను సైదాపురం ఏవోగా బదిలీ చేశారు. నెల్లూరు ఏడీ కార్యాలయంలో పని చేస్తున్న పి.శ్రీధర్‌రెడ్డిని మర్రిపూడి ఏవోగా నియమించారు.

● పదోన్నతులు పొందిన వారు వెంటనే ఆయా కేంద్రాల్లో బాధ్యతలు స్వీకరించాలని గుంటూరు నుంచి కమిషనర్ హరి జవహర్‌లాల్ ఆదేశించారు.

'ఆ అధికారి' లీలలపై పూర్తయిన విచారణ

గుంటూరు(సంగడిగుంట): గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో మద్యం తాగి విధులు నిర్వహిస్తూ మహిళా అధికారులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న అధికారిపై విచారణ గురువారం నిర్వహించారు. విచారణ ముగిసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు తెలిపారు. కీలకమైన ఆరోపణలు రావడంతో డాక్టర్ నాగేశ్వరమ్మ నేతృత్వంలోని కమిటీ ఒకే రోజు విచారణను పూర్తి చేసింది.

రుణ మేళాకు విశేష స్పందన

మాచర్ల రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన రుణమేళా నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్‌కు 64 యూనిట్లకు గాను 218 మంది, ఎస్టీ కార్పొరేషన్ 22కు 162 మంది, బీసీ కార్పొరేషన్ 53కు 236 మంది, కాపు కార్పొరేషన్ 73కు 130 మంది, మైనార్టీ కార్పొరేషన్ 10కి ఏడుగురు, క్రిస్టియన్ కార్పొరేషన్ 2కు ఒక రు చొప్పున అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ గంగామోహన్, ఒరుగంటి జయపాల్‌రెడ్డి, పలు బ్యాంకుల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పర్యావరణానికి పాలిథిన్ ముప్పు!

- భూమిలో ఇంకిపోవని తెలిసినా పట్టించుకోని అధికారులు
- పటిష్ట చర్యలపై మీనమేషాలు
- ప్రజారోగ్యానికి పొంచి ఉన్న ముప్పు


కవర్లతో మహిళలు

ప్లాస్టిక్ క్యారీ బ్యాగులతో ప్రమాదం ఉంది. ఇవి భూమిలో ఇంకిపోవు. ఫలితంగా పర్యావరణానికి హాని కలుగుతోంది. ఇవి రోజూ మనచుట్టుపక్కల వింటున్న మాటలు. మరీ.. అందరూ అధికారులు చెప్పినట్లుగా వ్యవహరిస్తున్నారా?. ప్రతి ఒక్కరి దగ్గర నుంచి లేదు అని సమాధానం రాకతప్పదు..! కచ్చితంగా అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పలువురు దుకాణ దారులు, యజమానులు వాటిని తమవద్దకొచ్చే వినియోగదారుడికి ఇస్తున్నారు. దీంతో పర్యావరణా నికి హాని కల్గుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అయినా ప్రజలు మేల్కొవాల్సిన అవసరం ఉంది.



నోటీసులిస్తాం

ప్లాస్టిక్ కవర్లు విక్రయించే దుకాణాదారులకు త్వరలోనే నోటీసులు అందించనున్నాం. స్వచ్ఛభారత్‌లో భాగంగా పట్టణంలో ర్యాలీలు నిర్వహించిన సమయంలో ప్లాస్టిక్ కవర్లు విక్రయించవద్దని దుకాణాల యజమాలను సూచనలు చేశాం. పద్ధతి మార్చుకోని వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం.

- ఉన్నం శంకరయ్య, పంచాయతీ ఈవో

గురజాల: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన గురజాలలో పాలిథిన్ కవర్ల వాడకం అధికమవుతోంది. వ్యాపార సముదాయాలు, తోపుడు బండ్లు, బడ్డీకొట్ల వద్ద ఈ వినియోగం ఎక్కువగా ఉంది. దీంతో పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని 40 మైక్రాన్ల మందం కన్నా ఎక్కువగా ఉన్న పాలిథిన్ కవర్లు మాత్రమే వినియోగించాలని నిబంధన ఉంది. ఆ కవర్ల ధర ఎక్కువగా ఉందని పలువురు దుకాణాదారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. పట్టణ ప్రధాన రహదారి పక్కనే ఉన్న కూరగాయలు, పండ్ల దుకాణాల వద్ద పాలిథీన్ కవర్లను వినియోగిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. వీధుల వెంట, ప్రధాన కూడళ్ల వద్ద పాలిథిన్ కవర్లు దర్శనమిస్తున్నాయి. పర్యావరణానికి పెనుముప్పుతెచ్చే వీటి వాడకాన్ని నిరోధించేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. గురజాలలో 20662 జనాభా ఉంది. సుమారుగా 300 మంది చిరు, బడా వ్యాపారులు తమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.



పోస్టాఫీసు సేవలపై విద్యార్థులకు అవగాహన

రెంటచింతల: పోస్టాఫీసు అందించే సేవల గురించి సబ్ పోస్టాఫీసును సందర్శించిన జెట్టిపాలెం మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం పోస్టుమాస్టర్ సాంబశివరావు వివరించారు. కోర్ బ్యాంకింగ్ సర్వీసెస్ వల్ల ఖాతాదారు ఎస్‌బీ పాసు పుస్తకం, గుర్తింపు కార్డు ఉంటే దేశంలోని ఏ పోస్టాఫీసు నుంచైనా డబ్బు డ్రా చేసుకోవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. మై స్టాంప్ పథకం, సుకన్య సమృద్ధి యోజన, ఇన్సూరెన్సు పథకాలు, చిన్న మొత్తాల పొదుపు, ప్రతి నెల ఆర్‌డీ, ఫిక్స్‌డ్, ఎంఐఎస్ పథకాల గురించి తెలియచేశారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ శిక్షణ బోధకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి పర్యటనల వలన విద్యార్థుల్లో మనో వికాసం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

బ్యాంకింగ్ సేవల్లో అంతరాయం

విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో బ్యాంకింగ్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గురువారం మధ్యాహ్నం సుమారు 1.15 తరువాత వర్షం ఆరంభమైంది. కొద్దిసేపటికి కరెంట్ పోవడంతో బ్యాంక్‌లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. వివిధ పనుల నిమిత్తం బ్యాంకు వచ్చిన ఖాతాదారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు ట్రాన్స్‌పోర్టు అధినేత వెన్నా వెంకటేశ్వర్‌రెడ్డి వాపోయారు. ఖర్చులు పెరిగాయనే నెపంతో జనరేటర్ సౌకర్యాన్ని బ్యాంకు అధికారులు నిలిపి వేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. రెంటచింతలలోని ఆంధ్రాబ్యాంక్, స్టేట్‌బ్యాంక్‌తో సిండికేట్ బ్యాంక్ కూడా ఉంది. వినాయక చవితి పండుగ సందర్భంగా నగదు అవసరాలుంటాయి. సాయంత్రం 5 వరకు విద్యుత్ పునరుద్ధరణ జరగకపోవడంతో ఖాతాదారులు నుంచి నిరాశతో వెను దిరిగారు.

పుల్లారెడ్డి చంద్రన్న బీమాకు అర్హుడు: ఏపీఎం

సత్రశాలలోని కృష్ణానదిలో కాలుజారి పడి ఈ నెల 21న ప్రమాదవశాత్తు మృతి చెందిన తాతిరెడ్డి పుల్లారెడ్డి కుటుంబీకులు చంద్రన్న బీమా పథకానికి అర్హులని వెలుగు ఏపీఎం అంకమారావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మట్టి ఖర్చుల నిమిత్తం ఇప్పటికే రూ.5 వేలు అందజేసినట్లు చెప్పారు. సత్రశాల దేవస్థానం తరుపున మరో రూ.5 వేలను ఇచ్చినట్టు ట్రస్ట్‌బోర్డు అధ్యక్ష, ఉపాధ్యక్షులు త్రిపుర గోవర్ధనరావు, నీలం మల్లయ్య, రామిరెడ్డి వెల్లడించారు. ఇప్పటికైనా తెల్లకార్డు కలిగిన వారందరూ చంద్రన్న బీమాలో చేరి లబ్ధి పొందాలని ఏపీఎం సూచించారు.

ప్రతి కార్యకర్తకు అండగా టీడీపీ: చలమారెడ్డి

కండ్లకుంట (వెల్దుర్తి): ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి అన్నారు. మండలంలోని కండ్లకుంట గ్రామానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గీయులు సుమారు 100 మంది గురువారం వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. చలమారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరడం అభినందనీయమన్నారు. గ్రామాన్ని ఎన్నో యేళ్లుగా వేధిస్తున్న తాగునీటి సమస్యను పరిష్కరించామన్నారు. ఎస్సీ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న అంతర్గత రహదారుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న హౌసింగ్, పింఛనుతోపాటు పలు సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో వేల్పుల ముత్తయ్య, మాచర్ల కోటయ్య, సలోమాన్, శేఖర్‌బాబు, పేతురు, ఏసుబాబుతోపాటు మరో 100 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి, మాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కుర్రి శివారెడ్డి, నేరేటి వీరాస్వామి యాదవ్, జడ్పీటీసీ కళ్లం రామాంజిరెడ్డి, పులుసు శివారెడ్డి, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, తోట శివ, దుర్గంపూడి ప్రసాద్, కందుల నారాయణరెడ్డి, ద్వారకాపురి వెంకటేశ్వర్‌రెడ్డి, గాజుల ఆంజనేయులు పాల్గొన్నారు.


కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చలమారెడ్డి

హత్య కేసులో దంపతుల అరెస్టు

మాచర్ల: మండలంలోని గన్నవరంలో కొప్పూరి వెంకటస్వామి హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. అదే గ్రామానికి చెందిన దుర్గి నాసరమ్మకు మృతుడికి మధ్య కొన్నేళ్లపాటు వివాహేతర సంబంధం నెలకొంది. మనస్పర్థలు రావడంతో మూడేళ్ల క్రితం నాసరమ్మ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో వెంకటస్వామిపై ఫిర్యాదు చేసింది. ఇటీవల ఈ కేసును కొట్టివేశారు. నాసరమ్మపై కక్ష పెట్టుకున్న వెంకటస్వామి ఆమెను వేధిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో ఈ నెల 17న రాత్రి నాసరమ్మ గృహానికి వచ్చిన వెంకటస్వామిపై ఆమె భర్త దుర్గయ్య రోకలిబండతో దాడి చేశాడు. అనంతరం లుంగీతో మెడకు ఉరివేసి చంపి అక్కడి నుంచి పారిపోయారు. నిందితులు వీఆర్వో బాలయ్య ఎదుట లొంగిపోగా ఆయన రూరల్ ఎస్‌ఐ లోకేశ్వరరావుకు అప్పగించారు.

ఆర్టీసీ ఉద్యోగి మృతి

మాచర్ల: ఆర్టీసీ డిపో క్యాషియర్‌గా పనిచేస్తున్న మిద్దెపోగు ఏడుకొండలు(56) గురువారం మృతిచెందారు. ఈయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మధ్యాహ్నం పరిస్థితి విషమించడంతో కుటుంబసభ్యులు పట్టణ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఏడుకొండలుకు భార్య, ఇరువురు కుమారులు, కుమార్తెలు ఉన్నారు.


ఏడుకొండలు (ఫైల్)

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

మాచర్లటౌన్: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను టీడీపీ సీనియర్ నాయకుడు చిరుమామిళ్ల వెంకటనరసయ్య గురువారం ఆయన గృహంలో లబ్ధిదారులకు అందజేశారు. వైద్య సహాయం నిమిత్తం రెంటచింతల మండలం మంచికల్లు గ్రామానికి చెందిన పట్లపాటి చిన వెంకటరెడ్డి రూ. 95 వేలు, వెల్దుర్తికి చెందిన జూలకంటి చెన్నారెడ్డికి రూ. లక్ష, మాచర్లకు చెందిన బంకా నాగేశ్వరరావుకు రూ. 40 వేలు, విడియాల మంగమ్మకు రూ. 20 వేలు, తిరికల శ్రీనివాసరావుకు రూ. 45 వేలు చెక్కులను అందజేశారు. మోకాళ్ల ఆపరేషన్‌కు ఎల్‌వోసీ కింద పట్టణానికి చెందిన పగడాల మంగమ్మకు రూ. 2,17,200, కారంపూడి మండలం చిన కొదమగుండ్ల గ్రామానికి చెందిన ఉప్పలపాటి నాగశ్రీనివాస్‌కు రూ. 43,380 చెక్కులు మంజూరైనట్లు వెంకటనరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొల్నేని లచ్చయ్య చౌదరి, నారాయణ, బంకా నాగేశ్వరరావు, కె సైమన్, రవి, పాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న వెంకటనరసయ్య



ఆఫీసర్స్ వాయిస్

చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి

ఎస్ఐ కోటేశ్వరరావు



రెంటచింతల: వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి. డీజె సౌండ్ వంటి వాటిని ఉపయోగించరాదు. పాట కచేరీలకు అనుమతి లేదు. ప్రశాంత వాతావరణంలో విఘ్నేశ్వరుని పండుగ చేసుకోవాలి. అందుకు పోలీసు శాఖ తరుపున పూర్తి సహాయ సహకారాలుంటాయి. నిమజ్జనం ఎప్పుడు చేస్తారు.. ఎక్కడ చేస్తారు.. ఏ సమయంలో అనే విషయాలపై స్పష్టత ఉండాలి. మండపాల అనుమతి కోరుతూ 41 దరఖాస్తులు అందాయి.

చవితి వేడుకలకు సర్వం సిద్ధం

మాచర్ల రూరల్: వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణ ప్రధాన రహదారితోపాటు వార్డుల్లో సైతం మండపాలను సిద్ధం చేశారు. సాయంత్రం చిన్నపాటి వినాయకుని విగ్రహాలు, పూలు, పత్రిక లు పట్టణానికి చేరుకున్నాయి. పార్కు సెంటర్ వద్ద తోపుడు బండ్లను ఏర్పాటు చేసి విక్రయాలను ఆరంభించారు. మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడుతూనే ఉండటంతో కొనుగోలుదారులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివిధ గ్రామాల్లోని మండపాల నిర్వాహకులు వాహనాల్లో విగ్రహాలను తీసుకెళ్లారు.




గొడుగు సాయంతో పత్రి కొనుగోలు దారులు కోసం ఎదురుచూస్తున్న మహిళ, వర్షంతో పట్టలు కట్టుకొని వినాయకుని బొమ్మలు విక్రయిస్తున్న మహిళ

ట్రాన్స్‌కో అనుమతి పొందాలి

గురజాల: గణపతి విగ్రహాల ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు లైటింగ్ ఏర్పాటుకు ట్రాన్స్‌కో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఏఈ మస్తాన్‌వలి తెలిపారు. 500 వాట్స్ వరకు విద్యుత్ వినియోగించే నిర్వాహకులు రూ. 1100, 1000 వాట్స్‌కు రూ. 2350, 2వేల వాట్స్‌కు 3850, 3 వేల వాట్స్‌కు రూ. 5200, 4 వేల వాట్స్‌కు రూ. 6750, 5 వేల వాట్స్‌కు రూ. 8200 చెల్లించాలన్నారు.

విఘ్నాలు తొలగిపోతాయి

రెంటాల(రెంటచింతల): విఘ్నేశ్వరుని పూజలతో విఘ్నాలు తొలగిపోతాయని రెంటాల ఎంపీయూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నాసరయ్య అన్నారు. గురువారం శ్రీసాయి అకాడమి ఆధ్వర్యంలో 300 మంది బాల బాలికలకు వినాయక వ్రత కల్పం పుస్తకాలను అందచేశారు. రెంటచింతల వివేకా టెక్నో స్కూల్‌లో ముందస్తు వినాయక చవితి వేడుకలను నిర్వహించినట్లు డైరక్టర్ వెంకటరెడ్డి తెలిపారు. వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బరువు రోశిరెడ్డి, కోఆర్డినేటర్ బుర్రి పవన్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామారావు, హెచ్ఎం సుబ్రమణ్యం, రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలపై అవగాహన

మాచర్లటౌన్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం గురువారం విద్యార్థులకు మట్టి వినాయకుని విగ్రహాలపై అవగాహన కల్పించారు. విగ్రహాలు తయారుచేసి తీసుకొచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గురాజీ, ఏవో కిరణ్, ఇన్‌చార్జి మంగ్లానాయక్, సూపర్‌వైజర్స్ కోటేశ్వరరావు, కృష్ణకుమారి, గౌరి తదితరులున్నారు.

గ్యాస్ సిలిండర్ల పంపిణీ

దుర్గి: మండలంలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు గురువారం గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ముటుకూరులోని మండల పరిషత్ పాఠశాలలో భోజన ఏజెన్సీకి మండల విద్యాశాఖాధికారి గాదె రామకృష్ణారావు అందించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి డీటీ ఆజాద్, ప్రధానోపాధ్యాయుడు ఎస్ జ్ఞానయ్య, డి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

దుర్గి: దుర్గిలోని సత్యసాయి కల్యాణ మందిరంలో గురువారం పేదలకు చీరలను పంపిణీ చేశారు. పల్నాటి సత్యనారాయణ వర్ధంతి పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యులు నారాయణ సేవా కార్యక్రమం కింద ఈ పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా ఏవో సంధ్యారాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పల్నాటి వెంకట సుబ్బారావు, బచ్చు కృష్ణమూర్తి, నగేష్, రామారావు, పల్నాటి అన్నపూర్ణ, శ్రీదేవి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవో అభినందన

మాచర్లటౌన్: పట్టణంలోని ఆజాద్‌నగర్ ప్రాథమిక పాఠశాలలోని ఒకటో తరగతి గది గోడలపై అక్షర విద్యానిధి ట్రస్ట్ సభ్యులు రూ. 5 వేలతో తెలుగు అక్షరాలు, గుణింతాలు, ఇంగ్లీష్ అచ్చులు, అంకెలు, తెలుగు నెలలు, వారాలు తదితరవి పెయింటింగ్‌తో రాయించారు. ఈ మేరకు గురువారం ఎంఈవో వేముల నాగయ్య పాఠశాలలో ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఎంసీహెచ్ ఆదినారాయణ, కోశాధికారి కోటేశ్వరరావు, కిడ్స్ స్కూల్ హెచ్ఎం శాస్త్రి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దారు	: 7032929348
ఇన్‌చార్జి ఎంపీడీవో	: 9849903353
ఎస్ఐ	: 9440796296
డిప్యూటి తహసీల్దారు	: 9866802068
ఎంఈవో	: 9885496522
ఏవో	: 8886614202
పీఆర్ఏఈ	: 9440885894
ఇన్‌చార్జి హౌసింగ్ ఏఈ	: 7093930836
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	: 9160060638
ఆర్ఐ	: 8985320596
విద్యుత్ ఏఈ	: 9550817532
ఏపీఎం	: 9676602888
ఏపీవో	: 7997718544
పీహెచ్‌సీ వైద్యాధికారి	: 9603454040

సినిమా గైడ్

వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
నాగార్జున	లై
శ్రీరామ	జయ జానకి నాయక

ఆవాస్‌కు కొమ్ముకాస్తున్న చంద్రబాబు: జంగాల

మాచర్ల రూరల్: అగ్రిగోల్డ్ అధినేత ఆవాస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు కొమ్ముకాస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికే 142 మంది బాధితులు ప్రాణాలు కోల్పోయారని, ఈ మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు సీపీఐ పోరాడుతుందని, ఇందులో భాగంగా చైతన్య బస్సు యాత్రలను ప్రారంభించామని చెప్పారు. ఈ యాత్ర ఈ నెల 30న మాచర్ల పట్టణానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కేతినేని అగస్టీన్, పులి సాంబశివరావు, రామకృష్ణ, చవ్వా బాలస్వామిరెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

యాగంటికి సన్మానం

మాచర్ల రూరల్: ప్రభుత్వం హమాలీల లైసెన్సులను పొడిగించిన నేపథ్యంలో మార్కెట్‌యార్డులో గురువారం యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావును హమాలీలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యార్డు వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత

గురజాల: పట్టణానికి చెందిన కత్తి పెదయేసయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన భార్య దానమ్మకు, మండలంలోని గంగవరంలో నన్నెపోగు మృతిచెందగా భార్య దీనమ్మ, జంగమహేశ్వరపురానికి చెందిన వడ్డెగుంట ఏడుకొండలు మృతిచెందగా భార్య అరుణకు ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున మట్టిఖర్చుల నిమిత్తం బీమా మిత్ర భాగ్యలత గురువారం అందజేశారు.

మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.60, పచ్చిమిర్చి: రూ.35, బెండ:రూ.15, దొండ:రూ.15, బంగాళ దుంప: రూ.20, దోస:రూ.15, వంకాయలు: రూ.20, బీర:రూ.20, క్యారెట్:రూ.50, బీట్ రూట్:రూ.40, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.40, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.4, సొరకాయ:రూ.10.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దారు వెంకటేశ్వరరావు

విజయపురిసౌత్: రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని నాగులవరం, కొప్పునూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడారు. నాగులవరంలో 25, కొప్పునూరులో 6 అర్జీలు అందాయి. ఈ సభల్లో ఆర్ఐ ఏసీహెచ్ వెంకటేశ్వర్లు, సర్వేయర్ వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శులు కాశీ విశ్వనాథం, గంద్రకోట నారాయణ, జానయ్య, మురళీకృష్ణ, వీఆర్‌ఏ రవి, రామారావు, గన్నెబోయిన లింగరాజు, వస్తుపురి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గోగులపాడులో..

గురజాల: మండలంలోని గోగులపాడులో గురువారం రైతు సేవలో రెవెన్యూ గ్రామసభ జరిగింది. తహసీల్దారు వెంకటేశ్వర్లు రైతుల నుంచి అడంగల్, పాసుపుస్తకాలు, వెబ్‌ల్యాండ్ తదితర వాటికి సంబంధించి అర్జీలు స్వీకరించారు. ఈ గ్రామసభలో ఆర్ఐ స్వర్ణ శ్రీనివాసరావు, వీఆర్వో నాగార్జున, గ్రామస్థులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08642 224949

ప్రైవేటు పాఠశాలల బంద్

గురజాల: కర్నూల్ జిల్లాలో ప్రైవేటు పాఠశాలల అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసరెడ్డిపై వివిధ విద్యార్థి సంఘాల దాడులకు నిరసనగా గురువారం పట్టణంలో అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు బంద్‌ను పాటించాయి. ఈ సందర్భంగా జిల్లా ఏపీ ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటుంబ కారణాలతో విద్యార్థి మృతి చెందగా దీనికి కారణం స్కూల్ యజమాని శ్రీనివాసరెడ్డిపై దాడి చేయడాన్ని నిరసించారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు బ్రహ్మానాయుడు, ఎస్‌కె జాన్, రవి, పోట్ల శ్రీనివాసరావు, బాడిస శ్రీనివాసరావు, విద్యా సంస్థల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుటుంబానికి భారం కాకూడదని..

గడ్డిమందు తాగి వృద్ధురాలి ఆత్మహత్య



ఈమె పేరు యండ్రపల్లి జయమ్మ. వయసు 65 ఏళ్లు. యడ్లపాడు మండలం కొండవీడు నివాసి. అసలే వృద్ధాప్యం. ఆపై నాలుగేళ్లుగా పీడిస్తున్న అనారోగ్యం. ఒంట్లో ఓపిక పూర్తిగా హరించుకుపోయింది. అన్నిటికీ కుటుంబ సభ్యులే ఆధారం. పులిమీద పుట్రలా హృద్రోగం దాపురించింది. ఈ వయసులో శస్త్రచికిత్స చేస్తే ప్రాణానికే ప్రమాదమని డాక్టర్లు జయమ్మ కుటుంబ సభ్యులను హెచ్చరించారు. ఆ సంగతి తెలుసుకున్న ఆమె మరింత కుంగిపోయింది. ఇప్పటికే తన ఆరోగ్యం కోసం శక్తికి మించి ఖర్చు చేస్తున్న కొడుకు, కుటుంబ సభ్యులు గుర్తుకు వచ్చారు. వారి ప్రేమాభిమానాలు గుర్తొచ్చి తల్లి మనసు తల్లడిల్లింది. కుటుంబానికి తాను గుదిబండగా మారానని కుమిలిపోయింది. ఏం చేయాలా అని పరిపరివిధాలుగా ఆలోచించింది. గుండె రాయి చేసుకుంది. బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఇంట్లోని గడ్డిమందును గుటుక్కున తాగేసింది. గమనించిన కుటుంబ సభ్యులు గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం కన్నుమూసింది. కుటుంబానికి భారం కాకూడదనుకుంటూ ఆమె తనువు చాలించిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల గుండెలు ద్రవించిపోయాయి.

- యడ్లపాడు

సాగర్ సందర్శనకు వచ్చి... కృష్ణానదిలో జారిపడి...

● **హైదరాబాద్ యువకుడి విషాదాంతం**

విజయపురిసౌత్: కృష్ణా జలాశయంలో జారి పడి యువకుడు మృతిచెందిన సంఘటన విజయపురిసౌత్‌లో చోటు చేసుకుంది. హైదరాబాద్ మలక్‌పేటకు చెందిన ఐదుగురు యువకులు నాగార్జున సాగర్ సందర్శనకు గురువారం ఉదయం వచ్చారు. వీరు స్థానిక కృష్ణవేణి ఘాట్ వద్దకు చేరుకున్నారు. జలాశయంలో నాచుపట్టిన రాతిపై కూర్చున్న యువకుడు ఇర్ఫాన్ బిన్ ఉస్మాన్ (22) జారి నీటిలోకి పడిపోయాడు. స్నేహితులకు ఈత రాకపోవడంతో సమీపంలోని మత్స్యకారులకు తెలిపారు. మత్స్యకారులు జలాశయంలో వెతికినప్పటికీ ఫలితం లేదు. స్థానిక ఎస్ఐ వాసు సమాచారం తెలుసుకొని గజ ఈతగాళ్లను రప్పించి మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిల్ కాలనీ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



ఇర్ఫాన్ బిన్ ఉస్మాన్ మృతదేహం

డీసీఎంఎస్ పాలకవర్గ సమావేశం రేపు

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

మూడు వారాల క్రితం కోరం లేక వాయిదా పడిన డీసీఎంఎస్ పాలకవర్గ సమావేశాన్ని గుంటూరులోని ప్రధాన కార్యాలయం జాగర్లమూడి చంద్రమౌళి సహకార భవన్‌లో ఈ నెల 26న నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు సమావేశం అజెండాను పాలకవర్గ సభ్యులకు పంపారు. అజెండాలో మూడు అంశాలు మాత్రమే ఉన్నాయి. అయితే తాము గతంలో 2013లో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన లావాదేవీలను తెలియజేయాలని కోరగా అందుకు సంబంధించిన విషయం అజెండాలో చేర్చకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్టుకు సంబంధించిన అంశంపై పాలకవర్గం మధ్య వివాదం ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో శనివారం జరిగే సమావేశంలో ఈ అంశంపై సభ్యులు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

పామాయిల్ కేంద్రంపై కొనసాగిన దాడులు

● 16 వేల లీటర్ల పామాయిల్, రెండు ట్యాంకర్లు స్వాధీనం
● కేసుల నమోదు ● కేంద్రాన్ని సీజ్ చేసిన అధికారులు



పామాయిల్ కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తున్న పౌరసరఫరాల శాఖ అధికారులు

గుంటూరు(పాతగుంటూరు): ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న భవిష్య ఎడిబుల్ ఆయిల్ రిఫైండర్ సంస్థపై బుధవారం రాత్రి పౌర సరఫరాల శాఖాధికారులు దాడులు నిర్వహించి సీజ్ చేశారు. గురువారం తనిఖీలు కొనసాగించారు. ఈ సందర్భంగా డీఎస్‌వో చిట్టిబాబు మాట్లాడుతూ ఈ సంస్థకు కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ కోడూరుపాడు గ్రామంలో లైసెన్స్ ఉందని అన్నారు. సుమారు నాలుగు సంవత్సరాల నుంచి మంగళగిరి రోడ్డులోని మంగళదాస్ నగర్ సమీపంలో స్థానికంగా ఎటువంటి లైసెన్సులు లేకుండా ఒక రేకుల షెడ్డులో భవిష్య ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ (వంట నూనెల శుద్ధి) కేంద్రాన్ని పెట్టి వ్యాపారాలు సాగిస్తున్నారన్నారు. తనిఖీల్లో సుమారు 13 వేల లీటర్ల పామాయిల్‌ను స్వాధీనం చేసుకుని లైసెన్స్ ఉన్న వేరే వ్యాపారికి అప్పగించామన్నారు. సరుకు విక్రయాలకు సంబంధించి బిల్లులు, స్టాక్ రిజిస్టర్ సక్రమంగా లేవని తెలిపారు. ఈ నెలలో 19 రోజుల్లోనే రూ.30 లక్షల వ్యాపారం జరిగిందని తనిఖీల్లో వెల్లడైందని ఆయన తెలిపారు. నెలకు సుమారు రూ. 60 నుంచి 70 లక్షల వరకు వ్యాపారం నిర్వహిస్తున్నారని చెప్పారు. భవిష్య ఆయిల్స్ రిఫైనరీ కేంద్రంలో పామాయిల్‌తో పాటు రెండు ట్యాంకర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ట్యాంకర్ల సామర్థ్యం సుమారు 45 వేల లీటర్లు ఉంటుందని తెలిపారు. వీరిపై కేసులు నమోదు చేసి కేంద్రాన్ని సీజ్ చేశామన్నారు. తదుపరి చర్యలు తీసుకుంటామని చిట్టిబాబు తెలిపారు. తనిఖీల్లో సీఎస్‌డీటీలు ఫణికుమార్, సాంబశివరావు సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే నగల చోరీ



దొంగలు పగలగొట్టిన బీరువా

నడికుడి (దాచేపల్లి): పట్టపగలే ఇంట్లోకి చొరబడిన దొంగలు బంగారు ఆభరణాలు అపహరించిన సంఘటన మండలంలోని నడికుడిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దేవరకొండ ఖాశింబీ, ఖాశీం గురువారం ఉదయం వ్యవసాయ పనులకు పొలం వెళ్లారు. గుర్తు తెలియని దొంగలు మధ్యాహ్న సమయంలో తాళాలు పగలగొట్టి ఇంట్లో చొరబడ్డారు. గడ్డ పలుగుతో బీరువాను పగలగొట్టి, అందులోని ఎనిమిది సవర్ల బంగారపు వస్తువులను దొంగలించారు. సాయంత్రం ఆరు గంటలకు ఇంటికి వచ్చిన ఖాశింబీ దంపతులు తలుపుల తాళాలు తొలగించి వుండటంతో ఆదుర్దాగా ఇంట్లోకి వెళ్లి పరిశీలించారు. బీరువాలోని బంగారం మాయం కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుంటూరు రూరల్ జిల్లా క్లూస్ టీం ఇన్‌చార్జి వెంకటేశ్వరరావు సిబ్బందితో వచ్చి ఆధారాలు సేకరించారు.

వ్యవసాయ అనుబంధ విభాగాలపై దృష్టి పెట్టాలి

● **జిల్లా అధికారులతో ఇక్రిశాట్ మేనేజర్**

ఆంధ్రజ్యోతి, గుంటూరు: వ్యవసాయంతో పాటు ఇతర అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలని ఇక్రిశాట్ సాయిల్ లేయర్ మేనేజర్ జి.పార్థసారథి సూచించారు. హైదరాబాద్ నుంచి గురువారం రైతు కోసం అనే పథకంపై వ్యవసాయ, అనుబంధ విభాగాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్థసారథి ప్రసంగిస్తూ వ్యవసాయం, ఉద్యానవనాలు, చేపల పెంపకం, పశు పోషణ ఇతర అంశాలపై దృష్టి పెంచాలన్నారు. 'రైతు కోసం' పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని కొల్లూరు, సత్తెనపల్లి మండలాల్లోని 7-8 గ్రామాలను ఇక్రిశాట్ ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ గ్రామాలను వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు దత్తత తీసుకుని మూడేళ్ళ నుంచి వివిధ రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో రైతులకు సోలార్ డ్రయర్లు, గడ్డి కోసే యంత్రాలు, సేంద్రీయ ఎరువుల తయారీ, ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈ గ్రామాలకు చెందిన రైతులను గ్రోత్ ప్రమోటర్స్‌గా నిర్ణయించి వివిధ రంగాలలో రైతు క్షేత్రాలతో ప్రయోగాత్మక ప్రదర్శనలు ఇస్తున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్టు మరో రెండేళ్ళ పాటు కొనసాగుతుందని తెలిపారు.



వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షిస్తున్న జేసీ-2 ముంగా వెంకటేశ్వర రావు

సమన్వయంతో పనిచేయాలి..

వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో రైతుల అవసరాలను గుర్తించి దానికి తగిన ఏర్పాట్లు చేయాలని జేసీ-2 ముంగా వెంకటేశ్వర రావు సూచించారు. కలెక్టరేట్‌లోని వ్యవసాయశాఖ కార్యాలయం నుంచి గురువారం రాత్రి ఇక్రిశాట్ అధికారులతో రైతు కోసం కార్యక్రమాన్ని చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అనుబంధ విభాగాల అధికారులతో ఆయన సమీక్షించారు. కార్యక్రమానికి జేడీ కృపాదాస్ అధ్యక్షత వహించారు. పశు సంవర్ధకశాఖ జేడీ డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ ఈ ఏడాది సాగర్ కాలువల కింద వరి సాగు చేయలేదనీ, రెండేళ్ళ నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోందనీ పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పశు గ్రాసం కొరత లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఉద్యానవన శాఖ డీడీ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ బిందు, తుంపర సేద్యం ద్వారా ఉద్యాన పంటల సాగును పెంచుతున్నట్లు చెప్పారు. ఇక్రిశాట్ సైంటిఫిక్ ఆఫీసర్ వీరరాఘవరం, రీసెర్చ్ టెక్నీషియన్ రంగనాథ్, వ్యవసాయశాఖ డీడీ తిరుపయ్య, ఏడీలు పద్మావతి, కృష్ణదేవరాయలు, నరేంద్రబాబు, జగన్ బాబు తదితరులు వివిధ అంశాలను ఇక్రిశాట్ అధికారుల దృష్టికి తెచ్చారు.

రహదారులకు అనుసంధానం

- **ఐఆర్ఆర్, ఓఆర్ఆర్, గ్రోత్‌కారిడార్‌పై చర్చలు**
- **శాఖమూరు ఉద్యానవనం పనులు చక చకా**
- **సీఆర్డీయే, ఏడీసీల భేటీ**

(ఆంధ్రజ్యోతి, అమరావతి)
రాజధానిలోని అంతర్గత రహదారులను దాని చుట్టూ ఉన్న జాతీయ, ప్రాంతీయ రహదారులతో అనుసంధానించేందుకు గల అవకాశాలపై సీఆర్డీయే, ఏడీసీ ఉన్నతాధికారులు విపులంగా చర్చించారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ శ్రీధర్, ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీ పార్థసారధిలు అమరావతి ప్రతిపాదిత ఇన్నర్ రింగ్‌రోడ్ (ఐఆర్ఆర్), అవుటర్ రింగ్‌రోడ్ల (ఓఆర్ఆర్)కు రాజధానిలోని అంతర్గత రహదారులను కలపడంపై సమాలోచనలు జరిపారు. ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ ప్రాజెక్టుల అలైన్‌మెంట్లు, గ్రోత్‌కారిడార్లపై సమీక్షించారు. హైదరాబాద్ వైపు నుంచి చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిలోని కాజ వరకు రహదారుల అనుసంధానతతోపాటు అమరావతి పశ్చిమం వైపు నుంచి అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ వేకు రాజధానిలోని ఎన్-13 రోడ్డును అనుసంధానించడం ద్వారా దక్షిణం నుంచి ఉత్తరదిశ వైపు కల్పించాల్సిన లింకేజ్‌పై చర్చించారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు నుంచి ఈ-5 ద్వారా తూర్పు వైపు నుంచి పశ్చిమదిశగా అనుసంధానత, కృష్ణానదిపై ప్రతిపాదిత 5 వంతెనల ఆవశ్యకతపై కూడా సమాలోచనలు జరిపారు. ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు జాతీయ రహదారుల సంస్థ ఫీజిబిలిటీ నివేదిక రూపొందింపజేస్తోందని, దీనికి సంబంధించిన లైడార్ సర్వేకు డీజీసీఏ ఇప్పటికే అనుమతులు ఇవ్వగా, కేంద్ర రక్షణ శాఖ నుంచి ఒకట్రెండు వారాల్లో అనుమతి లభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. లైడార్ సర్వే ముగిసిన తర్వాత ఓఆర్ఆర్‌పై పూర్తిస్థాయి నివేదిక వస్తుందన్నారు. విజయవాడ బైపాస్ రోడ్డు నిర్మాణావశ్యకతపై కూడా చర్చ జరిగింది.

ప్రధాన పర్యాటక ఆకర్షణగా శాఖమూరు ఉద్యానవనం

శాఖమూరులో నిర్మించనున్న పార్కు నవ్యాంధ్ర రాజధానికే తలమానికంగా నిలవనుందని, దీనిని విఖ్యాత ఆర్కిటెక్ట్‌లతో దాని డిజైన్లను రూపొందింపజేస్తున్నామని లక్ష్మీ పార్థసారధి ఈ సందర్భంగా శ్రీధర్‌కు తెలిపారు. శాఖమూరు ఉద్యానవనంలో అణువణువునా ఆహ్లాదం, ప్రకృతి సౌందర్యం తొణికిసలాడేందుకు పలు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. పర్యావరణానికి చిరునామాగా దీనిని మలచేందుకు చుట్టూ పచ్చదనం (పెరిఫెరల్ ప్లాంటేషన్), నక్షత్ర, రాశివనాలు, పలు జాతుల వృక్షజాలాన్ని అభివృద్ధి పరచనున్నామని పేర్కొన్నారు. హెచ్‌సీపీ కన్సల్టెంట్ సంస్థ నేతృత్వంలో ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ నితీష్ రాయ్ రోజ్‌గార్డెన్‌కు డిజైన్లను రూపొందించగా, ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ ఆనందసాయి, ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్ కిషోర్ ప్రధాన్‌తదితరుల సేవలనూ పొందుతున్నట్లు తెలిపారు. వీరందరూ తయారుచేసిన ఆకృతులను ఇప్పటికే తాము రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఈ పార్కులో అన్ని వర్గాల వారినీ ఆకట్టుకోగలిగే క్రాఫ్ట్ బజార్, లేజర్ షో, వాటర్ ఫౌంటెన్లు, అమ్యూజ్‌మెంట్ పార్క్, యాంఫీ థియేటర్, ల్యాండ్ స్కేపింగ్, భారీ అంబేడ్కర్ విగ్రహం, మ్యూజికల్ షో, చిల్డ్రన్స్ అడ్వెంచర్, జిమ్, అథ్లెటిక్స్, జాగర్స్ పార్క్, రోజ్ గార్డెన్‌తదితర ఎన్నో ఆకర్షణలను కల్పించనున్నట్లు చెప్పారు.





సమావేశంలో పాల్గొన్న లక్ష్మీ పార్థసారధి, శ్రీధర్ తదితరులు, సీడ్‌యాక్సెస్ రోడ్డును పరిశీలిస్తున్న లక్ష్మీ పార్థసారధి

నీరుకొండ రిజర్వాయర్ అంచులను సుందరీకరించడంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఏడీసీ అర్బన్ ప్రణాళికా విభాగాధిపతి పి.సురేష్‌బాబు, ఇన్‌ఫ్రా విభాగా ధిపతి గణేష్‌బాబు, సీఆర్డీయే ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ విభాగపు ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్ఆర్.అరవింద్, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ వి.రాముడు, సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, అనుబంధ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంలో పైపులైన్లకు నష్టం జరగరాదు

సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనుల కారణంగా దిగువకు వెళ్లే నీటి పైపులైన్లకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి ఆదేశించారు. రాజధానిలో నిర్మాణంలో ఉన్న సీడ్ యాక్సెస్ రహదారి పనుల పురోగతిని గురువారం పరిశీలించిన ఆమె అబ్బరాజుపాలెం వద్ద కృష్ణానది నుంచి తాత్కాలిక సచివాలయానికి నీటిని సరఫరా చేసే ఏపీఐడీసీకి చెందిన పైపు లైన్ ఏమాత్రం దెబ్బ తినకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు, కాంట్రాక్టర్లను కోరారు.

మల్కాపురం వద్ద గ్రామీణ నీటిసరఫరా శాఖకు చెందిన పంప్‌హౌస్, మందడం ఎస్.సి. కాలనీకి నీటిని సరఫరా చేస్తున్న పంప్‌హౌస్‌లు రహదారి నిర్మాణానికి అడ్డంకిగా ఉన్నందున వాటిని అక్కడి నుంచి తొలగించి, సమీపంలోని ఇతర ప్రదేశాలకు మార్చే పనులను శీఘ్రంగా చేపట్టాలన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం మరింత చురుగ్గా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీసీ సీఈ టి.మోజెస్‌కుమార్, డీఈఈ వై.కృష్ణయ్య, సీడ్‌యాక్సెస్ రోడ్డును నిర్మిస్తున్న ఎన్‌సీసీ ప్రతినిధి వెంకటేశ్వర్లు, పీఎంసీ టీం లీడర్ రమేష్ తదితరులు కూడా పాల్గొన్నారు.

ఫిఫ్టీ.. ఫిఫ్టీ

- **ఆర్థిక నగరానికి భూ సమీకరణను వ్యతిరేకిస్తున్న జక్కంపూడి, వేమవరం రైతులు**
- **60 - 40 ను కాదని... ఫిఫ్టీ - ఫిఫ్టీ ప్రతిపాదన**
- **సగం మంది ఓకే.. మిగిలిన వారే వ్యతిరేకత**
- **రైతులతో చర్చించిన ఆర్డీవో హరీష్**
- **భూ సమీకరణ విధానం మేలని సూచన**
- **ససేమిరా అంటున్నరైతులు**



విజయవాడ ఆర్డీవో హరీష్‌తో వాగ్వాదానికి దిగిన రైతులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ):
అమరావతి రాజధాని ప్రాంతంలో ... ఎకనమిక్ సిటీ (ఆర్థిక నగరం) జక్కంపూడిలో హౌసింగ్ టౌన్‌షిప్ నిర్మాణానికి అవసరమైన భూములను సమీకరించే విషయంలో రైతుల నుంచి ప్రతిఘటన ఎదురౌతోంది. భూ సమీకరణలో భాగంగా రైతుల నుంచి 60 - 40 పద్ధతిని రైతులంతా పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఫిఫ్టీ - ఫిఫ్టీ అయితే తప్ప భూములు ఇచ్చే ప్రసక్తి లేదని కొంతమంది రైతులు అధికారుల ముందు తేల్చి చెప్పారు. గురువారం సబ్ కలెక్టరేట్‌లో ఆర్డీవో హరీష్ అధ్యక్షతన జక్కంపూడి, వేమవరం రైతులతో జరిగిన సమావేశం వాడిగా వేడిగా జరిగింది. హరీష్ పదేపదే చేసిన విజ్ఞప్తిని రైతులు అంగీకరించలేదు. దీంతో రైతుల అభిప్రాయాలను కలెక్టర్ లక్ష్మీకాంతం దృష్టికి తీసుకువెళ్ళిన తర్వాత ఆయన ఇచ్చే ఆదేశాల ప్రకారం తదుపరి కార్యాచరణకు దిగాలని ఆర్డీవో హరీష్ భావిస్తున్నారు. విజయవాడకు వాయువ్య దిశన ఉన్న జక్కంపూడి

ఇదీ పరిస్థితి..

రాజధాని ప్రాంతంలో ఆర్థిక నగరంగా అభివృద్ధి చేస్తున్న దశలో భూముల విలువ భవిష్యత్తులో పెరుగుతుందని భూ సమీకరణ విధానమే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని విజయవాడ డివిజన్ ఆర్డీవో

అమరావతి రాజధాని ప్రాంతంలో ఆర్థిక నగరంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించించింది. ముందుగా వివిధ వర్గాల ప్రజలు తరలి వచ్చి నివశించటానికి వీలుగా అర్బన్ హౌసింగ్ చేపట్టాలనుకుంది. దాదాపుగా ఈ ఏడాది 29 వేల ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలని భావించింది. తొలి దశలో భాగంగా 10 వేల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. అల్పాదాయ, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ముందుగా ఇళ్ళను కేటాయించాలని నిర్ణయించారు. విజయవాడ నగరంలో ఆక్రమణల తొలగింపు బాధితులైన వారిలో లబ్దిదారులను గుర్తించారు. ఏపీటౌన్‌షిప్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ టిడ్కో) శాఖ నేతృత్వంలో వివిధ వర్గాల ప్రజల కోసం జక్కంపూడిలో ఇళ్ళ నిర్మాణం చేపట్టవలసి ఉంది. జక్కంపూడిలో మొత్తం 230 ఎకరాలను ఏపీ టిడ్కోకు జిల్లా యంత్రాంగం బదలాయించాల్సి ఉంది. వీటిలో ప్రభుత్వ భూములు, ఇబ్బందిలేనివి పోగా జక్కంపూడి, వేమవరం గ్రామాల్లో ఇంకా 190 ఎకరాల భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయి. ఈ భూములలో మొత్తం 115మంది పట్టాదారులు ఉన్నారు. ఈ భూములను భూ సమీకరణ విధానంలో సేకరించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. గతంలో జక్కంపూడిలో తలపెట్టిన ఇళ్ళ నిర్మాణ సమయంలో రాష్ట్రంలోనే రాజధాని రైతుల కంటే ముందుగా తొలిసారి తాము భూ సమీకరణ విధానంలో భూములు ఇచ్చామని, తిరిగి రెండోసారి మళ్ళీ తమ ప్రాంతంలో భూములు అడగబోమని హామీ ఇచ్చిన తర్వాతే భూములు ఇచ్చామని గురువారం ఆర్డీవో హరీష్ దగ్గర రైతులు మొరపెట్టుకున్నారు. 60-40 విధానంలో తమకు ఇవ్వాల్సిన ప్లాట్లకు సంబంధించి ఈ రోజుకు కూడా అప్పటి వాగ్దానాలను నెరవేర్చలేకపోయారని, మళ్ళీ భూ సమీకరణను తాము అంగీకరించమని స్పష్టం చేశారు. యాన్యుటీ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఆర్డీవో మాట్లాడుతూ భూ సమీకరణ విధానం వల్ల 1,800 గజాల స్థలం ఇవ్వటం జరుగుతుందని అభివృద్ధి చెందే ప్రాంతం కాబట్టి రానున్న రోజుల్లో భూముల విలువ పెరుగుతుందని చెప్పారు. అయినా రైతులు ససేమిరా అన్నారు. కొంత మంది రైతులు మాత్రం సానుకూలంగా స్పందించారు. తాము 60 - 40 విధానంలో కాకుండా 50 - 50 విధానంలో ఇస్తామని సుముఖత వ్యక్తం చేశారు. మరికొందరు తమకు రోడ్డు పక్కన ప్లాట్లు ఇస్తామంటేనే భూములు ఇస్తామని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని కలెక్టర్‌కు వివరించాలని ఆర్డీవో హరీష్ భావిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మరో దఫా రైతులతో సమావేశం నిర్వహిస్తారు.

ఉప రాష్ట్రపతి పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు

- అసెంబ్లీ ఆవరణ వద్ద రేపు సన్మానం
- తెనాలిలోనూ పర్యటన
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ శశిధర్, ఎస్పీ అప్పలనాయుడు

తుళ్లూరు/గుంటూరు: ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న ఎం.వెంకయ్యనాయుడుకు జరగనున్న పౌరసన్మానం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు గురువారం తుళ్ళూరులోని ఏఎస్పీ కార్యాలయంలో రూరల్ ఎస్పీ బందోబస్తు ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందితో సమావేశమై పలు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. రాజధానిలోని వెలగపూడిలో జరిగే సన్మాన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రముఖులు హాజరవుతున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జరిగే ఊరేగింపు మార్గం, హెలిప్యాడ్, పౌర సన్మానం జరిగే ప్రదేశం, సభ జరిగే ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయా రూట్లలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పార్కింగ్ ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు మ్యాప్‌ల ద్వారా వివరించారు. బందోబస్తు నిమిత్తం సుమారు 1,100 మంది పోలీసులను నియమించినట్లు ఆయన తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఉండేందుకు గాను ఆయా రూట్లలో ట్రాఫిక్ పోలీసులను నియమించడం జరుగుతుందన్నారు. పౌర సన్మానం జరిగే ప్రదేశం, పరిసర ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తుళ్ళూరు ఏఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావుతో పాటు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బందికి రూరల్ ఎస్పీ తగు సూచనలు చేశారు. అనంతరం సన్మాన కార్యక్రమ వేదిక ప్రాంతం వద్ద కలెక్టర్ శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమరావతి ఏఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావు ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్నారు.




యార్డులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ శశిధర్, ఎమ్మెల్యే ఆలపాటి తదితరులు, సచివాలయం వద్ద మ్యాప్ పరిశీలిస్తున్న ఎస్పీ అప్పలనాయుడు

తెనాలిలో ఏర్పాట్ల పరిశీలన

తెనాలి రూరల్ : ఈ నెల 26న భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు తెనాలి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో జరుగుతున్న హెలిప్యాడ్ నిర్మాణం, చావాస్ గ్రాండ్ కల్యాణ మండపంలో జరుగుతున్న సభావేదిక ఏర్పాట్లను గురువారం ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు తదితరులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణ పనులను గురించి ఆర్‌అండ్‌బీ అధికారులను అడిగి తెలుసు కున్నారు. సభావేదిక ఏర్పాట్లు, పార్కింగ్ విషయాలపై డీఎస్పీ రమణమూర్తితో చర్చించారు. ఈ సందర్భంగా విలేకర్లతో చావాస్ గ్రాండ్ కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమానికి సాయంత్రం 3.50 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో దిగుతారని, నాలుగు గంటలకు కళ్యాణ మండపానికి చేరుకుంటారని అన్నారు. ఎస్పీ అప్పలనాయుడు మాట్లాడుతూ మొత్తం 300మంది సిబ్బందితో ఏఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంటెలిజన్స్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరప్ప, ఇంటెలిజన్స్ డీఎస్పీ అశోక్‌బాబు, ఆర్డీవో నరసింహులు, ఎస్‌వీ ఇన్‌స్పెక్టర్ సుభాషిణి, డీఎస్పీ రమణమూర్తి, ఆర్‌అండ్‌బీ ఈఈ పకీర్‌బాబు, విద్యుత్ శాఖ డీఈ మురళీకృష్ణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణకుమారి, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, కమిషనర్ కె.శకుంతల, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, కార్యక్రమ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ రంగంలో విస్తృత అవకాశాలు

- పవర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సీఈవో వినోద్ బెహారి

తాడేపల్లి : విద్యార్థులకు విద్యతో పాటు సాంకేతిక సామర్థ్యం అవసరమని, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకున్నప్పుడే వారికి మెరుగైన అవకాశాలు లభిస్తాయని పవర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సీఈవో వినోద్ బెహారి అన్నారు. వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. విద్యుత్ రంగంలో రానున్న పదేళ్ళకు 16 లక్షల మంది ఉద్యోగులను భర్తీ చేసే లక్ష్యంతో సామర్థ్య అభివృద్ధి కేంద్ర మంత్రిత్వ శాఖకు చెందిన పవర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్, కేఎల్ యూనివర్సిటీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా బెహారీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కంపెనీలకు అనుగుణంగా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యుత్‌కు గణనీయమైన డిమాండ్ ఉందని, పవర్ సెక్టార్ రంగంలో కూడా విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, అయితే ఉద్యోగులలో సామర్థ్యం పట్ల కంపెనీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. అనంతరం వినోద్ బెహారీ కేఎల్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ టి.ఉమామహేశ్వరరావు అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో కెఎల్‌యు ఉపాధ్యక్షులు కోనేరు రాజా హరీన్, చాన్సలర్ రామ్మూర్తి, వైస్ చాన్సలర్ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, హెచ్‌వోడీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న కేఎల్‌యూ, పవర్ సెక్టార్ ప్రతినిధులు

కృష్ణా జిల్లా పరిషత్ సీఈవోగా శ్రీదేవి



ఆంధ్రజ్యోతి, గుంటూరు: కృష్ణా జిల్లా పరిషత్ సీఈవోగా శ్రీదేవిని నియమిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు డీపీవోగా పనిచేసిన శ్రీదేవి ఆరు నెలల క్రితం బాపట్లలోని ఉద్యోగుల శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్‌గా బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఆమెను కృష్ణా జడ్పీ సీఈవోగా నియమించారు.

విపత్తుల శాఖ సాంకేతికత భేష్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జనార్ధనరెడ్డి



విపత్తుల నిర్వహణ శాఖ పనితీరును వివరిస్తున్న కమిషనర్ ఎంవీ శేషగిరిబాబు, పక్కన జనార్ధనరెడ్డి

తాడేపల్లి : రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అమలు చేస్తున్న ఆధునిక టెక్నాలజీని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా అమలు చేస్తామని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.జనార్ధనరెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని రాష్ట్ర విపత్తుల శాఖ కార్యాలయంను సందర్శించి ఈ శాఖ అవలంబిస్తున్న అత్యాధునిక పరిజ్ఞానాన్ని స్వయంగా విపత్తుల నిర్వహణ శాఖ కమిషనర్ ఎంవీ శేషగిరిబాబును అడిగి తెలుసుకున్నారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌లో 24/ 7 వాతావరణాన్ని పర్యవేక్షించే విధానాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విపత్తుల శాఖ కమిషనర్ ఎంవీ శేషగిరిబాబు పిడిగుపాటు సమాచారాన్ని సంబంధిత అధికారులకు 30 నిమిషాల ముందుగానే అందించే సాంకేతికతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విపత్తుల నిర్వహణ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట్ల శివశంకరరావు, పరిపాలానాధికారి వి.నాన్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

యూజీ కోర్సుల ప్రవేశ గడువు పొడిగింపు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో 2017-18 విద్యాసంవత్సరానికి గాను యూజీ కోర్సులో ప్రథమ సంవత్సరం ప్రవేశం, కళాశాల, విశ్వవిద్యాలయాల బదిలీ, రీ అడ్మిషన్స్ గడువును పొడిగించినట్లు అకడమిక్ విభాగ జె.ఆర్.మత్తయ్య తెలిపారు. తొలుత నిర్ణయించిన గడువు ఈనెల 10వ తేదీ ఉండగా కొన్ని కళాశాలలు, విద్యార్థుల వినతి మేరకు ఈనెల 28వ తేదీ వరకు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

గిన్నిస్ రికార్డు కోసం 31న స్కేటింగ్ ప్రదర్శన

ఏఎన్‌యూ: ప్రముఖ స్కేటింగ్ క్రీడాకారుడు, చిచ్చర పిడుగు, చిరంజీవి దేవీశ్రీప్రసాద్ ఈనెల 31న గిన్నిస్ బుక్‌ఆఫ్ రికార్డ్‌కు ఏఎన్‌యూలో ప్రదర్శన ఇవ్వనున్నారు. లింబో స్కేటింగ్‌లో రెండు రికార్డులు సృష్టించడానికి, రెండు రికార్డులను బద్దల కొట్టడానికి మొత్తం నాలుగు రికార్డులు నెలకొల్పి స్కేటింగ్ ప్రదర్శనకు - గిన్నిస్ బుక్ ప్రతినిధులు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న రామకృష్ణ హౌసింగ్ ఎస్టేట్స్ యాజమాన్యం కార్యక్రమ నిర్వహణ కోసం రూ.8 లక్షల వ్యయంతో రోడ్డును, వేదికను సిద్ధం చేస్తున్నారు. రెనాల్డ్ కంపెనీ వారు 60 డస్టర్ వాహనాలను ఏర్పాటు చేస్తున్నారు. ఏపీ ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 10న జాతీయ విపత్తు రక్షణ దళం, వర్సిటీ వ్యాయామ విద్య కళాశాల విభాగం సహకారాన్ని అందిస్తుంది.

సుప్రీం తీర్పుతో ముస్లిం మహిళల్లో మనోధైర్యం

నన్నపనేని రాజకుమారి



రాజకుమారికి మిఠాయిలు తినిపిస్తున్న మహిళలు

విజయవాడ : ట్రిపుల్ తలాక్ బారిన పడి మానసికంగా కుంగిపోయిన ఎందరో అమాయక ముస్లిం మహిళలకు న్యాయస్థానం తీర్పు మనోధైర్యాన్నిచ్చిందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. స్టేట్ గెస్ట్‌హౌస్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మతాచారం ముసుగులో ఎందరో అమాయక ముస్లిం మహిళల జీవితాలు ఛిద్రం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మహిళల సుదీర్ఘకాల పోరాటాలకు సుప్రీం తీర్పుతో ఫలితం దక్కిందన్నారు. యావత్తు భారత మహిళాలోకం ముక్తకంఠంతో ట్రిపుల్ తలాక్‌ను వ్యతిరేకించారని మహిళల జీవితాలు నాశనం చేసే ఆచారాలు, కట్టుబాట్లకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మహిళపై లైంగిక దాడులకు పాల్పడుతున్న నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కోర్టు తీర్పును స్వాగతిస్తూ మిఠాయిలు పంచిపెట్టారు.



ఉద్యోగావకాశాలు

➻ **Wanted Experienced** LAB Technicians and ANM, GNM, Nursing Staff. Kanumuri Hospitals, Kothapet, Guntur. Cell : 9505552361
KC-1009

➻ **ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్** చేయుటకు గ్రామీణ ప్రాంత స్త్రీ / పురుష అభ్యర్థులు కావలెను. జీతం : 10,000/- ఆపైన ఆసక్తి గల వారు సంప్రః 7799730286, 9110583382.
AJG-400686

➻ **గణపవరం మరియు** లింగంగుంట్ల, కావూరు నందు పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్సు కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజనం, Qul: 10th- డిగ్రీ, డ్యూటీ : 8 గంుులు, Salary : 6500/-. Ph: 9642151531.
AJG-400687

➻ **గుంటూరులోని** నిరుద్యోగులకు, ఉద్యోగులకు మా Wellness Solutions నందు 42 మందికి P/T, F/T అవకాశాలు. సంప్రః 9492057627, 9705258014.
AJG-400662

➻ **అభినందన అవెన్యూస్** ప్రైవేట్ (లి) నందు S.O, D.O, DMగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ/యువకులు కావలెను. వయోపరిమితి లేదు. జీతం+కమీషన్‌లో అధిక ఆదాయం. ఇంటర్వ్యూ : 2/9/2017, లక్ష్మీపురం మెయిన్‌రోడ్, HDFC బ్యాంక్ ఎదురు, గుంటూరు. సెల్ : 9347675141
AJG-400433

➻ **Wanted Computer** Hardware Engineers-2, Printer Engineers-2, Female call co-ordinators-2 & Marketing Executives-2 No's to work in DIGITAL WORLD at Guntur. Cont : 8179293513
NAM-339

➻ ప్రముఖ కాల్ సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ / పు 90 మంది కావలెను. అర్హత 10th - PG జీతం : 9000/- (P.M.) సంప్ర : Dial Institutions Cell: 94941 78611
AJB-0014

స్థలం అమ్మకము

➻ **తెనాలి పినపాడు** డొంకరోడ్డు ఆనుకొని (40అః రోడ్) పడమట ఫేస్ కలిగిన 63 సెంట్ల పొలం, VSR & NVR కాలేజీ కొత్తవంతెన వద్ద 100గః ప్లాట్ అమ్మకం. (మెరక చుట్టూ కాంపౌండ్ వాల్ కలదు) సెల్ : 8143787876
AJG-400402

PLOTS FOR SALE

➻ **సత్తెనపల్లి వద్ద** ఇరుకుపాలెంలో రోడ్‌సైడ్ 4.50 సెంట్లు గృహ/ వ్యాపారాలకు ఖాళీస్థలం అమ్మబడును. ధర : 18 లక్షలు మాత్రమే. సంప్రః 9866860911
AJG-380885

➻ **చిలకలూరిపేటకు 8 కి.మీ.,** మార్టూరుకు 3 కి.మీ. NH 16(Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవ్డ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/వాయిదాల సౌకర్యం కలదు. ఫోన్ : 9949911691, 7382081040
AJG-400681

FLATS FOR SALE

➻ **గుంటూరు బృందావన్‌గార్డెన్స్** NTR స్టేడియం ప్రక్కన 1వ ఫ్లోర్‌లోని 3 బెడ్‌రూమం ఫ్లాట్, వుడ్‌వర్క్, ఫుల్‌ఫినిష్డ (కార్ పార్కింగ్, జనరేటర్ సౌకర్యం) ఫ్లాట్ అమ్మకం. ఫోన్ : 9848024207, 9966242149
AJG-400415

అద్దెకు

➻ **గుంటూరు సిటీ నందు** చేబ్రోలు హనుమయ్య కంపెనీ వెనుక విజ్ఞాన్ స్కూల్ దగ్గర 2BHK అన్ని సౌకర్యాలు కల్గిన ఇండిపెండెంట్ House అద్దెకు కలదు. సంప్రః 9704068863, 0863-2333666
AJG-400665

కమర్షియల్

➻ **గుంటూరులో అత్యంత** రద్దీ అయిన అమరావతిరోడ్డు నందు కమర్షియల్ కాంప్లెక్స్, రామబిల్డింగ్ పక్క సందులో 40x60 కొలతలతో బ్యాంకులు, రియల్‌ఎస్టేట్ ఆఫీసులకు, సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, రెస్టారెంట్లకు అద్దెకు ఇవ్వబడును. సంప్రః 9848357471, 9948918952
AJG-400701



➻ **అమరావతి రాజధానిలో** ప్లాట్లు. CRDA అనుమతి కలదు. VIT, SRM యూనివర్శిటీలకు అతి సమీపంలో మంగళగిరి, కాజా టోల్‌గేట్ల నుంచి సచివాలయం వరకు 164 అడుగుల రోడ్డు. లోను సౌకర్యం కలదు. ఫోన్ : 9908227609
AJG-400702

గోల్డ్ ఫైనాన్స్

➻ **బంగారం బ్యాంకులలో** ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777
AJB-392180

ఎడ్యుకేషన్

➻ **సెప్టెంబరు 3న** జరిగే ఒకే సం॥ 2 1/2 సం॥లలో B.Sc, BA, B.Com, B.Tech, MBA, D.Ed, (16-18) ఇంటర్, 10th లను పాస్ గ్యారంటీతో పొందుటకు 28-8-17లోగా సంప్రః 9346446079
AJG-400345

➻ **Inter / Degree** One Sitting, Direct 10th., B.E., B.Tech., MCA., M.B.A., B.Ed., M.Ed B.A.,Bcom., Diplom&P.G. Cont: 8184804474, 9573886603
AJN-75



మ్యారేజ్ సర్వీసెస్

➻ **క్రైస్తవ అబ్బాయిలకు,** అమ్మాయిలకు మరియు కన్వర్టు వారికి పెండ్లి సంబంధములు కుదుర్చుట మా ప్రత్యేకత. సంప్రః ఆర్.విజయకుమార్, సెల్ : 9908976245, 9441126982
AJT-393309

➻ **కళ్యాణ వైభోగమే.. అమరావతి** మ్యారేజి బ్యూరో అనుభవజ్ఞులచే నడుపబడుచున్నది. కమ్మ, కాపు, రెడ్డి కులములకు దేశ, విదేశీ సంబంధములు కలవు. గుజ్జనగుండ్ల సెంటర్, గుంటూరు. సంప్రః 8185999190
AJG-400498

రిపేర్స్

➻ **LED, LCD, ఫ్రిజ్జులు, AC లు** అన్ని కంపెనీలు సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCD లు. సోని ఎలక్ట్రానిక్స్. సెల్ : 74163 46036
AJB-398706

మీ సర్టిఫికెట్స్ పోయినవా

➻ **మీరు పోగొట్టుకున్నా/ కాలిన/** చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికేట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్. స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 9849185616,
AJG-400685

ఆరోగ్యం

➻ **బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు** ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్రః 9603055647, 7995392747
AJG-214

చెదలు నివారణ

➻ **చెదపురుగుల నివారణ !** 12 సం॥లు గ్యారంటీ. సంప్రః సదరన్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. అనువభజ్ఞులచే ఆఫీసులకు, బిల్డింగులకు, అపార్ట్‌మెంట్స్‌కు సర్వీసు. ఫోన్ : 9848131213, 9182967422
AJG-387961

యాత్రా స్పెషల్

➻ **కార్తీక పౌర్ణమి యాత్ర :** ప్రయాణం ప్రయాణం తే:31-10-17ది. దర్శించు క్షేత్రములు: నైమిశారిణ్యం, అయోధ్య, అలహాబాద్, త్రివేణిసంగం, ఆనందభవన్, యాదదేశ్వరి, కాశి. కాశి నందు 9రాత్రులు నిద్ర చేయుటకు సౌకర్యం కలదు. సం.ప్ర.: S.T.ట్రావెల్స్ సెల్ : 9885853240.
AJR-399755

➻ **ద్వారకా యాత్ర :** ప్రయాణం తే:2-10-17ది. దర్శించు క్షేత్రములు: స్వామనాథ్(జ్యోతిర్లింగం), పోరుబందర్, మూల్‌ద్వారక, భేటిద్వారక, నాగేశ్వర్, ఉజ్జయిని, ఓంకారేశ్వర్, మహంకాళి. 10రోజులు టూర్ అన్ని వసతులతో కలిపి టి.1కి. రూ.10,999/-. సం.ప్ర.: S.T.ట్రావెల్స్ సెల్ : 9885853240.
AJR-399756

ఆయుర్వేద వైద్యం

➻ **అంగస్థంబన లేకపోవడం,** సెక్సులో ఎక్కువ సేపు చేయలేక పోవడం, అంగం లావుగా, ధృడంగా, బలంగా ఉండుటకు అద్భుతమైన వనమూలికా ఔషదం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును. సెల్: 84650 56299
AJB-398702

జ్యోతిష్యం

➻ **ఆగస్తియ నాడీ జ్యోతిష్యాలయం** తమిళనాడు, వైదీశ్వరం, కొయి బ్రాంచి, మీ చేతి బ్రొటనవేలు ద్వారా మీ జీవిత చరిత్రను తాళ్ళపత్ర గంథ్రాల ద్వారా చెప్పబడును. గుంటూరు. ఫోన్ : 8978215913
AJG-387795

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్



మొక్కవోని దీక్ష..

వెల్దుర్తి: హైదరాబాద్‌కు చెందిన సాధినేని శ్రీనివాసరావు ఎనిమిదేళ్ల కిందట తోటి స్నేహితులు తొమ్మిదిమందిని కలుపుకొని వెల్దుర్తి మండలం పట్లవీడు శివారులోని శివలింగాపురంలో 96 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. వ్యాపారాలు చేసే శ్రీనివాసరావుకు వ్యవసాయంపై తగని మక్కువ. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఈ పొలంలో పండ్ల తోటలు పెంచాలనుకున్నారు. 2009లో రూ.5 లక్షలు ఖర్చు పెట్టి ఐదు బోర్లను వేయించాడు. అయితే ఆ సమయంలో వర్షాలు సమయానుకూలంగా పడడంతో బోర్లలో నీరు రావడం వల్ల మొక్కలను బతికించుకోగలిగాడు. తదుపరి తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో బోర్లు ఒట్టిపోయి మొక్కలు ఎండిపోయాయి. హైదరాబాద్ ఎన్‌జీఆర్‌ఐ శాస్త్రవేత్తల సూచనలతో మరో 10 చోట్ల బోర్లు వేసినప్పటికీ అవి కొన్నాళ్లకే నిరుపయోగంగా మారాయి. పరిస్థితి తీవ్రరూపం దాల్చడంతో పండ్లతోటలు ఎండిపోయాయి. తన పొలంలో నీరు పడదని బావించి వేరే పొలంలో బోర్లు వేయించి పైపుల ద్వారా తన పొలానికి నీరు పెట్టుకున్నాడు. అవికూడా ఆశించిన ఫలితమివ్వలేదు.



వినూత్న సాగుకు బీజం పడిందిలా..

బోరు బావులకు రూ.30 లక్షల దాకా ఖర్చు పెట్టినప్పటికీ నీటి ఎద్దడి నివారణకు శాశ్వత పరిష్కారం దొరకలేదు. దీంతో శ్రీనివాసరావు ఎన్జీ రంగా యూనివర్సిటీ సాయిల్ ప్రిన్సిపుల్ సైంటిస్ట్ వి.రాంప్రకాష్‌ను సంప్రదించారు. ఆయన పొలంలో రెండు చెరువులు (ఫారంఫాండ్స్) తవ్వమని సూచించారు. దీంతో కొంతమేర భూగర్భ జలాలు వృద్ధి చెంది నీటి ఎద్దడి సమస్యను కొంత అధిగమించగలిగాడు. నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన చంద్రమౌళిని సంప్రదించాడు. శ్రీనివాసరావు అభ్యర్థన మేరకు చంద్రమౌళి పొలాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. పొలంలో ఉన్న రెండు చెరువులతో పాటు మరో రెండు చెరువులను తవ్వించాడు. పొలం పక్కనే ఉన్న చెక్‌డ్యాం నుంచి వర్షం పడిన సమయంలో వృథాగా పోతున్న నీటిని నాలుగు చెరువులను ఒకదానికొకటి అనుసంధానం చేసి చెరువులకు మళ్లించాడు. పొలంలో పడిన ప్రతి వర్షపు నీటి బొట్టు నీటిలో ఇంకేలా 96 ఎకరాల్లో గాడులు ఏర్పాటు చేశాడు. దీంతో వర్షపునీరు భూమిలోకి ఇంకి వేసవిలో కూడా చెరువుల్లో నీరు ఉబికి వస్తున్నాయి. దీంతో ఒట్టిపోయిన బోర్లలో కూడా నీరు సమృద్ధిగా వస్తోంది.

సాగు బహు బాగు

మామిడి, బత్తాయి, సపోట వంటి పండ్లతోటలను సాగు చేస్తున్నారు. చెరువులు, గాడులు ఏర్పాటు వల్ల వర్షపునీరు పొలంలోనే ఇంకిపోతుండడంతో మొక్కలు కూడా చాలా ఏపుగా పెరుగుతున్నాయి. బోరు నీటి కంటే వర్షపునీరు సారవంతమైన ఒండ్రు మట్టితో ఉండడంతో మొక్కలకు చెరువు నీటినే పెడుతున్నాడు. ఈ విధమైన సాగు సత్ఫలితాలను ఇస్తుండడంతో రానున్న వేసవిలో పొలంలో మరికొన్ని చెరువులను తవ్వేందుకు సిద్ధమవుతున్నాడు.











ఆరోగ్యానికి పండగ







































లిటిల్స్ Littles

గుంటూరు● శుక్రవారం, 25 ఆగస్టు 2017



టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.



మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.





మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.

మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.






ఔనా!

ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.


తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ
2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010
3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854
4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర
5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా
6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958
7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్
8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు
9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956
10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961
11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు
12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో
13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం
14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు
15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్
16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923
17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973
18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు
19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ
20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా
21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు
22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు
23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర
24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం
25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు
26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా
27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు
29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు
30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్
31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్తి
32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్
33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ
35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్
36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ
37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా
38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక
39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్
40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	20) డి	27) ఎ	34) సి
1) డి	7) ఎ	14) సి	21) బి	28) సి	35) సి
2) సి	8) బి	15) బి	22) ఎ	29) బి	36) డి
3) బి	9) ఎ	16) ఎ	23) డి	30) సి	37) డి
4) సి	10) బి	17) బి	24) సి	31) సి	38) సి
5) బి	11) ఎ	18) డి	25) సి	32) డి	39) ఎ
6) ఎ	12) సి	19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

What is "Reverse Repo" ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. **Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. **'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between __________**
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. **What is "Repo"?**
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. **What is "Reverse Repo" ?**
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. **Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. **As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. **When Economic Survey Vol.2 was released?**
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. **Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. **What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. **Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
a) Soft Power: Incredible India 2.0;
b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. **Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. **Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (EoIs) till inviting of financial bid. AM consists of which of the following?**
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. **The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. **86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large borrowers?**
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. **The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?**
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. **How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. **When Asset Quality Review (AQR) exercise as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. **CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. **In the abbreviation WALR, the letter W stands for what?**
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. **All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

22. **Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Derivatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. **Who are eligible to issue CPs (Commercial Papers)?**
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. **The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. **Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .**
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. **The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		7) b	12) a	17) a	22) d
		8) c	13) d	18) b	23) d
1) d	4) b	9) a	14) b	19) b	24) b
2) b	5) c	10) a	15) c	20) b	25) c
3) c	6) d	11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్ఎఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఏ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్స్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

అతి తక్కువ ధరలకు అన్న సంజీవిని ఔషధాలు

● డీఆర్‌డీఏ పీడీ షేక్ హబీబ్‌బాషా

పెదకూరపాడు: అన్న సంజీవిని దుకాణాల ద్వారా అతి తక్కువ ధరలకే ఔషధాలను అందజేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ షేక్ హబీబ్‌బాషా పేర్కొన్నారు. వెలుగు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో అన్న సంజీవిని జనరిక్ మందులపై అవగాహన కల్పించేందుకు పెదకూరపాడులో గురువారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హబీబ్‌బాసా మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఏదో ఒక అనారోగ్యంతో నిత్యవసరమైన మందులను కొనుగోలు చేయాల్సి వస్తోందని, వచ్చే ఆదాయంలో మందులు కొనుగోలు చేసి ఆర్థికంగా కుంగిపోతున్నారన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో ఆలోచించి అన్న సంజీవిని జనరిక్ మెడికల్ షాపులను ప్రతి మండలంలో ఏర్పాటు చేసి 30 నుంచి 80 శాతం వరకు అతి తక్కువ ధరలకు మందులను అందుబాటులోకి తెచ్చారన్నారు. మిగిలిన మందులకు, జనరిక్ మందులకు నాణ్యత, మూల రసాయన ప్రమాణాల్లో ఎలాంటి తేడా ఉండదన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ హబీబ్‌బాషా

ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి కచేరి సెంటర్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, ఎంపీడీవో కావూరి గీతారాణి, టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, వెలుగు ఏపీఎం బొబ్బా సునీత, ఎంపీటీసీలు షేక్ ముంతాజ్, చెన్నుపాటి సుధారాణి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, బీమామిత్ర వేమవరపు సుమలత, భూపతిబద్రీ, ఫాతిమా, యానిమేటర్లు సుజాత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల జీవితాలను బలి చేస్తున్న ప్రభుత్వాలు : ఎస్టీయూ

చిలకలూరిపేట అర్బన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) రాష్ట్ర కార్యదర్శి కె.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సామాజిక బాధ్యతగా పెన్షన్ చెల్లించాల్సిన ప్రభుత్వాలు బాధ్యతల నుంచి తప్పుకొని ఉద్యోగులు చెల్లించే సొమ్మును సైతం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసం షేర్ మార్కెట్‌లో పెట్టి వారి జీవితాలను నాశనం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ఎస్టీయూ నియోజకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాలు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్, కుటుంబ పెన్షన్, పీఎఫ్ సౌకర్యాన్ని ఒక్క వేటుతో ప్రభుత్వాలు రద్దు చేశాయన్నారు. 2004 నుంచి నియామకాలు పొందినవారు కూడా పెన్షన్ పొందుతారనే గ్యారంటీ లేదన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 29న కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాలో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక పెన్షనర్లు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యూనియన్ నాయకులు పి.శ్రీనివాసరావు, కె.అనిల్‌కుమార్, వి.అక్క య్య, ఎం.కోటేశ్వరరావు, మల్లేశ్వరరావు, బాలునాయక్, శివరామకృష్ణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూ నేత కోటేశ్వరరావు

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఏఎంజీ విద్యార్థుల ఎంపిక

చిలకలూరిపేట : ఈ నెల 23న గుంటూరు బీఆర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ సెలక్షన్స్‌లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఏఎంజీ విద్యార్థులను ఏఎంజీ డైరెక్టర్ అరుణ్‌కుమార్ మహంతి గురువారం అభినందించారు. బాక్సింగ్ అండర్-17 బాలకల విభాగంలో ప్రవల్లిక, హేమలత, సాహితి, అనూష, శిరీషలు.. బాలుర విభాగంలో సాయిరాం, ఇమ్మానియేలు, పవన్, కళ్యాణ్, అండర్-14 పోటీలకు భగవాన్ నాయక్, కృష్ణానాయక్‌లు ఎంపికయ్యారు. అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఇమ్మానియేలు, నాగరాజు, సంజయ్‌బాబు, కళ్యాణ్‌లు ఎంపికయ్యారు. షటిల్ అండర్-17 బాలికల విభాగంలో కె.బ్యూలా, ఎం.దయామణిలు కడపలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మహంతితోపాటు సీఏవో విజయకుమార్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి వైవీ చిరంజీవిరావు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వీరయ్య, ఖాదర్ మస్తాన్, హెచ్‌ఎంలు మేరి, కృపాదానం, పీఈటీలు రాజు, రాజేష్, వీరశేఖర్, జీవని తదితరులు అభినందించారు.


పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఏఎంజీ డైరెక్టర్ మహంతి

క్రీమీలేయర్ గరిష్ఠ పరిమితి రూ.15 లక్షలకు పెంచాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన

తెనాలి అర్బన్ : క్రీమీలేయర్ గరిష్ఠ పరిమితిని రూ.15 లక్షలకు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. గురువారం ఆయన తెనాలిలో విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద వర్గాలకు ఇబ్బంది కలిగించే దృష్ట్యా పరిమితి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన కులాల వర్గీకరణకు కమిషన్‌ను నియమించాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైందని అభినందించారు. అయితే దేశవ్యాప్తంగా ఓబీసీ జనాభాపై పారదర్శకమైన అంచనాలు లేనందున ముందుగా ఓబీసీ కులాల సమగ్ర సర్వే నిర్వహిస్తే మరింత న్యాయం జరిపినవారవుతారని అభిప్రాయపడ్డారు. ఓబీసీ జాబితాలో ఉన్న కులాలు, వర్గాలకు రిజర్వేషన్లు అందడంలో ఉన్న అసమానతలను కమిషన్ స్పష్టంగా తెలుసుకోవాల్సివుందని చెప్పారు. 2005లో జరిగిన ఓబీసీ గణన మాత్రమే కేంద్రం వద్ద ఉందని, దేశవ్యాప్తంగా ఒకేవిధంగా లేకపోవడం వల్ల బీసీ సంఘాలతో సమగ్రంగా చర్చించాలన్నారు. కేంద్ర ఉద్యోగ రంగాల్లో 27 శాతం రిజర్వేషన్ పూర్తిగా అమలు జరగడం లేదని, 7 శాతం మాత్రమే రిజర్వేషన్లు పొందుతున్నారని చెప్పారు. ఏబీసీడీ వర్గీకరణ చేపడితే మిగిలిన 20శాతం రిజర్వేషన్లు కూడా పొందగలుగుతారని పేర్కొన్నారు. మండల్ కమిషన్ సిఫారసులు అన్నింటిని యథాతథంగా అమలు చేస్తే నరేంద్రమోదీని మరో అంబేద్కర్‌గా బీసీలు భావిస్తారని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా బీసీలందరినీ ఒకే గొడుగు కిందకు చేర్చాలని సూచించారు.


మాట్లాడుతున్న కేసన శంకరరావు

27, 28 తేదీల్లో మూడు రాష్ట్రాల ఆటల పోటీలు

నరసరావుపేట టౌన్ : విద్యాభారతీ అఖిల భారతీయ శిక్షాసంస్థాన్ యోజన మేరకు నరసరావుపేట కేంద్రంగా క్షేత్రస్థాయి ఖేల్‌కూద్ మూడు రాష్ట్రాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని గుంటూరు, ప్రకాశం, నెల్లూరు పాఠశాలల ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక బరంపేటలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27, 28 తేదీల్లో స్థానిక డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో ఈ మూడు రాష్ట్రాల ఆటల పోటీలు జరుగుతాయన్నారు. పోటీలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల నుంచి ఐదు వందల మంది క్రీడాకారులు హాజరవుతారన్నారు. కబడ్డీ, ఖోఖో, క్యారమ్స్, చదరంగం, యోగా అంశాల్లో పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందినవారు అఖిల భారత స్థాయిలో పాల్గొని విజేతలుగా నిలిస్తే కేంద్రప్రభుత్వం నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో పాల్గొనే అవకాశం వస్తుందని చెప్పారు. ఈ విధంగా ఆటల పోటీలు ప్రతి సంవత్సరం ప్రాంతాలస్థాయి నుంచి అఖిల భారత స్థాయి వరకు నిర్వహిస్తున్నామన్నారు. విద్యాభారతీ అఖిల భారత శిక్ష సంస్థాన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 26 వేల పాఠశాలలు వున్నాయని, 33లక్షల మంది విద్యార్థులు వున్నారని చెప్పారు. సమావేశంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల కార్యదర్శి మిరియాల నాగప్రసాదు, చెరుకూరి ప్రసాదు, ప్రిన్సిపల్ కె.మురళీకృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాసరావు తదితరులు

ఫెన్సింగ్ జిల్లా జట్టుకు నందిగామ హైస్కూల్ విద్యార్థులు

నందిగామ(సత్తెనపల్లిరూరల్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో నందిగామ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి ఫెన్సింగ్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారని హైస్కూల్ హెచ్‌ఎం టి.సోమనాథ్ గురువారం తెలిపారు. పాఠశాల విద్యార్థులు నవీన్, గడ్డం బ్రహ్మానందంలు అండర్ -14, 17 జిల్లా జట్లకు ఎంపికయ్యారని, త్వరలో గుంటూరు, కర్నూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారని పీఈటీ లాకు పిచ్చయ్య చెప్పారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం, పీఈటీలతో పాటు సర్పంచ్ చెంబేటి నాగమల్లేశ్వరి, ఎంపీటీసీలు మక్కెన సుజాత, బొక్కా జ్యోతి, విద్యాకమిటీ ఛైర్మన్ అనంత దుర్గప్రహ్లాద, టీడీపీ నాయకులు ఆళ్ళ సాంబయ్య, చెంబేటి బొల్లయ్య, మక్కెన మృత్యుంజయరావు, బొక్కా ప్రభుదాసు, పాలేటి శ్రీనివాసరావు, ఆళ్ళ అమరేశ్వరరావు, గ్రామపెద్దలు కట్టా శంకరరావు, కంచేటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సహవిద్యార్థులు అభినందించారు.


ఫెన్సింగ్ జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం సోమనాథ్ తదితరులు

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు

చిలకలూరిపేట: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్, వైజాగ్‌లలో పనిచేసేందుకు గ్రామీణ నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రతినిధి జేఆర్పీ రాజు తెలిపారు. ఇంటర్ ఎంపీసీ లేదా బైపీసీలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులైనవారు, బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏడాదికి రూ.1.45 లక్షలు వేతనం చెల్లిస్తారని, ఈ సమయంలో నెలకు రూ.1,000లకే భోజన, వసతి సౌకర్యాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తారన్నారు. ఆసక్తి కలిగిన యువకులు విద్యార్హత సర్టిఫికెట్ల నకళ్లతోపాటు రేషన్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో ఈ నెల 29న జిల్లా సమాఖ్య కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూకు నేరుగా హాజరు కావాలని కోరారు. వివరాలకు సెల్ 7330698119 లేదా 0863-2210757 నంబర్లలో సంప్రదించాలన్నారు.

నేటి నుంచి ప్రత్తిపాడులో రాష్ట్ర స్థాయి ఎద్దుల పోటీలు

ప్రత్తిపాడు: నందమూరి తారక రామారావు మెమోరియల్ రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు శుక్రవారం నుంచి ప్రత్తిపాడులో ప్రారంభం కానున్నాయి. ఏటా వినాయక చవితి రోజున ఈ పోటీలను ప్రారంభిస్తారు. పోటీలు వారం రోజులపాటు రసవత్తరంగా సాగుతాయి. తెలుగు రాష్ట్రాల నుంచి ఎద్దుల జతలు ఈ పోటీల్లో పాల్గొననున్నాయి. గుంటూరు రహదారిలోని కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో జరిగే ఈ పోటీలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ప్రారంభించనున్నట్లు కమిటీ నిర్వాహకులు కాకాని సురేష్‌బాబు, పమిడి అంజియ్యలు తెలియజేశారు. సీనియర్స్, సబ్ జూనియర్స్, వ్యవసాయ విభాగం, 6 పళ్లలోపు, 4 పళ్లలోపు, 2 పళ్లలోపు విభాగాలలో ఈ పోటీలు జరగనున్నాయి.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు మాచవరం విద్యార్థులు

పొన్నూరుటౌన్: రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ అండర్-17 విభాగం పోటీలకు మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సుమతి గురువారం తెలిపారు. ఈ నెల 23వ తేదీన గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎం.సంధ్యారాణి, డి.వీరవాణి, ఎస్.కె.నజ్మ, ఎన్.శివరామకృష్ణ విజేతలుగా నిలిచినట్లు చెప్పారు. సెప్టెంబర్ 9వ తేదీన కృష్ణా జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ షేక్ కరిముల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

29న జాబ్ మేళా

మాచవరం: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఉపాధి కల్పనా మిషన్, రెడ్డీస్ ల్యాబొరేటరీ సంయుక్తంగా హైదరాబాద్‌లోనూ, వైజాగ్‌లోనూ పనిచేయడానికి గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈనెల 29న జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు గ్రామీణాభివృద్ధి సంస్థ జేఆర్పీ వెంకయ్య గురువారం తెలిపారు. యువతీ యువకులు 18 ఏళ్లు / ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ/బైపీసీలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. ఈనెల 29న జిల్లా సమైక్య కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలియజేశారు. విద్యార్థులు వారి సర్టిఫికెట్లు నకలు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్, పాస్‌పోర్టుసైజ్ ఫొటోలతో హాజరుకావాలని తెలిపారు.

దాచేపల్లికి మహర్దశ

- రూ.20 కోట్ల నిధులు మంజూరు
- ఫలించిన ఎమ్మెల్యే యరపతినేని కృషి

దాచేపల్లి: గ్రామస్తులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చారు. దాచేపల్లి గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. గురువారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఫోన్ల ద్వారా సమాచారం వెల్లడించారు. 2016 సెప్టెంబర్‌లో కాత్రేగి వాగు పొంగిపొర్లడంతో గృహాల్లోకి, వ్యాపార సంస్థల్లోకి వరద నీరు చేరి, ఆర్థికంగా నష్టపోయ్యారు. రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దాచేపల్లికి సీఎం చంద్రబాబు చేరుకొని బాధితులను పరామర్శించారు. గ్రామ అభివృద్ధికి పది కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేశారు. ఎమ్మెల్యే యరపతినేని సీఎంతో మాట్లాడి మరో ఐదు కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేయించారు.



నిర్మాణం పూర్తి చేసుకోబోతున్నబైపాస్ రోడ్డు ఇదే

20 కోట్లుతో అభివృద్ధి పనులు: ఈ నిధులతో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి ఆరు కోట్ల రూపాయలు, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి పది కోట్ల రూపాయలు, ఆర్‌అండ్‌బీ నుంచి మంజూరైన మరో నాలుగు కోట్ల రూపాయలతో దాచేపల్లి నుంచి మాదినపాడు రోడ్డు, దాచేపల్లి నుంచి కేసానుపల్లి రోడ్డు నిర్మాణానికి ఖర్చు చేయనున్నట్లు ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు. గ్రామంలోని లైబ్రరీ సెంటర్, పెద్ద మసీద్ సెంటర్, ముత్యాలంపాడు రోడ్డులోని జమ్మిచెట్టు సెంటర్, దక్షణ గడ్డలోని తంగెడ బస్టాండ్‌లలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నాగులేరుపైలో లెవల్ చప్టాలు, పూలకొట్లు వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపడతామని వివరించారు. దాచేపల్లి గ్రామ వరద ముంపునకు కారణమైన కాత్రేడి వాగు నుంచి భవిష్యత్‌లో ఎటువంటి ప్రమాదం లేకుండా ఉండేందుకుగాను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతనంగా బ్రిడ్జిని నిర్మిస్తామని తెలిపారు.

పూర్తి చేసుకున్న బైపాస్ రోడ్డు: రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తిచేసుకుంటోంది. దాచేపల్లి నుంచి మాదినపాడు రహదారికి అనుసంధానం చేస్తూ రహదారి పనులు వేగవంతం చేస్తున్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో మాదినపాడు, సారంగపల్లి అగ్రహారం, కొత్తూరు, శంకరాపురం, భట్రుపాలెం, కాట్రపాడు గ్రామస్తుల రాకపోకలకు వీలుగా ఉండనుంది. ఈ గ్రామాల రైతులు, పత్తి, మిరప పంటలను దాచేపల్లికి తరలించాలంటే నానా యాతన పడుతున్నారు. బైపాస్‌తో సమస్యలన్నింటికీ పరిష్కారం లభించనుంది. నిధులు మంజూరు కావడంతో దాచేపల్లి వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, పక్కన యరపతినేని(ఫైల్)

ప్రైవేటు విద్యా సంస్థల యజమానులకు రక్షణ హక్కు చట్టం కల్పించాలి

దాచేపల్లి: ప్రైవేటు విద్యా సంస్థలకు రక్షణ హక్కు చట్టం కల్పించాలని మండల ప్రైవేటు విద్యా సంస్థల అధ్యక్షుడు అంబటి నవకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో మండల ప్రైవేటు విద్యా సంస్థల వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి నవకుమార్ మాట్లాడారు. కర్నూలు జిల్లాలో ప్రైవేటు పాఠశాల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిని విద్యార్థి సంఘాలు దాడి చేయడం హేయమైన చర్యని, ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్త బంద్‌లో పాల్గొన్నారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు మారం శ్రీరామమూర్తి, గౌరవ అధ్యక్షుడు అనిశెట్టి సాంబశి వరావు, మదర్‌థెరిస్సా, స్కాలర్స్, గీతా గురుకులం, వివేకానందా, శారద, మాహావీర్, గురు ఆదిత్యా, చైతన్య, సాయి చైతన్య తదితర పాఠశాలల విద్యా సంస్థల వారు పాల్గొన్నారు.



ఎస్‌ఐకి సన్మానం చేస్తున్న వైసీపీ నాయకులు

ఎస్‌ఐ జగదీష్‌కు సన్మానం

మాచవరం: స్థానిక ఎస్సై జగదీష్‌కు వైసీపీ నాయకులు గురువారం పోలీస్టేషన్‌లో సన్మానం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయన్నపాత్రుడు నుంచి ఉత్తమ సేవా అవార్డును ఎస్సై జగదీష్ అందుకున్న నేపథ్యంలో పూలమాలలతోనూ, శాలువలతోనూ వైసీపీ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అనీల్‌కుమార్, జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ శివాయాదవ్, మండల సేవాదళ్ అధ్యక్షుడు జాని, ఉప సర్పంచ్ చెవుల లక్ష్మీదుర్గాకాంతం, షేక్ సుభాని, అల్లాభక్షు , దస్తగిరి, మద్దు వెంకటేశ్వర్లు, చింతల శ్రీనివాసరావు, రాగిడి శేషగిరిరావు ఉన్నారు.



మాట్లాడుతున్న గురజాల సీఐ, ఎస్‌ఐ

50 విగ్రహాలకు అనుమతి

- గులాం, టపాసులు నిషేధం
- గురజాల సీఐ శ్రీనివాసరావు

కారంపూడి: మండలంలోని 15 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 50 విగ్రహాలు ఏర్పాటు చేయటానికి ఆయా నిర్వాహకులు అనుమతిని కోరారని గురజాల సీఐ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పోలీస్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక నిమజ్జనంలో మాత్రం నిబంధనలను తప్పక పాటించవలసిందేనని అన్నారు. గులాం చల్లుకోవటం వలన అనేక కంటి వ్యాధులు, చర్మవ్యాధులు సోకుతున్నాయని వైద్యులు తెలుపుతున్నారని అన్నారు. టపాసులనూ నిషేధిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్సై టి.నారాయణస్వామి, ఏఎస్సై ఫైంబర్ పాల్గొన్నారు.

అమిత్‌షా పర్యటనకు తరలి రావాలి

కారంపూడి: ఈనెల 28 నుంచి మూడు రోజులపాటు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే బీజేపీ ఓబీసీ కార్యకర్తల సదస్సుకు అందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా హాజరవుతున్నారని ఆ పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవరపు శ్యాంప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావే శానికి పార్టీ మండల అధ్యక్షుడు పువ్వాడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు శెట్టి హనుమంతరావు మాట్లాడారు. ఈనెల 28న గన్నవరం విమానాశ్రయం నుంచి విజయవాడ వరకు అమీద్‌షాకు స్వాగత ర్యాలీ జరుగుతోందన్నారు. సమావేశంలో ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కొండానాయక్, ఎస్సీ మోర్చా మండల శాఖాధ్యక్షుడు పాలెపోగు బాబు, పట్టణాధ్యక్షుడు కాల్వ జయరావు, ప్రధాన కార్యదర్శి కజ్జం ఆంజనేయులు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ మెంబర్ ఆతుకూరి రామాంజనేయులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

నవోదయకు వివేక విద్యార్థుల ఎంపిక



బీసపోగు జ్యోతి | ఎం.చంద్రపాల్ నాయక్ | ఎం. శివ న్నారాయణ

పిడుగురాళ్లటౌన్: జవహర్ నవోదయ పాఠశాలకు పట్టణంలోని ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. వివేక కోచింగ్ సెంటర్‌కు చెందిన బీసపోగు దివ్య జ్యోతి, మూడావత్ చంద్రపాల్ నాయక్, మైలా శివన్నారాయణ ఎంపికైనట్లు కోచింగ్‌సెంటర్ నిర్వాహకులు పూషడపు చిరంజీవి తెలిపారు. ఆరుగురు విద్యార్థుల్లో జిల్లా మొదటి ర్యాంకును తొమ్మిదో తరగతికి చెందిన నరేంద్ర సాధించినట్లు పేర్కొన్నారు. ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

ఎస్సీ, ఎస్టీలకు వడ్డీలేని రుణాలు



మాట్లాడుతున్న ఏరియా కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి

కారంపూడి: స్రీ నిధి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేయటానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ బి. శ్రీలక్ష్మి తెలిపారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో డ్వాక్రా సంఘాల గ్రామ ప్రతినిధుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. మండలానికి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రూ.19.50లక్షల నిధులు విడుదల కాగా, లబ్ధిదారుల ఎంపికకు ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. రుణం పొందిన మూడో నెల నుంచి వాయిదాల రూపంలో జమ చేయాలన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో ఈ నిధులు అందజేస్తామని తెలిపారు. తొలుత సమావేశానికి వెలుగు ఏపీఎం ఎం. బాపిరెడ్డి అధ్యక్షత వహించారు. సమావే శంలో ఎంపీడీఓ కె. హీరాలాల్ పాల్గొన్నారు.

‘నంద్యాలలో టీడీపీదే విజయం’



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ తదితరులు

కారంపూడి: హోరాహోరీగా జరిగిన నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు టీడీపీ పక్షానే ఉన్నారని, విజయం తథ్యమని ఎంపీపీ రామావత్‌నాగుల్ నాయక్, జడ్పీటీసీ వలపా బాలస్వామి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గురువారం మండలపరిషత్‌కార్యాలయంలో వారు మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ వారు ఎన్ని కుయుక్తులు పన్నినా, కుట్రలు చేసినా చివరకు ప్రజలు టీడీపీకే మొగ్గు చూపారని చెప్పారు. సమావే శంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, పెదకొదమ గుండ్ల పార్టీ సీనియర్‌నేత చీమలదిన్నె ఆంజనేయలు, మాచర్ల మార్కెట్‌యార్డు డైరెక్టర్ షేక్ మోదిన్‌సా, ఒప్పిచర్ల సీనియర్ నేత మాదల సత్యనారాయణ, మాదల మాధవరావు, పంగులూరి నీళ్ల అంజయ్య పాల్గొన్నారు.

'దళారులను ఆశ్రయించొద్దు'



గుత్తికొండ రెవెన్యూ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఫణీంద్రబాబు

పిడుగురాళ్ల టౌన్: రెవెన్యూ పరమైన సమస్యలను మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకొని రెవెన్యూ అధికారులను సంప్రదించాలే తప్ప దళారులను ఆశ్రయించొద్దని తహసీల్దార్ ఫణీంద్రబాబు తెలిపారు. గురువారం గుత్తికొండలో 'రైతుసేవలో రెవెన్యూశాఖ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. భూములు కలిగిన రైతులు 1-బి అడంగల్ ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ఎక్కడైనా పొరపాట్లు జరిగి రైతుల పేర్లు ఆన్‌లైన్‌లో కనిపించకపోతే రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. డిప్యూటీ తహశీల్దార్ కేశవనారాయణ, ఆర్ఐ శర్మ, సర్పంచ్ యడ్లపల్లి వెంకటేశ్వర్లు (చిన్న), వీఆర్‌ఓలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామసభకు 3 అర్జీలు

మాచవరం: మండలంలోని తాడుట్ల, మోర్జంపాడు గ్రామాల్లో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను రెవెన్యూ శాఖ వారు నిర్వహించారు. ఈ గ్రామసభలో రైతుల వద్ద నుంచి వివిధ రకాల సమస్యలపై 3 అర్జీలు వచ్చినట్లు ఆర్ఐ మహాలక్ష్మమ్మ తెలిపారు. వీటిని పరిశీలించి, త్వరలో పరిష్కారమార్గాలు చూపుతామని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో సర్వేశ్వరరావు, బండ్ల రామారావు, రైతులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు రాచబాట

● మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

దాచేపల్లి: ప్రభుత్వం విద్యా వ్యవస్థపై తీసుకుంటున్న చర్యలు కార్పొరేట్ పాఠశాలలకు రాచబాటను వేస్తున్నాయని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు విమర్శించారు. బుధవారం రాత్రి చట్టాలపై వివరిస్తూ ముసాయిదా రూపంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక యూటీఎఫ్ కార్యాయలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు స్వతంత్ర పాఠశాలల చట్టంపై అవగాహన కల్పించారు. ఈ చట్టంతో చిన్నపాటి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మూతపడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు రాచబాట వేస్తోందని విమర్శించారు. ఫీజులపై నియంత్రణ లేమితో పాటు ఇష్టారాజ్యంగా కార్పొరేట్ పాఠశాలలు వ్యవహరించేందుకు అనుకూలంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పప్పుల సత్యానందం, పెరల్సన్, షేక్ మస్తాన్‌వలి, వట్టెపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అనుమతులు తీసుకొని విగ్రహాలు ఏర్పాటు చేయండి

జగదీష్,ఎస్ఐ

వాయిస్



వినాయక చవితి సందర్భంగా మండలంలోని గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకోవటానికి ముందస్తుగా అనుమతులు తీసుకోవాలి. గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ వారు ముందుగా కమిటీ సభ్యులతో కూడిన వినతి పత్రాన్ని తమకు అందించాలి. డీఎస్పీ నుంచి అనుమతిని తీసుకుంటాం. అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. **-మాచవరం**

మట్టివిగ్రహాల ఏర్పాటుకు మొగ్గు...

● మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ పూజల

రాజుపాలెం: వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి, ప్రజలు ఘనంగా పండుగను చేసుకోవాలని మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ పూజల చిన వెంకటకోటయ్య కోరారు. గురు వారం విలేకరులతో ఆయన మాట్లా డారు. శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు సూచనల మేరకు మండల ప్రజలందరూ మట్టివిగ్రహాలను ఏర్పాటు చేసుకొని పండుగ చేసుకోవాలన్నారు. రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న విగ్రహాలను ఏర్పాటు చేసి, వాతావరణాన్ని, నీటి కాలుష్యాన్ని సృష్టించవద్దని హితవు పలికారు.

ఎల్లో డే ఉత్సవాలు

పిడుగురాళ్లటౌన్ : లెనిన్‌నగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం ఎల్లో డే ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను ఐసీడీఎస్ ఏసీడీపీఓ అనురాధ, సూపర్‌వైజర్లు నాగమణి, అలివేలు మంగ, ఆదిలక్ష్మీ, నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు బి. శ్రీదేవి, సరళ, పద్మ, వెంకాయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం

పిడుగురాళ్లటౌన్: గ్రామీణ విద్యార్థులకు స్నేహహస్తాల ఫౌండేషన్ అండగా ఉండటం అభినందనీయమని నాసా శాస్త్రవేత్త చందుసాంబశివరావు అన్నారు. జానపాడు నందమూరి తారకరామారావు మెమోరియల్ జిల్లాపరిషత్ హైస్కూల్లో స్నేహహస్తాల ఫౌండేషన్ వారు ఆధ్వర్యంలో గ్రామీణ విద్యార్థులకు 15 మందికి ఒక్కొక్కరికీ రూ.15వేల చొప్పున స్కాలర్‌షిప్ అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడారు. విద్యార్థుల్లో వ్యక్తిత్వ నిర్మాణం మీద , కెరీర్ గైడెన్స్ మీద అవగాహన కల్పించారు. డాక్టర్ చింతలపూడి అశోక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత విద్య అందరికీ చేరువ కావాల్సి ఉందన్నారు. విద్య వైద్య రంగాల్లో పల్నాడు విద్యార్థులు ముందుండాలని ఆకాంక్షించారు. స్నేహహస్తాల ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు కూరపాటి శివరాం మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్, నోట్‌బుక్స్, టై, బెల్టును అందజేస్తున్నామని అన్నారు. నావీలో అసిస్టెంట్ కమాండర్‌గా పనిచేస్తున్న బండ్ల మురళీధర్ చేసిన ప్రసంగం విద్యార్థుల్లో స్ఫూర్తిని కల్గించింది. కార్యక్రమంలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, స్నేహహస్తాల ప్రతినిధులు కరిముల్లా, బండ్ల హనుమంతురావు,హెచ్‌ఎం నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందిస్తున్న నాసా శాస్త్రవేత్త చందు సాంబశివరావు, డాక్టర్ అశోక్

వినాయక చవితికి అంతా సన్నద్ధం



మాచవరం :వినాయకుని విగ్రహం



దాచేపల్లి: వేడుకలకు ముస్తాబు అవుతున్న మండపం

మాచవరం: మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వాడ వాడలా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం వినాయకచవితి రిత్యా ఆయా గ్రామస్తులు విగ్రహాలను ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, మిర్యాలగూడెం, సత్తెనపల్లి, కొండమోడు, తదితర ప్రాంతాల నుంచి విగ్రహాలను కొనుగోలు చేశారు. చవితి పందిళ్లను ఏర్పాటు చేసుకుంటున్నారు.

దాచేపల్లి: తొలి పూజలందుకునే వినాయకుని వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వాడవాడలా చలువ పందిళ్లు ఏర్పాటు చేసి, గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు కమిటీ సభ్యులు పనులు చేపట్టారు. మండలంలోని దాచేపల్లి, నడికూడి, నారాయణపురం, తంగెడ, ముత్యాలంపాడు, పెదగార్లపాడు, కేసానుపల్లి, రామాపురం, శ్రీనగర్, తదితర గ్రామాలలో 100కు పైగా విగ్రాహాలను ఏర్పాట్లు చేస్తున్నారు. కమిటీ సభ్యులు ఇప్పటికే పోలీస్, పంచాయితీరాజ్, రెవెన్యూ, విద్యుత్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నారు. గత ఏడాది కన్నా విగ్రహాల సంఖ్య గణనీయంగా తగ్గింది.

తోపుడు బండ్లపై విక్రయిస్తున్న పూజా సామగ్రి

వినాయక పూజలో ప్రధానంగా ఉపయోగించే 21 రకాల ఆకులు, వెలగపండ్లు, అరటి పూత, మారేడు కాయలు, తామర తూడలు తదితర తోపుడు బండ్ల వారు విక్రయిస్తున్నారు. ఉద్యోగులు, వ్యాపారులు తమ పిల్లలతో మార్కెట్‌కు చేరుకోవడంతో సందడిగా మారింది. మట్టి బొమ్మలకు ప్రాధాన్యత అధికంగా ఇస్తున్నారు. దాచేపల్లి మాజీ సర్పంచ్ తంగెళ్ళ శ్రీనివాసరావు నాలుగువేల బొమ్మలను ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశారు.

కాలుష్య రహిత వినాయక విగ్రహాల పంపిణీ

పిడుగురాళ్లటౌన్: చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పల్నాడు హాస్పిటల్ వద్ద గురువారం కాలుష్య రహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఆ ట్రస్ట్ చైర్మన్ చింతలపూడి శ్రీనివాసరావు పంపిణీ చే శారు. ప్రతి ఏడాదీ మాదిరిగా ఈ ఏడాదీ పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల మండలాల్లోనూ, మోర్జంపాడు లాంటి గ్రామాల్లో 2,500 మట్టి వినాయక ప్రతిమలను అందజేశామని పల్నాడు హాస్పిటల్ డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. శుక్రవారమూ ఆయా ప్రాంతాల్లో వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేయనున్నామని ట్రస్టు చైర్మన్ చింతలపూడి బాబు తెలిపారు.



పిడుగురాళ్లలో మట్టి వినాయక ప్రతిమలు అందజేస్తున్న చింతలపూడి శ్రీనివాసరావు, డాక్టర్ అశోక్

గురజాల అభివృద్ధికి నిధులు



కలెక్టర్ కోన శశిధర్‌తో నియోజకవర్గ అభివృద్ధి నిధులపై చర్చిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్లటౌన్: గురజాల అభివృద్ధికి నిధులు విడుదలయ్యాయి. నిధులపైనా, వివిధ అధికారుల పనితీరుపైనా, పలు అంశాలపైనా గురువారం కలెక్టర్ శశిధర్‌తో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మైనింగ్ శాఖ నుంచి సుమారు రూ.8 కోట్లను అభివృద్ధి పనులకు ఉపయోగించనున్నారని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద గ్యాస్ ఫిల్లింగ్‌కు రూ.5కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు ఆమోదం తెలిపారు. వాటిని ఎక్కడెక్కడ ఉపయోగించాలో నిర్ణయించి నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే యరపతినేనికి కలెక్టర్ శశిధర్ సూచించారు. రెవెన్యూపాలన, ప్రజల సౌకర్యార్థం మాచవరం, దాచేపల్లి మండలాల తహసీల్దార్లను నియమించాలని యరపతినేని కోరారు. గురజాల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కొందరు రెవెన్యూ అధికారుల పనితీరు సరిగా లేదని వివరించారు.

సిమెంట్ పరిశ్రమ భూములపై త్వరలో సమావేశం

పల్నాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి పొంది, ఇంత వరకు ఫ్యాక్టరీలు నిర్మించని వారిపై త్వరలో దాచేపల్లిలో కలెక్టర్ కోన శశిధర్, అన్ని శాఖల అధికారులూ సమావేశం కాబోతున్నట్లు యరపతినేని స్పష్టం చేశారు. సత్రశాల వద్ద నిర్మించిన టైల్‌పాండ్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రితో తేదీ త్వరలో ఖరారు కానున్నదని వెల్లడించారు. గురజాల, దాచేపల్లి, మాచవరం మండలాల్లో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో చివరిభూములకు లిఫ్ట్ ఇరిగేషన్ల ఏర్పాటుకు సర్వే చేయాలని కలెక్టర్‌శశిధర్‌ను కోరారు. మూడు మండలాల్లో 15 వేల ఎకరాల భూములకు లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా సాగునీరు అందితే 30 వేల మంది రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశముందని వివరించారు. బుగ్గవాగు ఆధునీకరణ పనులకు త్వరలో ప్రపంచబ్యాంకు బృంద సభ్యులతో సమావేశం జరగబోతుందని తెలిపారు. దాచేపల్లి ప్రాంతంలోని అటవీభూముల్లో మైనింగ్ ఎంత వరకు ఉందో సర్వే చేసి, నివేదిక అందిన తరువాత అక్కడ పరిశ్రమ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేలా ప్రజా వేదిక నిర్వహించాలని సూచించారు.

పిడుగురాళ్ల బైపాస్ నిర్వాసితులకు పరిహారం

పిడుగురాళ్ల బైపాస్‌రోడ్డుకు భూమిని కోల్పోయిన కొందరు రైతుల పరిహారం ఇంకా కలెక్టర్ వద్ద పెండింగ్‌లో ఉంది. కలెక్టర్, యరపతినేని సమావేశంలో పరిహారం ఎంత ఇచ్చేది స్పష్టమైనట్లు యరపతినేని తెలిపారు. పిడుగురాళ్ల, బ్రాహ్మణపల్లి, బైపాస్ రోడ్డు, పిడుగురాళ్ల పట్టణంలోనూ రహదారుల మరమ్మతులు ఏర్పాటు విషయమై ఆర్‌అండ్‌బీ తోనూ, రాంకీ అధికారులతోనూ త్వరలో సమావేశం నిర్వహించాల్సి ఉందని ఎమ్మెల్యే వివరించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు,సమావేశాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

ఆర్టీసీ కార్గోతో పార్సిల్ సేవలు విస్తృతం

● ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి

గుంటూరు: పార్శిల్, కొరియర్ రవాణాకోసం ఆర్టీసీ అందుబాటులోకి తీసుకొచ్చిన కార్గో సేవలను మరింత విస్తృతం చేయాలని రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. ఎన్టీఆర్ బస్టాండ్‌లోని తిక్కన సమావేశ మందిరంలో శుక్రవారం డిపోమేనేజర్లు, ట్రాఫిక్ ఇన్‌చార్జ్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెలాఖరుతో ఆర్టీసీలో ఏఎన్ఎల్ పార్శిల్ సంస్థ గడువు ముగియటంతో ఇకపై ఆర్టీసీ ఏర్పాటుచేసిన కార్గో సంస్థ ద్వారా సరుకు రవాణా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రీజియన్‌వ్యాప్తంగా కార్గో కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ సిటీతోపాటు బెంగళూరు, చెన్నై, రాయచూర్, బళ్ళారి వంటి ప్రాంతాలకు కూడా 12గంటల నుంచి 14గంటల సమంలో సరుకు రవాణా చేయనున్నట్లు చెప్పారు. కార్గోసేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధి కారులకు సూచించారు. వినాయక చవితి రద్దీకనుగుణంగా సర్వీసులను ఏర్పాటుచేయాలని ఆదేశాలు జారీచేశారు. సమావేశంలో డిప్యూటీ సీటీఎంలు వాణిశ్రీ, వెంకటేశ్వరరావు, కమర్షియల్ ఏటీఎం మధు, షెడ్యూల్ సీఐ పిచ్చయ్య పాల్గొన్నారు.

పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ లావురత్తయ్య

గుంటూరు(విద్య): యువత కొద్దిపాటి జీతాల కోసం సంతృప్తి చెందరాదని, నలుగురికి జీవితాలకు ధీమా కలిగించేస్థాయికి చేరుకోవాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో గురువారం ఎంబీఏ విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవాలంటే లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందు కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగాలు చేసే స్థాయిలో కాకుండా పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉండాలని కోరారు. ఏ రంగంలో, ఏ వ్యాపారంలో రాణించగలమనే విషయాలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి కోనేరు కల్పన, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా వర్షాలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లా వ్యాప్తంగా గురువారం ఉదయం నుంచి చెదురుమదురు జల్లులు పడుతున్నాయి. ఉదయం 8గంటల వరకు స్వల్ప వర్షపాతం నమోదైంది. పొద్దుపోయే వరకు వర్షం పడుతూనే ఉంది. కొన్ని మండలాల్లో భారీగా వర్షాలు పడినట్లు జిల్లా అధికారుల దృష్టికి వచ్చింది. వారంరోజుల నుంచి జిల్లాలో అధిక వర్షాలు పడడం వల్ల పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. కృష్ణా పశ్చిమ డెల్టా తెనాలి డివిజన్‌లో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

ఆరు మండలాల్లో స్వల్ప వర్షపాతం

జిల్లాలో గురువారం ఉదయం 8గంటల వరకు ఆరు మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదైంది. భట్టిప్రోలు, చెరుకుపల్లి మండలాలలో 9.2 మిల్లీమీటర్ల వంతున, వెల్దుర్తిలో 7.6, నగరంలో 3.4, అమృతలూరులో 3.2, నూజెండ్లలో మూడు మిల్లిమీటర్ల వంతున వర్షపాతం నమోదైనట్లు అధికారులు చెప్పారు. నెలాఖరు వరకు జిల్లాలో 152 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 24 తేదీ ఉదయం 8 గంటల వరకు 121.3 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సివుండగా 136.4 మిల్లీమీటర్లు కురిసి 12 శాతం ఎక్కువగా ఉంది. భట్టిప్రోలు, వెల్దుర్తి, నూజెండ్ల, చిలకలూరిపేట, దుగ్గిరాల, దుర్గి, యడ్లపాడు, గుంటూరు, కాకుమాను, కారంపూడి, మాచవరం, ప్రత్తిపాడు, తాడేపల్లి, తుళ్ళూరు, వట్టిచెరుకూరు మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అధికంగా శావల్యాపురంలో 83శాతం వర్షపాతం నమోదైంది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	91.00,99.00,110.00
చికెన్ విత్ స్కిన్	176.00
చికెన్ స్కిన్‌లెస్	186.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	84.00
రిటైల్ లైవ్	99.00
విత్‌స్కిన్	139.00
స్కిన్‌లెస్	163.00

జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 32 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 26 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 33-26, తెనాలి 32-26, మాచర్ల 32-25, బాపట్ల 32-27, నరసరావుపేట 32-26 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్టీఆర్ బస్టాండ్ నుంచి శుక్రవారం రాత్రి బయలుదేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ - గరుడ (ఏసీ)- 36, రాత్రి 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ - అమరావతి (ఏసీ)- 30, రాత్రి 10.15 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 33, రాత్రి 9.45 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 0, రాత్రి 8.30 - గుంటూరు- చెన్నై- సూపర్‌లగ్జరీ - 34 అని ఆర్ఎం తెలిపారు.

సాగర్‌లో 500.10 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం గురువారం నాటికి 500.10 అడుగులు ఉంది. ఇది 115.46 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 529 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నీటిమట్టం 782.40 అడుగులు ఉంది. ఇది 21.29 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 3.73 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో గురువారం 3.73 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువనుంచి 370క్యూసెక్కుల నీరు చేరుతోంది. పులిచింతలవద్ద స్లూయిజ్‌లను మూసివేసి దిగువకృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 4,808 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమ డెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 4808 క్యూసెక్కుల నీటిని గురువారం విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 10.9 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 260 క్యూసెక్కుల నీరు, తూర్పు కాల్వకు 288, పశ్చిమ కాల్వకు 137, నిజాంపట్నం కాల్వకు 323, రేపల్లె కాల్వకు 1089, కొమ్మమూరు కాల్వకు 2440 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

47,581 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, ఆంధ్రజ్యోతి: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి గురువారం 46,330 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం. దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 47,581 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 23,363 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో గురువారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్టంగా రూ. 1,500, గరిష్టంగా రూ. 8,500, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 2,000, రూ. 10,900, తెల్లకాయలు రూ. 600, రూ. 4,500, ఏసీ కామన్ వెరైటీ రూ. 1,800, రూ. 8,300, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,200, రూ. 8,400, ఏసీ తెల్లకాయలు రూ. 1,200, రూ. 3,400 ధర లభించినట్లు తెలిపారు.

733 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల: స్థానిక పసుపుమార్కెట్‌యార్డులో 733 బస్తాల పసుపును గురువారం ఈ-నామ్‌ద్వారా రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్టధర రూ.5200, గరిష్టధర రూ. 6900, మోడల్‌ధర రూ. 6900 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్టధర రూ. 6100, గరిష్టధర రూ. 6800, మోడల్‌ధర రూ. 6720 పలికింది.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో గురువారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ. 1400 నుంచి రూ.1600 . పండుకాయ, సన్న రకం రూ.1000 నుంచి రూ. 1200 ధరలు పలికాయి.

ప్రైవేటు పాఠశాలల రక్షణకు చట్టం తేవాలి

● అపుస్మా, అప్సా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ● ప్రైవేటు పాఠశాలల బంద్ విజయవంతం





గుంటూరులో డీఆర్‌వో నాగబాబుకు వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ నాయకులు, పిడుగురాళ్లలో ఉపాధ్యాయుల ర్యాలీ

గుంటూరు (విద్య): పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ అక్షరాస్యత పెంపుకోసం తమవంతు కృషిచేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై దాడులకు పాల్పడం శోచనీయమని, వారి భద్రత కోసం రక్షణ చట్టం రూపొందించాలని ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. కర్నూలులో ప్రైవేటు స్కూల్ కార్యదర్శిపై దాడికి నిరసనగా గురువారం పాఠశాలలను మూసివేసి బంద్ పాటించారు. పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మార్కెట్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అపుస్మా (ఆంధ్రప్రదేశ్ ఆన్ ఎయిడెడ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్) కార్యదర్శి నాయుడు చక్రనాగ్, ఏపీ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రవీంద్రబాబు తదితరులు మాట్లాడుతూ సమస్యలపై స్పందించడం విద్యార్థి సంఘాల హక్కు అయితే సమస్య పూర్వపరాలు పరిశీలించకుండా దాడులకు తెగబడటం శోచనీయమన్నారు. ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యానికి, తల్లిదండ్రులకు మార్గదర్శకంగా విదార్థి సంఘాలు పనిచేయాలని హితవు పలికారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం డీఆర్‌వో కొసన నాగబాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు తులసి విష్ణుప్రసాద్, సంఘాల నాయకులు కె.శ్రీకాంత్, పీజేఎన్ ధన్, అంకమ్మరావు, ఎండీ మున్ను, కాటూరి వెంకటేశ్వరరావు, సాయిబాబు, ఆనందరెడ్డి. విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో 800 మంది ఉపాధ్యాయులతో ర్యాలీ

పిడుగురాళ్ల టౌన్: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంపై విద్యార్థి సంఘాల ముసుగులో దాడులు చేయడాన్ని ప్రభుత్వం కట్టడి చేయాలని కోరుతూ గురువారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పిడుగురాళ్ల డివిజన్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఇటీవల కర్నూలులో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల రక్షణకు చట్టం తీసుకురావాలని కోరారు. తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబుకు వినతి పత్రం అందజేశారు. ర్యాలీలో ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ నాయకులు జీపీ రెడ్డి, వికాస్ వెంకట్రామయ్య, విజయశ్రీ నాగేశ్వరరావు, భానోదయ శివారెడ్డి, కారంపూడి ఉమామహేశ్వరరావు, జీకే స్కూల్ చెన్నకేశవులు, బాలగంగాధరరెడ్డి, విద్యార్థి సురేష్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, విజ్ఞాన్ సాంబశివరావు, వివేకానంద రామకృష్ణ, కామినేని భాస్కర్, నన్నేసా, సతీష్‌రెడ్డితో పాటు పిడుగురా ళ్ల, కారంపూడి, దాచేపల్లి, మాచవరం మండలాల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాస్కో.. పందెం

(మొదటి పేజీ తరువాయి)

సానుభూతి కూడా కొంత వరకు దోహదపడిందని గెలుపు ఖాయమనే ధీమాలో ఉన్న తెలుగు తమ్ముళ్లు ఏ పందెంకైనా తాము సిద్ధం అంటూ రంగంలోకి దిగుతున్నారు. పోటీ పందెం వేసేవారికోసం డబ్బు మూటలు చేతపట్టి గాలిస్తున్నారు. సర్వే కింగ్, మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ సర్వే ఫలితాల ప్రభావం కూడా బెట్టింగ్‌లపై పడింది. తెలుగుదేశం తరుపున బెట్టింగ్‌లు పెట్టే వారికి మరింత ఊపు వచ్చింది. లగడపాటి సర్వే ప్రభావంతో ఢీలా పడ్డ వైసీపీ శ్రేణులు పందెం విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. టీడీపీ తరుపున పందెం వేసే వారు ఒకరే బరిలోకి దిగుతుండగా, వైసీపీ తరుపున పందెం వేసే వారు నలుగురైదుగురు కలసి వేస్తున్నారు.

జిల్లాలో ఇప్పటికే 100 కోట్లు దాటిన బెట్టింగులు....

ఏ ఎన్నికలప్పుడైనా పందేలు వేయటంలో జిల్లాలోని బెట్టింగ్ రాయుళ్లు రాష్ట్రంలోనే పైచేయిగా ఉంటారు. ఈ ఉపఎన్నికైతే వీరిలో మరింత వేడి పుట్టించింది. రెండు పార్టీలు ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవటంతో రాష్ట్రం అంతటా ఉత్కంఠ రేకెత్తించాయి. పందేల జోరు పెరిగింది. ఇప్పటికే జిల్లా అంతటా కలపి 100 కోట్లకు పైగా బెట్టింగులు జరిగాయని అంచనా. గుంటూరులోనే ఇంచుమించు 25 కోట్లకు పైగా పందాలు జరిగాయని సమాచారం. పౌరుషానికి మారుపేరైన పల్నాడులో కూడా బెట్టింగ్‌లు భారీ ఎత్తున జరుగుతున్నాయి. నరసరావుపేటలో ఈ రెండు రోజుల్లోనే 5 కోట్లకు పైగా పందాలు జరిగినట్లు అంచనా. మెజారిటీపై కాకుండా కేవలం గెలుపుపైనే పందాలు జరిగాయి. లక్షకు లక్షన్నరే కాకుండా రెండు లక్షలు ఇచ్చే విధంగా నరసరావుపేట ప్రాంతంలో బెట్టింగ్‌లు జరగటం విశేషం. గురజాల నియోజకవర్గ పరిధిలో లక్షకు అర లక్ష పందాలు వేస్తున్నారు. ఇప్పటి వరకు గురజాల, పిడుగురాళ్ల ప్రాంతంలో 10 కోట్లకు పైగా పందాలు జరిగాయి. మాచర్ల, రెంటచింతల, వినుకొండ, సత్తెనపల్లి తెనాలి ప్రాంతాలలో కూడా బెట్టింగ్‌లు జోరుగా జరుగుతున్నాయి. కౌంటింగ్‌కు మరో నాలుగు రోజులు ఉండటంతో పందాలు మరింతగా జరిగే అవకాశం ఉంది. అయితే టిడీపీ తరుపున పందెం వేసేవారు వైసీపీ తరుపున పందెం వేసేవాళ్ల కోసం వెతుక్కోవాల్సి వస్తున్నది.

ప్రభుత్వాస్పత్రుల్లో ఆధునిక లేబర్ రూంలు

● మాతృ మరణాల నియంత్రణే లక్ష్యంగా చర్యలు ● కేంద్రం నూతన మార్గదర్శకాలు



ప్రభుత్వాస్పత్రిలో కాన్పుల విభాగం


గుంటూరు (మెడికల్): ప్రభుత్వాస్పత్రుల్లో గర్భిణులకు కాన్పులు నిర్వహించే లేబర్ రూమ్‌లను మరింత ఆధునికీకరించే దిశగా కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. మాతృ మరణాల రేటు (ఎంఎంఆర్) తగ్గించే దిశగా లేబర్ రూమ్‌ల్లో మౌలిక సౌకర్యాలు పెంచాలని, ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తీర్మానించింది. న్యూఢిల్లీలో రెండు రోజుల కిందట వివిధ రాష్ట్రాల వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి సీకే మిశ్రా ప్రభుత్వాస్పత్రుల్లో లేబర్ రూమ్‌ల ఆధునికీకరణకు సంబంధించి నూతన మార్గదర్శకాలను వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యరంగాల్లో కాన్పులు నిర్వహించే లేబర్‌రూమ్‌ల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు ప్రత్యేకమైన మార్గదర్శకాలు లేవు. ఆయా వైద్యులే తమకు అనుగుణంగా లేబర్‌రూమ్‌లను ఏర్పాటుచేసుకొని కాన్పులు నిర్వహిస్తున్నారు. మాతృ మరణాల రేటు తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వాస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరుపై సమీక్ష నిర్వహించింది. ఆయా వైద్యశాలల్లో లోటుపాట్లపై లోతుగా సమీక్ష జరిపి అంతిమంగా ప్రసూతి వైద్యంలో కొన్ని సంస్కరణలు అమలు చేయాలని తీర్మానించింది.

20 శాతం ఎంఎంఆర్ తగ్గింపు

హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులకు సంబంధించి లేబర్ రూమ్‌ను ఆధునికీకరించి ఇంట్రా పార్టమ్ కేర్ (శిశు జనన సమయంలో తల్లి, బిడ్డల సంరక్షణ) మెరుగు పరిస్తే 20 శాతం మాతృ మరణాలు, 15 శాతం శిశు మరణాలు నిరోధించవచ్చని ఆరోగ్య శాఖ ఉన్నతవర్గాలు తెలిపాయి. లేబర్ రూమ్‌ల నిర్మాణాలకు సంబంధించి స్టాండర్డ్ ప్రొటోకాల్‌ను వీరు రూపొందించారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో వీటిని అమలుచేయాలని నిర్ణయించారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలోని ప్రసూతి విభాగం ప్రతినిధులు ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. 1990 నుంచి 2015 మధ్య కాలంలో దేశంలో మాతృ, శిశుమరణాల రేటును బాగా తగ్గించాలని మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్‌లో తీర్మానించారు. 2010-12 మధ్య కాలంలో దేశంలో ప్రతి లక్ష జననాల్లో 178 మంది తల్లులు మృతి చెందగా, 2011-13 మధ్య కాలంలో ఈ సంఖ్య 167కు తగ్గింది. ఇదేరీతిలో ప్రతి వెయ్యి జననాల్లో 45 మంది శిశువులు మృతి చెందుతున్నారు.

నూతన మార్గదర్శకాలు విడుదల

ప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం లేబర్ రూమ్ డిజైన్‌లో మార్పుతోపాటు కాన్పు సమయంలో అందుబాట్లో ఉండాల్సిన వైద్య పరికరాలు, ఫర్నిచర్ వివరాలను కేంద్ర నిర్దేశించింది. సాధారణ కాన్పులకు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులకు వేర్వేరుగా ప్రత్యేక టేబుళ్లు, పక్కనే రేడియంట్, వార్మర్లు, వివిధ రకాల ట్రేలు, ప్రత్యేకమైన కర్టెన్లు, ఇంటీరియర్ డిజైన్‌ను స్పష్టంగా పేర్కొన్నారు. దీంతో పాటు శిశు మరణాల రేటు (ఐఎంఆర్) తగ్గించేందుకు కూడా కొన్ని మార్గదర్శకాలను జారీచేసింది. లేబర్ రూమ్‌కు అనుబంధంగా శిశు వైద్య విభాగంలో భాగంగా కొత్తగా సిక్ న్యూబార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ) వార్డులు ఏర్పాటుచేయాలని యూనిసెఫ్ సూచించింది. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో రూ.69 లక్షల యూనిసెఫ్ నిధులతో ఎస్ఎన్‌సీయూ వార్డును ఏర్పాటుచేసిన విషయం విదితమే. లేబర్ రూమ్‌ల ఆధునికీకరణతో జిల్లాలో మాతృ, శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



జ్ఞాన శిఖరం.. తెలుగు తేజం
అఖండ భరతావనిని కాంక్షించే అవిశ్రాంత యోధుడు
భరతమాత సేవలో తానో సైనికుడు
పదవులకే వన్నెతెచ్చిన ఆదర్శప్రాయుడు
విశ్వవేదికలపై తెలుగువాణిని వినిపించిన ప్రతిభావంతుడు
తెలుగుదనానికి సరికొత్త వెలుగులు దిద్దిన సమర్ధశోధకుడు
ఆంధ్రుల హక్కుల సాధనలో కార్యసాధకుడు
ఆయనో జ్ఞాన శిఖరం.. మన తెలుగు తేజం
భారత ఉపరాష్ట్రపతి
శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు
దేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవి అధిరోహించి
మొట్టమొదటి సారిగా నవ్యాంధ్ర రాజధాని అమరావతికి విచ్చేస్తున్న సందర్భంగా
మరియు ఆంధ్ర ప్యారిస్ తెనాలిలో జరిగే
స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రివర్యులు
కీ. శే. శ్రీ ఆలపాటి వెంకటరామయ్య
శతజయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా
పాల్గొంటున్న శుభ సందర్భంగా ఇదే మా
హృదయపూర్వక స్వాగతం
ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, చైర్మెన్-సంగం డెయిరి, ఎంఎల్ఎ-పొన్నూరు
పాలకవర్గ సభ్యులు మరియు సిబ్బంది
సంగం మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్
సంగం డెయిరి, వడ్లమూడి, గుంటూరు - 522213, ఆంధ్రప్రదేశ్

ఆంధ్రజ్యోతి

చిలకలూరిపేట

16

గుంటూరు । శుక్రవారం 25 ఆగస్టు 2017

చిలకలూరిపేట । యడ్లపాడు । నాదెండ్ల

జీవో నెం.465 విడుదలపై టీఎన్‌సీపీఏ హర్షం

యడ్లపాడు: ఆర్‌ఎంపీ, పీఎంపీలకు గుర్తింపునిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై తెలుగునాడు కమ్యూనిటీ పారామెడిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని శ్రీనివాసరావు హర్షం వ్యక్తంచేశారు. గురువారం యడ్లపాడులో అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపీలకు గుర్తింపుతో పాటు, శిక్షణ ఇచ్చేందుకు జీవో విడుదల చేయించిన సీఎం చంద్రబాబుకు, వైద్యఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌కు, జీవో విడుదలకు కృషిచేసిన టీఎన్‌సీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీఎల్ వెంకట్రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జి.మురళీకృష్ణ, ఆర్‌ఎంపీలు నరసింహం, భాషా, శ్రీను, రమేష్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులకు మట్టి గణపతిని అందజేస్తున్న గాంధీ క్లబ్ నిర్వాహకులు






వివిధ రూపాల్లో పూజలు అందుకునేందుకు కొలువుదీరిన గణపతి

చవితికి ముస్తాబు



పత్రి, పూజా సామాగ్రి అమ్మకాల సందడి



ప్రగతి స్కూలులో మట్టి వినాయక ప్రతిమలు తయారు చేస్తున్న విద్యార్థులు

చిలకలూరిపేట అర్బన్: శుక్రవారం వినాయకచవితిని పురస్కరించుకుని పట్టణంలోని పలు ప్రధాన వీధులలో ప్రత్యేకంగా పందిళ్లను ముస్తాబు చేశారు. చలివేంద్రం బజారు, షరాబు బజారు, పొట్టి శ్రీరాములు వీధిలోని బాలాజి పందిరి, తవ్వా బాపనయ్య వీధిలో అప్పయ్యగారి కొట్ల వద్ద, కోమలావిలాస్ సెంటర్, సుబ్బయ్యతోటలో దర్గావద్ద, గుండబోలు రామచంద్రరావు ఆసుపత్రి వద్ద, గడియారస్తంభం సెంటర్, గ్రంథాలయం వీధి, పండరీపురంలలో పందిళ్లను సిద్ధం చేశారు. చౌదరియూత్, క్రేజీగైస్, వాండెట్ గైస్, బ్యాడ్ బాయిస్ తదితర సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన విగ్రహాలను పందిళ్లలో నెలకొల్పారు. చలివేంద్ర బజారు, షరాబు బజారు, గాంధీపేటలలోని పందిళ్లలో నెలకొల్పేందుకై సుమారు 14 అడుగులకు పైగా ఎత్తు ఉన్న వినాయకుని విగ్రహాలను హైదరాబాదులో కొనుగోలు చేసి తీసుకువచ్చారు. క్రేజీ గైస్ ఆధ్వర్యంలో రూ.1.5లక్షల వ్యయంతో పర్యావరణ మట్టి గణపతిని, గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రై ఫ్రూట్స్ గణపతిని ఏర్పాటు చేస్తున్నారు. పందిళ్లలో నెలకొల్పిన వినాయక విగ్రహాలకు, పందిళ్లకు పోటాపోటీగా అలంకరణలు చేసే పనిలో నిర్వాహకులు నిమగ్నమై ఉన్నారు. మొత్తం మూడు రోజుల పాటు పందిళ్ల వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కాగా పట్టణంలోని పలు చిన్న వీధులలో, అపార్ట్‌మెంట్లలో కూడా వినాయకచవితిని భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. గురువారం వినాయకుని విగ్రహాలు, పత్రి, కాయలు, పూలు కొనుగోళ్లు ఊపందుకున్నాయి. మార్కెట్ సెంటర్, మెయిన్‌రోడ్డు కొనుగోలుదారులతో కిటకిటలాడింది.

మట్టి గణపతిలపై అవగాహన

పట్టణంలోని వాసవి హోమ్స్‌లో గురువారం గాంధీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. క్లబ్ చైర్మన్ ఘంటసాల బంగారుబాబు, కార్యదర్శి కెవిబి రామకృష్ణ ఈ కార్యక్రమంలో 500 విగ్రహాలను విద్యార్థులకు అందించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజకు ఉపయోగించాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చిలకా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఓం కృష్ణ ప్రణిత ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు. పట్టణంలోని సూదావారిపాలెంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇన్‌ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధి సుద్దాల మస్తాన్‌నాయుడు, ఇమ్మడిశెట్టి వెంకటేష్, అనంతకుమార్, వెంకట్రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. శౌర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాటిపర్తి శ్రీనివాసరెడ్డి పట్టణంలోని పోలిరెడ్డిపాలెంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రగతి స్కూలులో విద్యార్థులు మట్టి గణపతులను స్వయంగా తయారు చేసి పంచిపెట్టారు. ఈదర పూర్ణచంద్రరావు తదితరులు పర్యావరణ గణపతి ఆవశ్యకతను విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. స్థానిక వికాస్ విద్యాసంస్థలలో చవితి వేడుకలను నిర్వహించారు. డైరెక్టర్‌లు దండా పవన్, ఎన్‌వి స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోడరన్ స్టెల్లార్‌లో..

స్థానిక మోడరన్ స్టెల్లార్‌లో గురువారం పర్యావరణ హిత వినాయక విగ్రహాలను తయారుచేసి విద్యార్థులు పూజలు నిర్వహించారు. గోధుమ, బియ్యపు పిండి, కూరగాయలు, పసుపు, ఆకులు, దారాలు, పేపరుతో వివిధ రకాల వస్తువులతో విగ్రహాలు విద్యార్థులు తయారు చే సి పోట్లీ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్కూలు డైరెక్టర్ చేబ్రోలు మహేష్, డైరెక్టర్ చేబ్రోలు మస్తాన్‌రావు, సుజాత, ప్రిన్సిపల్ ఫణి కుమార్ పాల్గొన్నారు.

నాదెండ్ల మండలంలో చవితి సందడి

నాదెండ్ల: మండలంలోని పలు గ్రామాలలో వినాయక చవితి సందడి నెలకొంది. 2 నుంచి 5 విగ్రహాల వరకు గ్రామాలలో ఏర్పాటు చేస్తున్నారు. వేలాది రూపాయలు వ్యయం చేసి చిలకలూరిపేట, గణపవరం, నరసరావుపేట తదితర ప్రాంతాల నుంచి విగ్రహాలను కొనుగోలు చేసి గ్రామాలకు తరలించారు. ఆయా గ్రామాలలోని ప్రధాన వీధులలో పందిళ్లను ఏర్పాటు చేసి విద్యుదీకరణ చేశారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

చిలకలూరిపేట

మున్సిపల్ చైర్‌పర్సన్	9849907279
మున్సిపల్ కమిషనర్	9849907278
మున్సిపల్ డీఈ	9849906585
ప్రభుత్వ ఆసుపత్రి	08647-254433
మార్కెట్‌యార్డు చైర్మన్	9240412306
తహసీల్దార్	9849904025
అర్బన్ సీఐ	9440796227
మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్	9441952885
రూరల్ సీఐ	9440796268
ఆర్టీసీ డీఎం	9959225427

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.45, వంకాయ- రూ.30, బెండకాయలు- రూ.26, పచ్చిమిర్చి- రూ.28, కాకరకాయలు - రూ.38, బీరకాయలు - రూ.20, దొండకాయలు - రూ.26, గోరుచిక్కుళ్లు -రూ.26, పెద్దచిక్కుళ్లు -రూ.48, దోసకాయలు -రూ.22, పొట్లకాయ- 1రూ.22, సొరకాయ -1రూ. 10, మునగకాయ- 1రూ.5, అరటి- 1రూ.10, బంగాళదుంప- రూ.18, క్యారెట్- రూ.56, క్యాబేజి- రూ.24, క్యాలీఫ్లవర్- రూ.34, బీట్‌రూట్- రూ.40, చేమదుంప -రూ.40, ఉల్లిపాయలు - రూ.30

సాంకేతికత వినియోగంతో మెరుగైన పురపాలన

నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, అందరికీ ఇళ్లపై ప్రభుత్వం ప్రత్యే శ్రద్ధ

అమృత్ పథకంతో తీరనున్న దశాబ్దాల తాగునీటి సమస్య

పట్టణంలో మున్సిపల్ ఆర్డీ పర్యటన

చిలకలూరిపేట టౌన్: పురపాలక సంఘాలలో సాంకేతికత వినియోగంతో మెరుగైన పురపాలన సాధ్యమవుతున్నదని గుంటూరు రీజియన్ మున్సిపల్ ఆర్డీ జి శ్రీనివాసరావు అన్నారు. గురువారం చిలకలూరిపేట వచ్చిన ఆర్డీ పట్టణంలో పర్యటించారు. ముందుగా పండరీపురంలోని బిఆర్‌ఐజి పాఠశాలకు వెళ్లిన ఆర్డీ విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. బట్టీ విధానంలో కాకుండా విద్యార్థులు సబ్జెక్టులలో నైపుణ్యత సాధించేలా బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మున్సిపాలిటీ స్కూళ్లలో అమలు చేస్తున్న ఆంగ్ల మాధ్యమం, కెరీర్ ఫౌండేషన్ కోర్సుల వలన పేద విద్యార్థుల ఉన్నతికి దోహదపడుతుందన్నారు. విద్యార్థుల నూరుశాతం హాజరు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. అన్ని మున్సిపల్ పాఠశాలల్లో తప్పనిసరిగా మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించాలని కమిషనర్ నామా కనకారావుకు సూచించారు. అనంతరం సుగాలి కాలనీలోని అంగన్‌వాడీ ప్రీ స్కూలుకు వెళ్లారు. మొత్తం 60మంది విద్యార్థులకు గాను 24మంది విద్యార్థుల హాజరు ఉండటంపై అంగన్‌వాడీ టీచర్లను ప్రశ్నించారు. విద్యార్థులకు జ్వరాల కారణంగా రావడంలేదని వారు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా సీడీపీవో సులోచనతో ఫోన్‌లో మాట్లాడారు. అంగన్‌వాడీ ప్రీ స్కూళ్లలో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఉండే నేపథ్యంలో వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు స్కూలు నుంచి బయటకు వెళ్లనీయకుండా చూడాలన్నారు. అనంతరం మంచినీటి చెరువు రహదారిలోని 52 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న 4,512 గృహనిర్మాణాల ఏర్పాట్లు పరిశీలించారు. గృహ నిర్మాణాల మ్యాపులను పరిశీలించారు. మరో 500 మంది ఇంకా డీడీలు చెల్లించాల్సి ఉన్న నేపథ్యంలో త్వరితగతిన ఆ ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 18 నెలల కాలంలో గృహనిర్మాణాలను పూర్తిచేసి లబ్దిదారులకు అందచేయాలని గృహనిర్మాణాల కాంట్రాక్టు దక్కించుకున్న షాపూర్‌జి పల్లోంజి సంస్థ ప్రతినిధులకు సూచించారు. మూడు విభాగాలలోని ఇళ్లకు సంబంధించి నమూనా వీడియోలను లబ్దిదారులందరికీ చేరేలా చూడాలన్నారు. ఆ తర్వాత మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో పన్నుల వసూళ్లు, పురసేవా యాప్, సాంకేతిక విధానం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అమృత్ పథకం పనులు పూర్తయితే పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తదని పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో కార్పోరేట్ తరహా వైద్యం ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో అమలు చేస్తున్న సాంకేతికతో అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు కనబడుతున్నాయన్నారు.



మ్యాప్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ ఆర్డీ శ్రీనివాసరావు

సినిమా గైడ్

కృష్ణమహల్	నిన్నుకోరి
విజయభాస్కర్	నేనేరాజు నేనే మంత్రి
కేఆర్ మినీ	గౌతమ్‌నంద
భాస్కర్	వివేకం
మంగాడీలక్స్	జయ జానకీ నాయక
శ్రీనివాసా	కాటమరాయుడు
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	ఇదేం దెయ్యం
రామకృష్ణ	జయ జానకీ నాయక
కళామందిర్	బాహుబలి 2
వెంకటేశ్వర	దువ్వాడజగన్నాథం
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	ఆనందోబ్రహ్మ
యడ్లపాడులో..	
జయలక్ష్మి మూవీల్యాండ్	వివేకం

వాహనం ఢీకొని కార్మికుడికి తీవ్రగాయాలు

తిమ్మాపురం(యడ్లపాడు): తిమ్మాపురం వద్ద హైవేపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ముఠా కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల మేరకు తిమ్మాపురం పంచాయతీ పరిధిలోని తిరుమల ఆయిల్‌మిల్లులో పనిచేస్తున్న కుమ్మరి నాని చిలకలూరిపేట వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రాత్రి 11గంటల సమయంలో ఆటో దిగి మిల్లులోకి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా అదే సమయంలో గుంటూరు వైపు వెళ్లే వాహనం ఢీకొట్టడంతో నాని తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన నానిని జీజీహెచ్‌కు తరలించారు. వాహనాన్ని గుర్తించేందుకు టోల్‌ప్లాజాలకు సమాచారం అందిచినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.



రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ రామాంజనేయులు

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

వంకాయలపాడు(యడ్లపాడు): రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రాగి రామాంజనేయులు పేర్కొన్నారు. గురువారం వంకాయలపాడు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సేవలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, భూ సంబంధ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భూ విస్తీర్ణానికి సంబంధించి రికార్డుల్లో ఉన్న తేడాలు సవరించుకునేందుకు, భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం రైతుల నుంచి 7 దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్వేయర్ వెంకటేశ్వరరావు, వీఆర్వో శర్మ, రైతులు పాల్గొన్నారు.

నాదెండ్లలో రైతు సేవలో రెవెన్యూశాఖ

నాదెండ్ల : నాదెండ్లలో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మేడూరి శిరీష రైతుల భూ సమస్యలపై 11 అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చుక్కల భూముల సమస్యలు ఉన్నవారు, ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉన్నవారు దరఖాస్తులు చేసుకుంటే వాటిని క్రమబద్ధీకరిస్తామన్నారు. ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. సమావేశంలో వీఆర్వో వి.కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.



నాదెండ్లలో అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దార్ శిరీష

డయల్ యువర్ చైర్‌పర్సన్‌కు 12 ఫిర్యాదులు

చిలకలూరిపేట టౌన్ : మున్సిపల్ కార్యాలయంలోని చైర్‌పర్సన్ చాంబర్‌లో గురువారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమానికి 12 ఫిర్యాదులు వచ్చాయి. పలు ప్రాంతాల్లోని ప్రజలు తమ సమస్యలను ఫోన్‌లో చైర్‌పర్సన్‌కు వివరించారు. యల్లయ్య హోటల్ వీధిలో పైపుల నుంచి రెండు నెలలుగా తాగునీరు వృథా అవుతోందని ఆర్.శేషుకుమార్ ఫిర్యాదు చేశారు. మేదర బజారులో రహదారి పక్కన ఆక్రమణలు, డ్రైనేజి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని కె.శ్రీనివాసరావు, గుండయ్యతోట 2వ లైనులో సీసీ కాల్వలు కట్టించాలని కేవీ మంగారావు, పండరీపురం 5వ లైనులో కుంగిపోయిన కల్వర్టును పునర్నిర్మించాలని టి.వెంకటరాయలులు ఫిర్యాదు చేశారు. మద్దినగర్ 3వ లైనులో పందులు, కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నదని ఖాజావలి, గాంధీపేట గట్టు రంగారావు ఆస్పత్రి ఏరియాలో అర్ధరాత్రి సమయంలో తాగునీటిని విడుదల చేస్తున్నారని, సమయం మార్చాలని అంబటి శ్రీమన్‌లు కోరారు. బావనారుషినగర్ చర్చి ఎదురు సీసీ కాల్వలు కట్టాలని శ్రీను నాయక్, నెహ్రూనగర్ సమీపంలోని షాదీఖానా వద్ద మహిళలు బహిరంగ మల, మూత్ర విసర్జన చేస్తున్నారని తిరుపతయ్య ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ పార్కు ఎదురు రోడ్డుకు ఇరు వైపులా సీసీ రోడ్డు కట్టించాలని పరిశుద్ధరావు, బ్రహ్మంగారి గుడివీధిలో పాతపడిన ఇల్లు కూలిపోయేలా ఉందని తొలగించాలని సుధీర్, గుర్రాల చావిడి రేష్మా కిరాణా వద్ద కల్వర్టు కట్టాలని షేక్ రవూఫ్, ఆస్తిపన్ను పేరు మార్చాలని ఎం.సుబ్బారెడ్డి కోరారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని చైర్‌పర్సన్ అధికారులను కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మద్ది వెంకట అప్పారావు, కమిషనర్ నామా కనకారావు, డీఈ శ్రీనివాసరెడ్డి, ఆర్వో ఫణికుమార్, ఏఈ లు శ్రీనివాసరావు, రహీమ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎ. రామచంద్రరావు, రమణారావు, టీడీపీ నాయకుడు తోట గాంధి పాల్గొన్నారు.



డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్ చెంచుకుమారి, అధికారులు



ఓగేరువాగుపై బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ ర్యాలీ చేస్తున్న లోక్‌సత్తా నాయకులు

ఓగేరువాగుపై బ్రిడ్జిని నిర్మించాలి

చిలకలూరిపేట అర్బన్: పట్టణంలోని గడియారస్తంభం నుంచి బ్రహ్మంగారి గుడి మీదుగా ఓగేరువాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరిగతిన చేపట్టాలని లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బొందిలిపాలెం, గడియారస్తంభం సెంటర్ ప్రాంతవాసులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి వెలగపూడి సచివాలయంలో ఉన్న రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసేందుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా భానుప్రసాద్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు రూ.10కోట్ల 6లక్షలతో ప్రతిపాదనలు పూర్తిచేసి పంపించారన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీని కలసి సమస్యను విన్నవించి త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం లభించేలా కృషి చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మురికిపూడి ప్రసాద్, కందా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలు మహాసభను జయప్రదం చేయాలి

చిలకలూరిపేట అర్బన్: పట్టణంలోని చిన్నసాలుబుడే షాదీఖానాలో ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న నియోజకవర్గ నవరత్నాల మహాసభను జయప్రదం చేయాలని వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఏవీఎం సుభాని కోరారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు, నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరుబాట పట్టేందుకు చర్చిస్తామన్నారు. అన్ని బూత్ కమిటీల సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. సమావేశంలో నాయకులు చాపలమడుగు గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సాతులూరు కోటి, దరియావలి తదితరులు పాల్గొన్నారు.

డివైడర్, లైటింగ్ పనులు పూర్తిచేయాలి

చిరుమామిళ్ల (నాదెండ్ల): త్వరితగతిన డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తిచేయాలని గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి సూచించారు. సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్న డివైడర్, సిమెంటు రోడ్డు, సెంట్రల్ లైటింగ్ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా నిర్మించిన మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా చిరుమామిళ్లను తీర్చిదిద్దాలన్నారు. ఆయన వెంట బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్ రామిరెడ్డి



'ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలపై దాడులు గర్హనీయం'

చిలకలూరిపేట అర్బన్: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై దాడులు గర్హనీయమని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ చిలకలూరిపేట శాఖ సభ్యులు పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై దాడులను నిరిసిస్తూ గురువారం పట్టణంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ చిన్నవెంకయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యుడు ఈదర గిరీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్స్ చేయరాని ఘోరాన్ని చేసినట్లుగా దోషులుగా నిలబెట్టేందుకు నిత్యం ప్రయత్నం జరుగుతోందన్నారు. స్కూలు ఆస్తులను ధ్వంసం చేయడం, ఉపాధ్యాయులను బెదిరించడం వంటి చర్యలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఆకస్మికంగా బంద్‌కు పిలుపునివ్వడం వంటివి చేయడం తమకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రభుత్వ చట్టం ద్వారా తమకు రక్షణ కల్పించాలని కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎం.శ్రీనివాసరావు, శ్రీనివాస్, ఎన్‌వి స్వామి, సూదా రమేష్‌బాబు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు

యడ్లపాడులో...

యడ్లపాడు: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంపై దాడులు జరపడం అమానుషమని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ మండల అధ్యక్షుడు బి.పేరిరెడ్డి పేర్కొన్నారు. కర్నూలులోని ప్రైవేటు పాఠశాలపై దాడులను నిరసిస్తూ తహసీల్దార్ రాగి రామాంజనేయులుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పేరిరెడ్డి మాట్లాడుతూ తక్కువ ఫీజులతో పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను ప్రైవేటు పాఠశాలలు అందిస్తున్నాయన్నారు. వేలాదిమందికి ఉపాధి కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నాయన్నారు. అటువంటి ప్రైవేటు పాఠశాలలపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై దాడులకు పాల్పడేవారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, కోశాధికారి సామ్రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయకచవితి శుభాకాంక్షలు



పెదకూరపాడు : పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. విఘ్నేశ్వరుని దీవెనలతో తలపెట్టిన పనులు నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

గణేష్ ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు





క్రోసూరులో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎస్ఐ సురేష్, అమ్మకానికి సిద్ధంగా ఉన్న గణనాథులు

క్రోసూరు : వినాయకచవితి ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. క్రోసూరు మండల వ్యాప్తంగా 18 గ్రామాల్లో సుమారు 100 నుంచి 150 విగ్రహాల వరకు ఏర్పాటు చేస్తున్నట్లు అంచనా. మండల కేంద్రం క్రోసూరులోని వేణుగోపాలస్వామి దేవాలయం, ఆంజనేయస్వామి దేవాలయం, ఎన్టీఆర్ విగ్రహం, నాలుగు రోడ్ల సెంటర్, విద్యానగర్, సాయిబాబా మందిరాల వద్ద భారీ వినాయక విగ్రహాలను ఉత్సవాల కోసం ఏర్పాటు చేస్తున్నారు. అనంతవరం, దొడ్లేరు, బయ్యవరం, 88 తాళ్ళూరు, అందుకూరు గ్రామాల్లో కూడా గణేష్ ఉత్సవాల నిర్వహణకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒకవైపు మట్టి గణపతులను పూజించాలని అధికారులు, పర్యావరణ వేత్తలు, స్వచ్ఛంద సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన భారీ విగ్రహాల వైపే జనం మొగ్గుచూపుతున్నారు. క్రోసూరు పోలీసుస్టేషన్‌లో మట్టి వినాయక ప్రతిమలను ఎస్ఐ పి సురేష్ ప్రజలకు పంపిణీ చేశారు.

పెదకూరపాడులో..

పెదకూరపాడు : మండలంలో వినాయకచవితి సందడి మొదలైంది. గురువారం సాయంత్రానికే పెద్ద సంఖ్యలో వినాయకుడి విగ్రహాలను ఆయా గ్రామాలకు యువకులు, ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటుచేసిన పందిళ్లలో ఉత్సాహంగా తరలించారు. వినాయకచవితికి ఉపయోగించే పండ్లు, అరటి పిలకలు, గొడుగు, పత్రి మొదలైనవి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట : వినాయకచవితి వేడుకలకు మండల ప్రజలు సిద్ధమయ్యారు. శుక్రవారం జరిగే వినాయకచవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు భక్తులు ఏర్పాట్లు చేశారు. అచ్చంపేటతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. అచ్చంపేటలోని పోస్టాఫీస్ సెంటర్‌లో గడ్డం ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో 9వ గణపతి నవరాత్రి మహోత్సవాలు అచ్చంపేరంటాళ్ళమ్మవారి ఆలయంలో జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వైసీపీ విజయానికి కార్యకర్తలు కృషిచేయాలి

పెదకూరపాడు : భవిష్యత్తులో విజయం దిశగా ముందుకు వెళ్లేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కావటి మనోహర్ నాయుడు అన్నారు. పెదకూరపాడులోని షాదిఖానాలో గురువారం రాత్రి నవ్యాంధ్రకు నవరత్నాలు సభలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ బెల్లకొండ మీరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కావటి మాట్లాడుతూ వైసీపీ జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాల్లాంటి తొమ్మిది పథకాలను ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత బూత్‌కమిటీలపై ఉందన్నారు. మైనేని నరేంద్ర, ఖాసిం షరీఫ్, షేక్ బాషా, నాగేశ్వరరావు, సాంబిరెడ్డి, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్నబీమాతో బాధిత కుటుంబాలకు రక్ష

పెదకూరపాడు : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన చంద్రన్నబీమా బాధిత కుటుంబాలకు రక్ష అని బీమామిత్ర వేమవరపు సుమలత అన్నారు. మండలంలోని పొడపాడులో కాసరబాద శివపార్వతి మృతిచెందటంతో ఆమె తల్లి పద్మకు 5 వేల రూపాయల నగదును గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకే ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందన్నారు. నామమాత్రపు నగదు రూ.10 వేలతో కుటుంబానికి చంద్రన్నబీమా పథకాన్ని ప్రభుత్వం వర్తింపజేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నేతలు సర్పంచి మస్తాన్‌వలి, టీడీపీ కార్యదర్శి కె.సాంబయ్య, సురేష్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా లబ్ధిదారులు సాధారణంగా మృతి చెందితే రూ.30 వేలు, ప్రమాదంలో మృతి చెందితే రూ. 5 లక్షలను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.



పొడపాడులో చంద్రన్నబీమాను పంపిణీ చేస్తున్న బీమామిత్ర సుమలత

పేదలకు అందుబాటులో ఇసుక ధరలు

● వందలాదిమంది కార్మికులకు జీవనభృతి ● వైసీపీ నాయకుల వ్యాఖ్యలు అర్థంపర్థం లేనివి

అచ్చంపేట : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులకు కళ్లు మూసుకుపోతున్నాయని, వందలాది ఇసుక కార్మికుల పొట్ట కొట్టాలని వారు చూస్తున్నారని తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ దేశంలోనే అతి తక్కువ ధరకు ఇసుక అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. వైసీపీ నాయకులు ప్రజల్లో అపోహలు సృష్టిస్తూ కావాలనే ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో పచ్చగా ఉన్న గ్రామాల్లో కావటి మనోహర్‌నాయుడు అలజడులు సృష్టించాలని ప్రయత్నాలు చేస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి పిల్ల కాంగ్రెస్‌గా మారిన వైసీపీ నాయకులు అక్రమ ఇసుక దందాలు చేశారని విమర్శించారు. ఇసుక ధరలు దిగివచ్చి అతి తక్కువకే అందుతుంటే ధర్నాలు, రాస్తారోకోలు చేయడం అర్థంలేని పని అని విమర్శించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరావు, క్రోసూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడు పొన్నెకంటి రామారావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశంపార్టీ నాయకులు

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం	
తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623
క్రోసూరు మండలం	
ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336
అచ్చంపేట మండలం	
తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482

అచ్చంపేటలో భారీ వర్షం



అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మురుగు కాల్వలన్నీ పొంగి ప్రవహించాయి. దీంతో జనజీవనం స్తంభించింది. వాగొడ్డు సెంటర్‌లో వాగు భారీగా ప్రవహించింది. సినిమాహాల్ సెంటర్‌లో ఎగువ నుంచి వచ్చిన వరదనీరు రోడ్డుపై నిలిచింది. రాజీవ్ నగర్‌లో మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగాలేకపోవటంతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు పరిహారం



అగ్నిప్రమాద బాధితులకు పరిహారాన్ని అందజేస్తున్న ఎంపీపీ వల్లాల సుభాషిణి

క్రోసూరు : మండలంలోని నాగవరంలో మూడు నెలల క్రితం జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు గురువారం ఎంపీపీ వల్లాల సుభాషిణి పరిహారాన్ని అందజేశారు. రెవెన్యూశాఖ వారు మంజూరు చేసిన పరిహారాన్ని ఆమె బాధితులకు అందించారు. మూడు నెలల క్రితం నాగవరంలో అగ్ని ప్రమాదం జరిగి ఆరు గృహాలు దగ్ధమయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీపీ సుభాషిణి మాట్లాడుతూ ప్రమాద బాధితులకు త్వరలో గృహాలు కూడా మంజూరు కానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులతో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

శిశు సంక్షేమశాఖ అదనపు కమిషనర్‌కు వినతి



సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమశాఖ అదనపు కమిషనర్‌కు గురువారం తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ జిల్లా కన్వీనర్ కొల్లి లక్ష్మీనర్సమ్మ, యూనియన్ ప్రతినిధు లు వినతిపత్రం అందించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్స్ కోసం ఇచ్చిన నోటిఫికేషన్‌లో వయోపరిమితిని తీసివేయాలని, సీనియర్లకు అవకాశాలు కల్పించాలని వినతిపత్రంలో కోరారు.

- పెదకూరపాడు

సులభతరంగా రెవెన్యూ సేవలు

పెదకూరపాడు : ప్రజలకు రెవెన్యూ సేవలను వేగంగా అందించటంతో పాటు సులభతరం చేయటానికే ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని తహసీల్దార్ ఎస్వీ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బలుసుపాడులో గురువారం రైతుసేవలో రెవెన్యూ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి అడంగళ్‌లో చేర్పులు, మార్పులు, పట్టాదారుపాసు పుస్తకాల మంజూరు, వెబ్‌ల్యాండ్‌లో సర్వే నెంబర్ల నమోదు తదితర అర్జీలను ప్రజల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు, ఆర్ఐ సిద్ధయ్య తదితరులు ఉన్నారు.

రఫీని ఆదర్శంగా తీసుకోవాలి

పెదకూరపాడు : ఉపాధ్యాయులు షేక్ మహ్మద్ రఫీని ఆదర్శంగా తీసుకోవాలని తమ్మవరం సర్పంచి షేక్ ఫాతిమూన్ అన్నారు. మండలంలోని తమ్మవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న షేక్ మహ్మద్ రఫీని గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ తోట లక్ష్మీ, వెంకట నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


రఫీని సన్మానిస్తున్న సర్పంచి ఫాతిమూన్ తదితరులు


బలుసుపాడు, లింగాపురం మధ్య చప్టాపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

భారీ వర్షం .. రోడ్లపై ప్రవహిస్తున్న నీరు

పెదకూరపాడు : గురువారం మధ్యాహ్నం నుంచి మండలంలో కురుస్తున్న భారీ వర్షానికి రోడ్లపై వర్షపునీరు ప్రవహించటంతో ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని బలుసుపాడు, లింగాపురం గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ చప్టాపై వర్షపు నీరు, అమరావతి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డుపై వర్షపునీరు ప్రవహించటంతో వాహనదారులు అవస్థలు ఎదుర్కొన్నారు. భారీవర్షాలు కురిసిన ప్రతీసారి లోలెవల్ చప్టాలపై వర్షపునీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో తరచూ ఇబ్బందులు పడాల్సివస్తోందని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఈ చప్టాలకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది.

ప్రైవేటు విద్యాసంస్థల రక్షణకు చట్టాన్ని రూపొందించాలి


నాలుగురోడ్ల సెంటర్‌లో జరిగిన ప్రైవేటు విద్యాసంస్థల మానవహారం

క్రోసూరు : రాష్ట్రంలో ప్రైవేటు విద్యా సంస్థల వారి ఆస్తుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని క్రోసూరు, అచ్చంపేట మండలాలకు చెందిన ప్రైవేటు విద్యాసంస్థల సంఘం నాయకులు టి.జయనేంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రెండు మండలాల్లోను రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రైవేటు విద్యా సంస్థలను మూసివేశారు. రెండు మండలాలకు చెందిన పాఠశాలల యాజమాన్యాలు, టీచర్లతో క్రోసూరులోని నాలుగురోడ్ల సెంటర్‌లో మానవహారాన్ని నిర్వహించారు. ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల సంఘం నాయకులు మాట్లాడుతూ కర్నూలులో కుటుంబ కారణాలతో విద్యార్థులు మరణిస్తే విద్యాసంస్థపై దాడిచేయటం, సంఘాల ముసుగులో అమానుషంగా ప్రవర్తించటం శోచనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలపై ఇటీవల కాలంలో దాడులు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కలుగుజేసుకొని ప్రైవేటు విద్యాసంస్థలను రక్షించాలని యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎంపీఈలకు శిక్షణ కార్యక్రమం

క్రోసూరు: క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో గురువారం వ్యవసాయ సబ్-డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన బహుళ ప్రయోజన విస్తరణాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీఏ కె అమలకుమారి మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా జింక్, జిప్సం, బొరాన్ లోపం ఉన్న రైతులను గుర్తించి 100 శాతం రాయితీపై జింక్‌సల్ఫేట్ పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 21 టన్నుల జింకు, 43 టన్నుల జిప్సం పంపిణీ జరిగిందని, 1663 మంది రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు అందజేయటం జరిగిందని తెలిపారు. పత్తికి ప్రత్యామ్నాయంగా కందిపంట వేసే రైతులకు 75 శాతం సబ్సిడీపై విత్తనాలు అందజేయటం జరిగిందన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పత్తి పంటలో నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపి ఎకరానికి 50 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ వేయాలన్నారు. పోషకలోపం లేకుండా ఎకరాకు ఒక కిలో చొప్పున మెగ్నీషియం సల్ఫేట్, 2 కిలోల చొప్పున మల్టికె, రెండు రోజుల వ్యవధిలో రెండు, మూడుసార్లు పిచికారి చేయాలన్నారు. బీటీ పత్తిలో గులాబిరంగు పురుగు రాకుండా యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ, రాజుపాలెం మండలాలకు చెందిన ఎంపీఈఓలకు ఈ సందర్భంగా వ్యవసాయ పరిజ్ఞానానికి సంబంధించిన మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాపకుమారి, పి సురేష్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీఈలకు మెటీరియల్ అందజేస్తున్న ఏడీఏ అమలకుమారి

నత్తనడకన అంగన్‌వాడీ భవనాల నిర్మాణం

మండలంలో 28 కేంద్రాలకు అద్దె భవనాలు

26 కేంద్రాలు వివిధ దశల్లో నిర్మాణాలు

15 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు


చిగురుపాడు ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

అచ్చంపేట : మండలంలో 69 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 3,424 మంది బాలబాలికలు ఉన్నారు. 15 కేంద్రాలకు సొంత భవనాలు ఉండగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 13 నూతన భవనాలు మంజూరయ్యాయి. వీటిలో కోనూరు 3, నీలేశ్వరిపాలెం, గింజుపల్లి గ్రామాల్లో వివిధ దశల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఓర్వకల్లు, కొండూరు, చింతపల్లి, పుట్లగూడెం గ్రామాల్లో మంజూరైనప్పటికీ నిర్మాణాలు మొదలు పెట్టలేదు. మిట్టపాలెం, తాళ్లచెరువు గ్రామాల్లో స్థల సమస్య వల్ల మంజూరైనప్పటికీ ఆగిపోయాయి. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ద్వారా 13 బిల్డింగ్‌లు మంజూరయ్యాయి. రుద్రవరంలో 1, 2, తాడువాయి పంచాయతీ పరిధిలోని చంద్రతండాలో, గ్రంథ సిరిలో 3, 4, పెదపాలెంలో 3, 4, చెరుకుంపాలెంలో 1, 2, అచ్చంపేటలో 3, 4, వేల్పూరులో 2, 5 కేంద్రాలు వివిధ నిర్మాణాల తర్వాత ఆగిపోయాయి. ఒక్కో కేంద్రానికి బిల్డింగ్ నిర్మించేందుకు 7 లక్షల 50 వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. వీటి నిర్మాణాలకు నిధులు చాలకపోవటంతో చివరి దశలో నిలిచిపోయాయి. కస్తల గ్రామంలో మాత్రం 7 లక్షల 50 వేల రూపాయలకు అదనంగా కాంట్రాక్టర్ తన సొంత నిధులు వేసుకొని నిర్మాణాన్ని పూర్తి చేశారు. మండలంలో 28 కేంద్రాలను అద్దె భవనాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అదనంగా నిధులు మంజూరు చేస్తే సకాలానికి ఈ నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉంది.


గర్భిణులకు ఇబ్బంది



బాలింతలు, గర్భిణులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. కానీ గర్భిణులు భోజనం సమయంలో కింద కూర్చోవాల్సి వస్తోంది. దీనివల్ల వీరికి కొంచెం ఇబ్బందిగా ఉంది. అన్ని కేంద్రాలు సవ్యంగానే నడుస్తున్నాయి. గర్భిణులు, బాలింతలు కూర్చొనేందుకు బల్లలు ఇచ్చేందుకు ప్రభుత్వం పరిశీలిస్తోంది. త్వరలో అవి అందుబాటులోకి రానున్నాయి.

- కె.సింహాచలం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, అచ్చంపేట

గీతల్లో ఒదిగిన గణపతి




వేదాద్రి

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి గడ్డం వేదాద్రి వినాయకచవితి సందర్భంగా గణపతి చిత్రం గీశారు. ఉపాధ్యాయులు, స్థానికులు విద్యార్థిని అభినందించారు. వేదాద్రి గతంలో దేవుళ్ల బొమ్మలతో పాటు ప్రకృతి దృశ్యాలను కూడా చిత్రీకరించి బహుమతులందుకున్నాడు.

గురుకుల పాఠశాలలో ఇద్దరి సస్పెన్షన్

అచ్చంపేట : స్థానిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, ఒక మహిళా ఉద్యోగిని సస్పెండ్, మరో ఉద్యోగినిని విధుల నుంచి తొలగించారు. ఈ నెల 22వ తేదీ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ద్విచక్రవాహన ప్రమాదంలో మృతిచెందారు. వీరి మృతికి భాధ్యులను చేస్తూ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శి వి.రాములు (కల్నల్) గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.రవీంద్రబాబు గురువారం తెలిపారు. తెలుగు జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టీజేఆర్ సంపత్‌కుమార్, వాచ్‌మెన్ పి.పద్మావతి సస్పెండ్‌కాగా అవుట్‌సోర్సింగ్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న డి.నవరత్నంను విధుల నుంచి తొలగించారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

పెదకూరపాడు : తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల సీఆర్‌డీఏ ప్రాంతీయ సమన్వయ కర్త కె.కుమార్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామైక్య సంఘాల సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్‌ల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి శ్రీనిధి రుణాలు పొందాలన్నారు. శ్రీనిధి రుణాలు తీసుకున్న మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం పున్నారావు, సీసీలు నాగేశ్వరరావు, సైదా, కనకారావులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కుమార్

వినాయకచవితి ఉత్సవాలలో నిబంధనలు పాటించాలి



పెదకూరపాడు : వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించే కమిటీలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్ఐ జి.నాగేశ్వరరావు గురువారం తెలిపారు. విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జన కార్యక్రమాలు ముగిసేవరకు బాధ్యత అంతా ఆయా కమిటీలదేనన్నారు. ఎటువంటి వివాదాలకు తావు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో చవితి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు.

బెండ.. బెంగ?

- గిట్టుబాటు ధర లేమి
- కేజీ రూ.10కి పడిపోయిన రేటు
- కూలీ ఖర్చులు రావటం లేదంటున్న వైనం
- ఇబ్బందుల్లో పిట్టలవానిపాలెం అన్నదాత

బెండ రైతుకు బెంగ పట్టుకుంది. కష్టించి సాగు చేసినా.. పంటకు గిట్టుబాటు ధర పలకకపోవడంతో దిగాలు చెందుతున్నాడు. పంటను మార్కెట్‌కు తరలిస్తే గిట్టుబాటు ధర పలకడం లేదని వాపోతున్నాడు. దీంతో కోతలను రోజువారి కాకుండా రెండు, మూడురోజులకోసారి చేపడుతుంటే కాయలు పడవేయాల్సిన పరిస్థితి. పైగా కౌలు, పెట్టుబడి తదితరాలు తడిచి మోపెడవుతోంది. ఇదీ పిట్టలవానిపాలెం రైతుల ఆవేదన. ఆ వివరాలు..



కప్పలవారిపాలెంలోని బెండ తోట

పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం మండలంలోని పిట్టువారిపాలెం, కప్పలవారిపాలెం, గోకారాజునల్లి బోయినవారిపాలెం, రెడ్డిపాలెం గ్రామాలలో రైతులు కూరగాయలను సాగు చేస్తున్నారు. ఆయా ప్రాంతాలలో 50 ఎకరాలకు పైగా బెండను సాగు చేస్తున్నారు. ఒకప్పుడు అంతర్‌పంటలు వేసుకునేవారు. నేడు బెండ ప్రధాన సాగుగా చేపడుతున్నారు. మండలంలో కౌలురైతులు అత్యధికంగా కూరగాయలు పండిస్తున్నారు. అందరూ సన్న, చిన్నకారురైతులే. అయితే పంటకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైగా ఎకరా కౌలుకు రూ.20 నుంచి 25వేలు చెల్లిస్తున్నారు. రూ. 15 వేలు పెట్టుబడులు పెట్టాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు.

ధర ... నిరాశ..

గత ఏడాది వర్షాభావ పరిస్థితి కారణంగా బెండను రైతులు పెద్దగా సాగు చేయలేదు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభం నుంచి తొలకరి చినుకులు పలకరించటంతో బెండ సాగు ను అధికంగా చేపట్టారు. ఎకరాకు 38 నుంచి 40 క్వింటాళ్ళ దిగుబడి వచ్చింది. కానీ అందుకు తగ్గ గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

బెండ కేజీ రూ.10లు

బెండ కాయలు మార్కెట్‌లో గతనెల కేజీ ధర 80 రూపాయలు ఉంటే రైతుకు లభించే ధర కేవలం రూ. 10 రూపాయలు మాత్రమే. మార్చి నుంచి జూలై వరకు కేజీ రూ.30 పలికితే ఆగస్టులో ధర పతనమైంది. దీంతో రైతులకు కోత కూలీకి, మార్కెట్, రవాణా కమీషన్ను కలుపుకొని క్వింటాల్‌కు రూ. 1,200లు ఖర్చు అవుతోంది. కూలీ ఖర్చులు రాకపోవటంతో రోజు మార్చి రోజు కోతలు కోయాల్సిన రైతులు మూడురోజులకొకసారి చొప్పున కోతలు నిర్వహిస్తున్నారు. దీంతో కాపుకు వచ్చిన కాయలు మిగిలిపోవటంతో పొలాలలోనే పడవేయాల్సి వస్తుందని వారు వాపోతున్నారు.

కూలి ఖర్చులు రావటంలేదు
: మహాలక్ష్మీ, మహిళా రైతు



ఈ ఏడాది అధికంగా బెండ సాగు చేశా. దీనికి తోడు ధర 10 రూపాయలకు పడిపోవటంతో కనీసం కూలీ ఖర్చులు కూడా రావటంలేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.



క్వింటాల్‌కు 200 నష్టం : కుంచాల శ్రీనివాసరెడ్డి, రైతు

కౌలుకు ఎకరం తీసుకొని బెండసాగు చేశా. వర్షాలు బాగున్నాయి. దిగుబడి బాగానే ఉంది. మార్కెట్‌లో మాత్రం గిట్టుబాటు ధర లేకుండా పోయింది. కోత కూలీలు, రవాణాఖర్చులు భరించలేకపోతున్నాం. 10 కిలోలు 50 రూపాయలకు కొనగోలు చేస్తామంటున్నారు. క్వింటాల్ కోత, రవాణా కమీషన్ కలిపి అమ్మితే రూ. 1,200లు అవుతోంది. అదే క్వింటాల్ బెండకాయలు అమ్మితే రూ.వెయ్యిలే వస్తోంది. తమను ప్రభుత్వమే ఆదుకోవాలి.

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

నరసాయపాలెం (బాపట్లరూరల్) : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నరసాయపాలెం ఎంపీటీసీ ముప్పలనేని కల్పన అన్నారు. గురువారం స్థానిక పాఠశాలలో మధ్యాహ్నభోజన నిర్వాహకులకు గ్యాస్‌కనెక్షన్ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నరసాయపాలెం గ్రామంలోని నాలుగు ప్రభుత్వపాఠశాలలలో గ్యాస్‌కనెక్షన్‌లను అందజే శామని అన్నారు. ప్రభుత్వం మధ్యాహ్నభోజన పథకాన్ని బలోపేతంచేయటానికి మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు గ్యాస్ స్టౌవ్‌లను, సిలెండర్లను అందజేస్తోందన్నారు. ప్రభుత్వం వారిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వర్షాకాలంలోనూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు వేడిగానూ, నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ముప్పలనేని నాగరాజు, పాఠశాల హెచ్ఎం డి.నాగరాజకుమారి, జి.శ్రీనివాసమూర్తి, ఉమామహేశ్వరి, శ్రీదేవి, హెచ్‌బీ గ్యాస్ మేనేజర్ జీవీ.రామకృష్ణారెడ్డి, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన నిర్వాహకులకు గ్యాస్ కనెక్షన్‌ను అందజేస్తున్న ఎంపీటీసీ ముప్పలనేని కల్పన

27న అల్లూరులో నేత్ర వైద్యశిబిరం

అల్లూరు (పిట్టలవానిపాలెం) : మండలంలోని అల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 27న(ఆదివారం) ఉచితనేత్ర మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బి.రాకేష్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రకాల కంటి సమస్యలకూ ఆధునిక పరికరాలతో ఉచితంగా పరీక్షలుంటాయని, మందులు అందజేస్తామన్నారు. జోళ్ళు అవసరమైన వారికి అతి తక్కువధరలో చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేస్తామన్నారు. ఈ మెగా వైద్యశిబిరంలో శ్రీలక్ష్మి విజన్ కేర్‌సెంటర్ అధినేత డాక్టర్ పి.భాస్కరరావు, వైద్యసిబ్బంది ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పిట్టలవానిపాలెం మండలంలోని పరిసర గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బడుగుప్రకాష్, మాజీసర్పంచ్ మెరుగా ధర్మారావు, పంచాయతీ కార్యదర్శి పద్మజ పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు

అలకాపురం (పిట్టవానిపాలెం) : రైతులకు సంబంధించిన భూసమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహిస్తోందని మండల సర్వేయర్ బడుగుశ్రీధర్ తెలిపారు. మండలంలోని అలకాపురం, అల్లూరు గ్రామాలలో గురువారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూములకు సంబంధించిన రైతులు, సమస్యలను తమదృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచులు బడుగు ప్రకాష్, దాసరికమలమ్మ, పంచాయతీ కార్యదర్శి పద్మజ, ఆర్ఐ స్వప్న, కంప్యూటర్ ఆపరేటర్ చేబ్రోలు వరప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ జోష్‌బాబు, నాయుడు సామియేలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

బాపట్లరూరల్ : వ్యక్తిగత గోప్యతను సమర్థించిన సుప్రీంకోర్టు ఆర్టికల్ 21 ప్రకారం ప్రాథమిక హక్కుగా తేల్చిచెప్పటం చారిత్రాత్మకమని న్యాయవాది డేగల రాజారావు ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం 9 మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు చాలా కీలకమైందని పేర్కొన్నారు. ఈ తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాల్సి ఉంటుందని, ఇది హర్షణీయమని తెలిపారు.

29న తెలుగు భాషా దినోత్సవం

బాపట్లరూరల్ : ఈనెల 29న మంగళవారం తెలుగు భాషా దినోత్సవ సభ, భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని నిర్వహిస్తున్నట్లు సాహితీ భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కవితల పోటీల విజేతలను కూడా ప్రకటించామని తెలిపారు. ప్రథమ బహుమతి విజయవాడకు చెందిన ఓరుగంటి శ్రీదేవి, ద్వితీయ బహుమతి గుంటూరుకు చెందిన సీహెచ్.రాజ్యలక్ష్మి, తృతీయ బహుమతి కొల్లిపరకు చెందిన పుల్లగూర జీవన్‌బాబు గెలుపొందారని, ప్రత్యేక బహుమతులు అందించనున్నామని తెలిపారు. స్థానిక రామానుజకుటంలో మంగళవారం జరిగే ఈ సభకు రచయితలు, సాహితీ ప్రియులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

విద్యార్థి సంఘాల దాడులు అనైతికం

బాపట్లరూరల్ : పలు విద్యార్థి సంఘాల వారు ఆనైతిక దాడులు చేయడం సహేతుకం కాదని ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ డివిజన్ నాయకుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని అన్‌ఎయిడెడ్ పాఠశాలలు బంద్‌ను నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 19వ తేదీన కర్నూలులోని ఓ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని హాస్టల్‌లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. ఆ పాఠశాల యజమాన్యం పోలీసులకు తెలియపరిచారని అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించటానికి ఆసుపత్రికి వెళ్ళిన ఆపస్మా రాష్ట్ర కార్యదర్శి జి.పుల్లయ్యపైనా, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపైనా విద్యార్థిసంఘాల నాయకులు దాడి చేశారని అన్నారు. ఈ ఘటనా తాలూకా నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. కొన్ని విద్యార్థి సంఘాల నాయకులు చిన్నచిన్న సమ్యలను భూతాద్దంలో చూపుతూ శాంతియుత వాతావరణానికి భంగం కల్గిస్తున్నాయని ఆరోపించారు.

పూలే సెంటర్‌గా నామకరణం చేయాలి

బాపట్ల టౌన్ : పట్టణంలోని చీలురోడ్డు సెంటర్‌వద్ద సర్కిల్‌ను ఏర్పాటు చేసి జ్యోతిరావుపూలే సెంటర్‌గా నామకరణం చేయాలని బీసీ సంఘాల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పాలమురళీ అన్నారు. గురువారం పట్టణంలోని చీలురోడ్డుసెంటర్ వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీసీ సంఘాల నాయకులు గవినిసుధాకర్, సాంబయ్య, రాంబాబు, రెడ్డిసుబ్బారావు, గోపాలకృష్ణ, చేజర్లసతీష్, వెంకట్రావు, వాసు పాల్గొన్నారు.

సినిమా గైడ్

విజయకృష్ణ	-నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ	-లై
శ్రీనివాస	-జయ జానకి నాయక
అలంకార్	-ఆనందో బ్రహ్మ
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం)	-నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి (ఖాజీపాలెం)	-జయ జానకి నాయక
వెంకటరమణ ఫిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)	-జయ జానకి నాయక

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 35, బీర: 20, బెండ: 30, టమోటా: 45, దొండ: 30, దోస: 20, కాకర: 30, క్యారెట్: 50, క్యాబేజి: 30, పచ్చిమిర్చి: 25, బీట్‌రూట్: 40, చేమ: 30, బంగాళదుంప: 17, ములక్కాయ: 05, సొరకాయ: 15, కీరదోస: 20, గోరుచిక్కుడు: 30.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదీ



బాపట్ల రూరల్: గణపతి మట్టి విగ్రహాలు అందజేస్తున్న బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు బ్రహ్మాండం బాలనారాయణ



బాపట్ల రూరల్: మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న గంటా నవీన్

బాపట్ల టౌన్: భక్తులు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్సీ అన్నంసతీష్‌ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రధాన పోస్టాఫీసు వద్ద 10వేల మట్టి గణపతులను భక్తులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్‌ప్యారిస్ రంగులతో కూడిన విగ్రహాల వలన పర్యావరణానికి ప్రమాదకరమని భక్తులు మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోటమల్లేశ్వరి, టీడీపీ పట్టణాధ్యక్షుడు తానికొండ దయాబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తోటనారాయణ, మందపాటి అంద్రేయ, కౌన్సిలర్‌లు చింతాదేవసహాయం, నాగరాజు, నల్లమల్లి నాగేశ్వరరావు, చేజర్ల సతీష్, కొటికలపూడి సురేష్, దగ్గుమల్లిసుబాషణరావు, బూర్లె అనీల్ పాల్గొన్నారు.



బాపట్ల టౌన్ : మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ అన్నంసతీష్‌ప్రభాకర్

బాపట్లరూరల్ : పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదనీ, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండటానికి మట్టి విగ్రహాలనే వాడాలని భారతీయ జనతా పార్టీ పట్టణ యువమోర్చా అధ్యక్షుడు బ్రహ్మాండం బాలనారాయణ తెలిపారు. గురువారం చీలు రోడ్డులోని స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలోనూ..మండలపరిధిలోని మత్స్యపురిలో మట్టి విగ్రహాలను ఉచిత పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాబునాగేంద్ర, శిఖరంఫణిరాజశయన్, ఎస్‌బీఎస్‌జి.తిలక్, కె.శ్రీనివాసరావు, మామిడి రమేష్, కన్నెగంటి వెంకట సత్యనారాయణ, అర్చకస్వామి కర్లపాలెం మోహనరత్న సాయి, దేవస్థానం కమిటీ సభ్యులు కె. పోలయ్య, శ్యామ్‌ప్రసాద్, సీహెచ్.రాధాకృష్ణ, సమరసతసేవా ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, చిల్లాసత్యనారాయణ, వల్లూరి భావన్నారాయణ, బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షకు ప్రాధాన్యత ఇవ్వాలని గంటా నవీన్ అన్నారు. గురువారం స్థానిక సాయితేజ సిల్వర్ ప్యాలెస్ ప్రాంగణంలో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని, పండుగను జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాఘవరావు, లక్ష్మీనారాయణ, పద్యుమ్నకుమార్, సాంబశివరావు, రూపేష్, బాలాజీ పాల్గొన్నారు.

● పట్టణంలోని శ్రీసంపత్ గణపతిపరివార్ 25 సంవత్సరాలుగా బాపట్లలో శ్రీ గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీ విశ్వహిందూపరిషత్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు.

● పర్యావరణ పరిరక్షణే అందరిదని ప్రొటెక్ట్ స్వచ్ఛంద సేవాసంస్థ కార్యదర్శి ఎస్. చంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆదర్శనగర్, రామ్‌నగర్ గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణమండలి ప్రాంతీయ కార్యాలయం గుంటూరు, ప్రొటెక్ట్ స్వచ్ఛంద సేవాసంస్థ సంయుక్తంగా 500 మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ. 2 లక్షలతో చక్కటి ఇల్లు : హౌసింగ్ ఈఈ



మాట్లాడుతున్న హౌసింగ్‌శాఖ ఈఈ కె.బసవయ్య

బాపట్ల రూరల్ : రూ. 2లక్షలతో రెండుగదులు వచ్చే చక్కని ఇంటిని నిర్మించుకోవచ్చు అని హౌసింగ్ ఈఈ కె.బసవయ్య తెలియజేశారు. గురువారం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2022 నాటికి పేదలందరికీ గృహవసతి కల్పించాలన్న ధృడసంకల్పంతో ఉందన్నారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులందరూ తక్కువ ఖర్చుతో ఎన్టీఆర్ పథకం లేక ఎన్టీఆర్ పీఎమ్‌ఏవై కింద రెండు రూమ్‌లతో చక్కని ఇంటిని నిర్మించుకోవచ్చుఅని వారు తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల మండలానికి 502, కర్లపాలెం మండలానికి 245, పిట్టలవానిపాలెం మండలానికి 540 మొత్తం 1287 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ సుబ్బారావు, ఏఈలు శ్రీనివాసరావు, జీఎస్‌ఇ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజీలో ఎయిర్‌మెన్ ఉద్యోగాలకు శిక్షణ

బాపట్లరూరల్ : పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్‌కళాశాల ప్రాంగణంలో ఏపీ స్కిల్స్ డెవలప్‌మెంట్ యువజన సర్వీసుల ఆధ్వర్యంలో ఎయిర్‌మెన్ ఉద్యోగాలకు శిక్షణా తరగతులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 18 నుంచి 20 సంవత్సరాల మధ్యలో ఉన్న యువకులకు 70 మందికి 18 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశం గుంటూరు జిల్లాకు చెందిన విద్యార్థులకు మాత్రమేనని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శారానివేదిత, ప్రసన్న, ఎం.వీరాంజనేయులు, పి.సతీష్ కుమార్ పాల్గొన్నారు.

పాలఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

బాపట్ల టౌన్ : పాల ఉత్పత్తిదారులకు 2016 -17 సంవత్సరానికి బోనస్‌ను పంపిణీ చేస్తున్నట్లు సంగండెయిరీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం చెరువుజమ్ములపాలెం పాలసేకరణ కేంద్రం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెరువు జమ్ములపాలెం గ్రామంలో పాల ఉత్పత్తిదారులకు రూ.1,16,645లను 116 మందికి బోనస్‌రూపంలో పంపిణీ చేశామన్నారు. నరసాయపాలెం గ్రామంలో 276 పాల ఉత్పత్తిదారులకు లక్షా 16 వేలా 500 రూపాయలను, కంకటపాలెం గ్రామంలో 168 మంది పాలఉత్పత్తిదారులకు లక్షా 40 వేలా 525 రూపాయలను, మురుకుండపాడు గ్రామంలో 56 మందికి 33,476 రూపాయలను పంపిణీ చేశామని అనానరు. కార్యక్రమంలో జమ్ములపాలెం పాలకేంద్రం అధ్యక్షులు ఊట్లబుడ్డయ్యచౌదరి, అప్పికట్ల సంగం డెయిరీ మేనేజర్ వెంకటరమణనాయుడు, రూట్‌సూపర్‌వైజర్ ఆంజనేయులు, పూండ్ల నీటిసంఘం అధ్యక్షుడు రావిపాటి రవి, గాంధీ, కారుమంచి శరత్‌బాబు, వేతనకార్యదర్శులు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.



బోనస్ పంపిణీ చేస్తున్న సంగం డెయిరీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు

గడియార స్తంభాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించాలి

బాపట్లరూరల్ : పట్టణ ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న గడియార స్తంభాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించాలని ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్ అన్నారు. గురువారం సాయంత్రం గడియారస్తంభం నిర్మాణపు ఏర్పాట్లను పరిశీలించారు. అనుకున్నసమయంలో పటిష్ఠంగా నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రోడ్డు విస్తరణసమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే అంచనా, నమూనాలకు అనుగుణంగా నిర్మించాలని కొలతలు వేయించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుతల్లి ఫ్లైఓవర్ ప్రాంతంలో ఆర్‌అండ్‌బీకి చెందిన స్థలంలో ప్రజల సౌకర్యార్థం సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మించనున్నామని, దాని నిర్మాణాన్నీ త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

రుణమేళాకు స్పందన

బాపట్లటౌన్ : మండలపరిధిలో 25 పంచాయతీలలో స్వయం ఉపాధి రుణాలకు గురువారం ఎంపీడీవో డి.సుబ్బారావు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో 25 పంచాయతీల పరిధిలో సుమారుగా 1436 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వారిలో 275 మంది రుణాలకు అర్హులుగా గుర్తించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలపరిషత్ అధికారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్‌కు చింతాయపాలెం విద్యార్థుల ఎంపిక

కర్లపాలెం : మండలంలోని చింతాయపాలెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యారని ఇన్‌చార్జి హెచ్‌ం పిట్టుమల్లిఖార్జునరెడ్డి గురువారం తెలిపారు. గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్-14 బాలుర విభాగంలో బి.జానేశ్వర్, బి.శ్రీమణికంఠ, బి.కార్తీక్‌బాబు, అండర్-17 బాలికల విభాగంలో పి.అనిత, వసుంధర, ఎం.అనురాద, షేక్.మైమున్నీసా రాష్ట్ర జట్టుకు ఎంపిక అయ్యారన్నారు.



ఎంపికైన విద్యార్థులతో ఇన్‌చార్జి హెచ్‌ఎం, పీఈటీ

సీఎంకు డెల్టా రైతులు రుణపడి ఉన్నారు

బాపట్ల రూరల్ : పట్టిసీమ నుంచి గోదావరి నీటిని కృష్ణాడెల్టా ఆయకట్టు రైతులకు 100 టీఎమ్‌సీలు అందించింది ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని, ఆయనకు డెల్టా ప్రాంతరైతులందరూ రుణపడి ఉన్నారని ఎంపీపీ మానం విజేత అన్నారు. గురువారం మండలపరిధిలోని అప్పికట్ల గ్రామంలో ప్రవహిస్తున్న పట్టిసీమ నీటికి పూలు జల్లి, జలహారతిని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టిసీమ నీటిని కాల్వల ద్వారా చివరి భూముల వరకు అందించి, రైతులకు ఎంతో మేలు చేశారన్నారు. 2015లో 20 టీఎమ్‌సీల నీటిని విడుదల చేసి, రైతులకు కొంత ఊపిరి పోశారన్నారు. 2016లో 55 టీఎమ్‌సీల నీటిని కృష్ణాడెల్టా ఆయుకట్టుకు తరలించారన్నారు. ఆ ఏడాది ఎకరానికి 45 బస్తాల దిగుబడిని సాధించి రైతులు రికార్డు సృష్టించారన్నారు. 2017 జూన్ 23 నుంచి ఆగస్టు 23 వరకు 40 టీఎమ్‌సీల నీటిని తరలించి, ఇప్పటివరకు 100 టీఎమ్‌సీ గోదావరి జలాలను కృష్ణాడెల్టా ఆయుకట్టుభూములకు అందించి చంద్రబాబు అపరభగీరథుడు అయ్యారన్నారు.

'నంద్యాల సంఘటన ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు'

బాపట్ల రూరల్ : నంద్యాలలో జరిగిన సంఘటన ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు అని వైసీపీ పట్టణాధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైసీపీ నాయకుడు నంద్యాలలో శిల్పా చక్రపాణిరెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.

సీహెచ్‌సీల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు

● తెనాలి డివిజన్‌లో ఆరు కేంద్రాలు ఎంపిక ● వేమూరు సీహెచ్‌సీకి అవకాశం

వేమూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురానుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 147 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో ట్రస్ట్ సేవలను అందుబాటులోకి తెస్తూ ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో 17 కేంద్రాలు ఈ జాబితాలో చేరగా వీటిలో తెనాలి సబ్ డివిజన్‌లోని వేమూరు, కొల్లిపర, పిట్టలవానిపాలెం, నిజాంపట్నం, రేపల్లె, నగరం కేంద్రాలను చేర్చారు. ఇప్పటికే జిల్లాలో 39 కేంద్రాల్లో ట్రస్ట్ సేవలు అందుబాటులో ఉండగా గ్రామీణ ప్రాంతాల్లోని సీహెచ్‌సీలలో కూడా సంబంధిత సేవలను అందుబాటులోకి తేవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రస్ట్ ద్వారా 1044 వ్యాధులకు ఉచిత సేవలందిస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న సీహెచ్‌సీ కేంద్రాల ద్వారా స్త్రీల వ్యాధులు, పిల్లల వ్యాధులు, సాధారణ శస్త్ర చికిత్సలను అందుబాటులోకి తేనున్నారు. ముందుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి 11 రోజులపాటు ఉచితంగా మందులు అందజేస్తారు. అవసరాన్ని బట్టి సంవత్సరంపాటు దీర్ఘకాలిక చికిత్సలు అందిస్తారు. శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి భోజనం, ఇతర వసతులు కల్పిస్తారు. ఇందుకోసం ఆయా కేంద్రాల్లో ఆపరేషన్ థియేటర్ల ఏర్పాటు, కావాల్సిన సామగ్రి సరఫరా చేయనున్నారు. అదనపు సిబ్బంది, వైద్యులను నియమించనున్నారు. ఆసుపత్రి భవనాల మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించేందుకు అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు సమాచారం. వైద్యులకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను కూడా సూచించింది. ట్రస్ట్ సేవలు అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం వైద్యశాలల అభివృద్ధి కమిటీల సహకారం కోరుతోంది. కొందరు దాతల సాయంతో మరికొన్ని వనరులు చేకూర్చాలని సూచించింది.



వేమూరులోని 30 పడకల ఆసుపత్రి

సద్వినియోగం చేసుకోవాలి..



గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవలను సీహెచ్‌సీల పరిధిలో ప్రవేశపెట్టడం హర్షణీయం. సేవలను త్వరలో సీహెచ్‌సీలో ప్రారంభిస్తాం. వేమూరు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- జె.ఉషారాణి, వేమూరు సీహెచ్‌సీ వైద్యాధికారిణి

తెనాలి డివిజన్‌కు 6,290 గృహాల మంజూరు

● గృహ నిర్మాణ సంస్థ కార్యనిర్వాహక ఇంజినీర్ బసవయ్య



బసవయ్య, కార్యనిర్వాహక ఇంజినీర్

తెనాలి రూరల్ : పీఎంఈవై, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా డివిజన్ స్థాయిలో కొత్తగా 6,290 గృహాలు మంజూరయ్యాయని గృహ నిర్మాణ సంస్థ కార్యనిర్వాహక ఇంజినీర్ కె.బసవయ్య పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని ఈఈ కార్యాలయంలో ఆయన గురువారం మాట్లాడుతూ 2017-18 ఆర్థిక సంవత్సరానికిగానూ జిల్లాకు 10,959 ఇళ్లు మంజూరవగా, తెనాలి డివిజన్‌కు అత్యధికంగా 6,290 మంజూరవడం సంతోషించదగ్గ విషయమన్నారు. వీటిలో తెనాలి నియోజకవర్గానికి 711, వేమూరు 1,626, రేపల్లె 1,557, బాపట్ల 1,257, పొన్నూరు 1,139 చొప్పున మంజూరైనట్లు తెలిపారు. మంజూరైన ప్రతి ఇంటికీ రూ.2 లక్షలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రూ.72 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.48 వేలు మిగిలినవి ఉపాధి హామీ పథకం ద్వారా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు 2011 సర్వే జాబితాలో తమ పేర్లు ఉన్నదీ లేనిదీ చూసుకోవాలన్నారు. జాబితాలను మండల కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. దరఖాస్తుతోపాటు రేషన్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పక జతచేయాలని సూచించారు. గృహాలకు దరఖాస్తు చేసుకున్న వారు తమ ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్లను నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో అనుసంధానం చేసుకోవాలన్నారు. లావాదేవీలు జరుగుతున్న బ్యాంకు ఖాతా నెంబర్‌నే ఇవ్వాలని లేకుంటే బిల్లులకు మంజూరు చేసిన నిధులు వెనక్కి వెళ్లిపోతాయన్నారు. లబ్ధిదారులకు సబ్సిడీపై రూ.250 చొప్పున 100 సిమెంట్ బస్తాలు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తుది దశకు తల్లీబిడ్డల వైద్యశాల నిర్మాణ పనులు

● ఎమ్మెల్యే ఆలపాటి



వైద్యశాల పనులు సమీక్షిస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి

తెనాలి క్రైం : పట్టణంలోని చెంచుపేటలో నిర్మిస్తున్న తల్లీబిడ్డల వైద్యశాల పనులు తుది దశకు చేరాయని, త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. నిర్మాణ పనులను గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలపాటి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలనుకున్న వైద్యశాలను తీరికలేని కార్యక్రమాల దృష్ట్యా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. తల్లీబిడ్డల వైద్యశాలలో అవసరమైన వైద్యులు, సిబ్బంది, ఇతర వసతులపై డీసీహెచ్ఎస్ వైద్యులు ప్రసన్నకుమార్‌తో చర్చించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావి రవీంద్రనాద్, డాక్టర్ అబ్బయ్య, మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, తాడిబోయిన శ్రీనివాసరావు, కొత్త సుబ్రహ్మణ్యం, కమిషనర్ శకుంతల, సూపరింటెండెంట్ సనత్‌కుమారి, ఏవో సురేష్‌కుమార్, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, ఇంజినీర్ అశోక్‌కుమార్, కోటేశ్వరరావులతో వైద్యశాల విషయాలపై చర్చించారు. టీడీపీ నేతలు వీరవల్లి మురళి, మహ్మద్ ఖుద్దూస్, గడవర్తి సుబ్బయ్య, కాంట్రాక్టర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు, శాఖమూరి సురేంద్ర, అమిరినేని రాజా, కంచర్ల ఏడుకొండలు, దంతాల ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చౌకగా అన్న సంజీవిని ఔషధాలు : డీఆర్‌డీఏ పీడీ

పెదకూరపాడు: అన్న సంజీవిని దుకాణాల ద్వారా అతి తక్కువ ధరలకే ఔషధాలను అందజేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ షేక్ హబీబ్‌బాషా పేర్కొన్నారు. వెలుగు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో అన్న సంజీవిని జనరిక్ మందులపై అవగాహన కల్పించేందుకు పెదకూరపాడులో గురువారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హబీబ్‌బాషా మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఏదో ఒక అనారోగ్యంతో నిత్యవసరమైన మందులను కొనుగోలు చేయాల్సి వస్తోందని, వచ్చే ఆదాయంలో మందులు కొనుగోలు చేసి ఆర్థికంగా కుంగిపోతున్నారన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో ఆలోచించి అన్న సంజీవిని జనరిక్ మెడికల్ షాపులను ప్రతి మండలంలో ఏర్పాటు చేసి 30 నుంచి 80 శాతం వరకు అతి తక్కువ ధరలకు మందులను అందుబాటులోకి తెచ్చారన్నారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి కచేరి సెంటర్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, ఎంపీడీవో కావూరి గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

27, 28 తేదీల్లో మూడు రాష్ట్రాల ఆటల పోటీలు

నరసరావుపేట టౌన్ : విద్యా భారతీ అఖిల భారతీయ శిక్షాసంస్థాన్ యోజన మేరకు నరసరావుపేట కేంద్రంగా క్షేత్రస్థాయి ఖేల్‌కూద్ మూడు రాష్ట్రాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు పాఠశాలల ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక బరంపేటలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27, 28 తేదీల్లో స్థానిక డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో ఈ మూడు రాష్ట్రాల ఆటల పోటీలు జరుగుతాయన్నారు. పోటీలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల నుంచి 500 మంది క్రీడాకారులు హాజరవుతారన్నారు. కబడ్డీ, ఖోఖో, క్యారమ్స్, చదరంగం, యోగా అంశాల్లో పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందినవారు అఖిల భారత స్థాయిలో పాల్గొని విజేతలుగా నిలిస్తే కేంద్రప్రభుత్వం నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో పాల్గొనే అవకాశం వస్తుందని చెప్పారు. సమావేశంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల కార్యదర్శి మిరియాల నాగప్రసాదు, చెరుకూరి ప్రసాదు, ప్రిన్సిపల్ కె.మురళీకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు మాచవరం విద్యార్థులు

పొన్నూరుటౌన్: రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ అండర్-17 విభాగం పోటీలకు మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సుమతి గురువారం తెలిపారు. ఈ నెల 23వ తేదీన గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎం.సంధ్యారాణి, డి.వీరవాణి, ఎస్.కె.నజ్మా, ఎన్.శివరామకృష్ణ విజేతలుగా నిలిచినట్లు చెప్పారు. సెప్టెంబర్ 9వ తేదీన కృష్ణా జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ షేక్ కరిముల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

క్రీమీలేయర్ గరిష్ఠ పరిమితి రూ.15 లక్షలకు పెంచాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన



మాట్లాడుతున్న కేసన శంకరరావు

తెనాలి అర్బన్ : క్రీమీలేయర్ గరిష్ఠ పరిమితిని రూ.15 లక్షలకు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. గురువారం ఆయన తెనాలిలో విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద వర్గాలకు ఇబ్బంది కలిగించే దృష్ట్యా పరిమితి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన కులాల వర్గీకరణకు కమిషన్‌ను నియమించాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైందని అభినందించారు. అయితే దేశవ్యాప్తంగా ఓబీసీ జనాభాపై పారదర్శకమైన అంచనాలు లేనందున ముందుగా ఓబీసీ కులాల సమగ్ర సర్వే నిర్వహిస్తే మరింత న్యాయం జరిపిన వారవుతారని అభిప్రాయపడ్డారు. ఓబీసీ జాబితాలో ఉన్న కులాలు, వర్గాలకు రిజర్వేషన్లు అందడంలో ఉన్న అసమానతలను కమిషన్ స్పష్టంగా తెలుసుకోవాల్సివుందని చెప్పారు. 2005లో జరిగిన ఓబీసీ గణన మాత్రమే కేంద్రం వద్ద ఉందని, దేశవ్యాప్తంగా ఒకేవిధంగా లేకపోవడం వల్ల బీసీ సంఘాలతో సమగ్రంగా చర్చించాలన్నారు. కేంద్ర ఉద్యోగ రంగాల్లో 27 శాతం రిజర్వేషన్ పూర్తిగా అమలు జరగడం లేదని, 7 శాతం మాత్రమే రిజర్వేషన్లు పొందుతున్నారని చెప్పారు. ఏబీసీడీ వర్గీకరణ చేపడితే మిగిలిన 20శాతం రిజర్వేషన్లు కూడా పొందగలుగుతారని పేర్కొన్నారు. మండల్ కమిషన్ సిఫారసులు అన్నింటిని యధాతథంగా అమలు చేస్తే నరేంద్రమోదీని మరో అంబేద్కర్‌గా బీసీలు భావిస్తారని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా బీసీలందరినీ ఒకే గొడుగు కిందకు చేర్చాలని సూచించారు.

నేటి నుంచి ప్రత్తిపాడులో రాష్ట్ర స్థాయి ఎద్దుల పోటీలు

ప్రత్తిపాడు: నందమూరి తారక రామారావు మెమోరియల్ రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు శుక్రవారం నుంచి ప్రత్తిపాడులో ప్రారంభం కానున్నాయి. ఏటా వినాయక చవితి రోజున ఈ పోటీలను ప్రారంభిస్తారు. పోటీలు వారం రోజులపాటు రసవత్తరంగా సాగుతాయి. తెలుగు రాష్ట్రాల నుంచి ఎద్దుల జతలు ఈ పోటీల్లో పాల్గొననున్నాయి. గుంటూరు రహదారిలోని కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో జరిగే ఈ పోటీలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ప్రారంభించనున్నట్లు కమిటీ నిర్వాహకులు కాకాని సురేష్‌బాబు, పమిడి అంజియ్యలు తెలియజేశారు. సీనియర్స్, సబ్ జూనియర్స్, వ్యవసాయ విభాగం, 6 పళ్లలోపు, 4 పళ్లలోపు, 2 పళ్లలోపు విభాగాల్లో పోటీలు జరగనున్నాయి.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు కొమ్మూరు విద్యార్థులు



పోటీలకు ఎంపికైన కొమ్మూరు విద్యార్థులతో ఉపాధ్యాయులు

కాకుమాను: రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీలకు మండలంలోని కొమ్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఈ నెల 23న గుంటూరు బీఆర్ స్టేడియంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో సత్తాచాటి అండర్-14 విభాగంలో సయ్యద్ కరిముల్లా, షేక్ ఇమామ్, మూకిరి ఐజాక్, అండర్ 17 విభాగంలో పర్చూరు ముగ్దుం, అజీజ్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థులను పీఈటీ వీరచంద్ర, ఉపాధ్యాయులు అభినందించారు.

నందిగామ(సత్తెనపల్లిరూరల్): మండలంలోని నందిగామ హైస్కూల్ విద్యార్థులు నవీన్, గడ్డం బ్రహ్మానందంలు అండర్ -14, 17 ఫెన్సింగ్ జిల్లా జట్లకు ఎంపికయ్యారని, త్వరలో గుంటూరు, కర్నూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారని పీఈటీ లాకు పిచ్చయ్య చెప్పారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం సోమనాధ్ , పీఈటీలతో పాటు సర్పంచ్ చెంబేటి నాగమల్లేశ్వరి, ఎంపీటీసీలు మక్కెన సుజాత, బొక్కా జ్యోతి, ఉపాధ్యాయులు, సహవిద్యార్థులు అభినందించారు.

ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల దాడి అమానుషం: ఏబీవీపీ

నరసరావుపేట టౌన్: ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై దాడి చేయటం అమానుషమని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ గణేష్ అన్నారు. గురువారం స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ ప్రీతిబాయ్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల అవగాహన లేమి కారణంగా విద్యార్థి సంఘాలు తలదించుకొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. దాడిచేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.

ఈ కార్యక్రమంలో వెంకటేష్, జీ హర్ష, వెంకటేశ్వరరెడ్డి, కరీం, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ల కుళాయిల తొలగింపు

- ఒక్కొక్క ఫ్లాట్‌కు రూ.7 వేలు చెల్లించాలని నోటీసులు
- ఆదాయం పెంపే మునిసిపాలిటీ లక్ష్యం
- 30కి పైగా భవనాలకు నిలిపివేత
- నిబంధనలకు విరుద్ధమంటున్న అపార్ట్‌మెంట్ వాసులు



నరసరావుపేట: నీటి పన్ను వసూలుపై పురపాలక సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. పట్టణంలోని బహుళ అంతస్తుల భవనాల కుళాయిలకు విరాళాలు చెల్లించాలని ఏడాది క్రితం నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు అపార్ట్‌మెంట్ల నిర్వాహకులు స్పందించ లేదు. ఈ నేపథ్యంలో అపార్ట్‌మెంట్లకు కుళాయిల తొలగింపును పురపాలక సంఘం చేపట్టింది. ఇప్పటికే 30కి పైగా అపార్ట్‌మెంట్లకు కుళాయిలను మునిసిపల్ నీటి విభాగం సిబ్బంది తొలగించారు. అపార్ట్‌మెంట్‌లోని ఒక్కొక్క ఫ్లాట్‌కు రూ.7 వేలు చొప్పున కుళాయికి విరాళం చెల్లించాలని పురపాలక సంఘం నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు తక్షణమే విరాళాలు చెల్లిస్తేనే కుళాయిలు పునరుద్ధరించటం జరుగుతుందని మునిసిపల్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

పట్టణంలో 90కి పైగా బహుళ అంతస్తుల భవనాలు ఉన్నాయి. వీటికి పురపాలక సంఘం కుళాయి కనెక్షన్ ఇచ్చారు. అపార్ట్‌మెంట్‌లో ఒక్కొక్క ఫ్లాట్‌కు రూ.7 వేలు చొప్పున కుళాయి విరాళం చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే నీటి పన్ను కూడా ఒక్కొక్క ఫ్లాట్ నుంచి నెలకు రూ.80 చెల్లించాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ అమలు కోసం నోటీసులు జారీ చేసినా అపార్టుమెంటు వాసులు స్పందించకపోవటంతో కుళాయిలు తొలగిస్తున్నారు. అపార్ట్‌మెంట్ల కుళాయిల విరాళాల ద్వారా సుమారు కోటి రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. అమృత్ పథకం కింద మునిసిపాలిటీ వాటాధనం కుళాయిల విరాళాల ద్వారా వచ్చే మొత్తాన్ని చెల్లించాలని మునిసిపాలిటీ యోచిస్తున్నది. ఒక్కొక్క అపార్ట్‌మెంట్‌కు ఒక్క కుళాయి మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రస్తుతం కొన్ని అపార్ట్‌మెంట్లలో మూడు నుంచి నాలుగు కుళాయి కనెక్షన్‌లు కూడా ఉన్నాయి. నిబంధలనకు విరుద్ధంగా పురపాలక సంఘం అపార్ట్‌మెంట్ల నుంచి కుళాయిల విరాళాలు వసూలు చేస్తోంది అపార్టుమెంటు వాసులు ఆరోపిస్తున్నారు.

గెజిట్ పబ్లికేషన్ ఏదీ..?

ఈ విరాళాల వసూలును కేవలం కౌన్సిల్ ఆమోదం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహించే సందర్భంలో పురపాలక సంఘం గెజిట్ పబ్లికేషన్ విడుదల చేయాల్సి ఉంటుందన్నారు. దీనిని అమలు చేయటాన్ని మునిసిపల్ అధికారులు విస్మరించారు. మునిసిపాలిటీ నిబంధనల ప్రకారం ఒక్కొక్క వ్యక్తికి 135 లీటర్ల నీటిని అందించాల్సి ఉంది. అపార్ట్‌మెంట్‌లో కుళాయి కనెక్షన్‌కు 1.25 అంగుళం పైపులను మాత్రమే వినియోగిస్తున్నారు. ఇలా ఏర్పాటు చేసే కుళాయి నుంచి అపార్ట్‌మెంట్‌లో నివశించే ఒక్కొక్క వ్యక్తికి నీటిని అందించే అవకాశం లేదు. ఒక్కొక్క అపార్ట్‌మెంట్‌లో 30 ఫ్లాట్‌లు కూడా ఉన్నాయి. మునిసిపాలిటీ సూచించిన విధంగా కుళాయి విరాళం చెల్లించాలంటే ఇలాంటి అపార్ట్‌మెంట్ల వారు రూ 2.10 లక్షలు చెల్లించాలి. ఇదెలా సాధ్యం?, మునిసిపాలిటీ నిబంధనలు అమలు చేయకుండానే విరాళాలు ఎలా వసూలు చేస్తారని? నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద కుళాయిలకు విరాళాల వసూళ్లు గందరగోళానికి దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయి.

రొంపిచర్లలో రుణమేళా



మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలను పర్యవేక్షిస్తున్న ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మాధ్యూబాబు

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల 2017-18 సంవత్సరానికి రుణమేళా గురువారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి జేపీ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కే మాధ్యూబాబు, మేనేజర్లు బ్రహ్మయ్య, ఆశీర్వాదం, నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించారు. ఎస్సీ 92, ఎస్టీ 11, కాపు 73, బీసీ 53, మైనార్టీలు 8 మందికి ఇంటర్వ్యూలు జరిగాయి. రొంపిచర్లలోని ఎస్‌బీఐ, ఆంధ్రా బ్యాంక్, నరసరావుపేటలోని ఎస్‌బీఐ (ఏడీబీ), సంతగుడిపాడులోని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, రెడ్డిపాలెంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకుల పరిధిలో ఇంటర్వ్యూలు జరిగాయి. అధిక సంఖ్యలో యువతీ యువకులు ధ్రువీకరణ పత్రాలతో హాజరయ్యారు.

కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మెట్టు వెంకటేశ్వరరెడ్డి, కోనేటి శ్రీనివాసరావు, రామిరెడ్డిపాలెం సర్పంచ్ కుమ్మెత కోటిరెడ్డి, సుబ్బయ్యపాలెం సర్పంచ్ ఇంటూరి చిన వెంకటరావు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

నరసరావుపేట రూరల్: స్థానిక కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ పాతూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు సమాజంలో కీలకపాత్ర పోషించాలన్నారు. కళాశాలలో విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తున్నామన్నారు. అకడమిక్ డైరెక్టర్ కోమటినేని నాసరయ్య మాట్లాడుతూ సెల్ ఫోన్‌లను అవసరమైన మేరకే వాడి చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ టీ సీతారామయ్య మాట్లాడుతూ స్నేహితులు, కుటుంబం, వ్యక్తి జీవితంలో ఎంతో ఉత్తమమైనవన్నారు. స్నేహితులు సలహాదారులుగా, విమర్శకులుగా ఉండి ఉన్నతిని ఆకాంక్షిస్తారన్నారు. కుటుంబం ప్రతి దశలో అండగా నిలిచి అభివృద్ధి కోరుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మునిసిపల్ వర్కర్లకు 151 జీవో ప్రకారం జీతాలు అమలు చేయాలి

నరసరావుపేట టౌన్: మునిసిపల్ వర్కర్లకు 151 జీవో ప్రకారం అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్ జీతాలు అమలు చేయాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పీ రామచంద్రరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవో నెంబర్ 7605 ప్రకారం డ్రైవర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఇంజనీరింగ్ విభాగాలలో 1, 2, 3 కేటగిరి ప్రకారం రూ.17,500, రూ.15 వేలు, రూ.12 వేలు అమలు చేయాలన్నారు.

బ్యాంకు లావాదేవీలపై విద్యార్థుల పరిశీలన

రొంపిచర్ల: మండలంలోని రెడ్డిపాలెం మోడల్ పాఠశాల విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్‌లో భాగంగా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌ను గురువారం సందర్శించారు. బ్యాంకులోని లావాదేవీలు, లోన్‌లు, ఇతర కార్యకలాపాల గురించి బ్యాంక్ అధికారి శ్రీనివాసరావు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బ్యాంకులను సందర్శించటం వల్ల బ్యాంకు పనితీరుపై అవగాహన కలుగుతుందని ప్రిన్సిపల్ మేరీ సుసేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ బాబూ అమరనాథ్ పాల్గొన్నారు.

డయల్ యువర్ చైర్మన్‌కు పలు సమస్యల పై ఫిర్యాదులు

నరసరావుపేట: మునిసిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన డయల్ యువర్ చైర్మన్‌కు పట్టణంలో నెలకొన్న వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందాయి. అరండల్‌పేటలో పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని కోరారు. 1వ వార్డు జెండా చెట్టు వద్ద తాగునీటి సమస్యలను ప్రస్తావించారు. పాత చెక్ పోస్టు వీధిలో భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. కోటప్పకొండ రోడ్డు టీడీపీ జెండా ప్రాంతంలో అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చైర్మన్ సుబ్బరాయ గుప్తా తెలిపారు.

కార్యక్రమంలో కమిషనర్ ఏ భాను ప్రతాప్, ఎంవీ జీ వెంకటేశ్వరరావు, టీపీవో కృష్ణ సముద్రుడు, ఎస్ఎస్ ఈశ్వరరెడ్డి, ఏఈలు ప్రవీణ్, రఫీ, మేనేజర్ శర్మ, ఆర్వో శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సారథి, రాములు పాల్గొన్నారు.

ఉత్తమ రైతులకు సత్కారం

నరసరావుపేట టౌన్: బయోస్టాట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బృందావన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఉత్తమ రైతులను సన్మానించారు. సంస్థ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ బిజినెస్ మేనేజర్ జీ రాంబాబు, నవీన్ దామ, ఎం శ్రీనివాసరావు, తేజశ్వరరావు, చంద్రశేఖరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప విద్యా శాఖ అధికారి పీవీజే రామారావు

వ్యాయామ అక్షరాస్యతను అమలు చేయాలి

ఉప విద్యా శాఖ అధికారి రామారావు

నరసరావుపేట రూరల్: ప్రభుత్వం ఈ ఏడాది పాఠశాలలో ప్రవేశ పెట్టిన వ్యాయామ అక్షరాస్యతను అమలు చేయాలని ఉప విద్యా శాఖ అధికారి పీవీజే రామారావు అన్నారు. గురువారం మండలంలోని శంకర భారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డివిజన్ స్థాయి పీడీ, పీఈటీల ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీవీజే రామారావు మాట్లాడుతూ యోగాసనాలను ప్రతి రోజు విద్యార్థులు వేసే విధంగా శిక్షణ ఇస్తే ఒత్తిడి, ఆందోళన తగ్గేందుకు తోడ్పడాలన్నారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు రెండు కళ్ళలాంటి వారన్నారు. ఇద్దరు సమన్వయంతో పనిచేస్తే పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌పీ ఎంవీ సుబ్బారావు, పాఠశాల హెచ్‌ఎం బీవీఏఎల్ వర ప్రసాదు, పీడీ వీ పద్మావతి, డివిజన్ వ్యాప్తంగా పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ చైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	వివేకం
విజేత	ఆనందో బ్రహ్మ
చిత్రాలయ	అర్జున్‌రెడ్డి
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:50, బెండ:25, గోరుచిక్కుళ్లు:20, వంకాయలు:40, బీర:25, పచ్చిమిర్చి:30, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:20, దొండ:25, క్యాబేజి:30, కాకర:20, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:40, కీరదోస:30, సొరకాయ(1):10, ములక్కాయ(1):రూ.10



ఎన్ఆర్‌టీ ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహం

మట్టి ప్రతిమలకు ఆదరణ

నరసరావుపేట టౌన్: పత్రికలు, స్వచ్ఛంద సంస్థలు మట్టితో చేసిన గణపతి ప్రతిమలనే వాడాలని చెప్పటంతో ప్రజల్లో స్పందన లభించింది. పట్టణంలోని ఎన్ఆర్‌టీ ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో రూ.6,500తో మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాన్ని గురువారం తీసుకువచ్చారు. ఆంధ్రజ్యోతిలో వచ్చిన జయహో గ్రీన్ గణపతికి స్పందించామన్నారు. నాలుగు సంవత్సరాలుగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకుని విగ్రహాలను ఉపయోగిస్తున్నామని, ఐతే ఈ ఏడాది మట్టి విగ్రహాన్ని కొనుగోలు చేశామని చెప్పారు. ఇక ప్రతి ఏడాది గణపతినే ఉపయోగిస్తామని కమిటీ సభ్యులు అన్నారు.

దళితులకు రక్షణ కల్పించాలి

బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి భగత్‌సింగ్

వినుకొండరూరల్: ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించి భరోసా అందించాలని బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి భగత్‌సింగ్ తెలిపారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని బ్రహ్మణపల్లి పంచాయతీ రాజీవ్‌నగర్‌కు చెందిన ఎస్సీ సామాజిక వర్గ బాధితులను గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ మాట్లాడుతూ సమాజంలో కొన్ని వర్గాలు అకారణంగా దళితులను అవమానాలకు గురిచేస్తున్నారని, భౌతికదాడులకు దిగుతున్నారన్నారు. ఎస్సీ కాలనీల్లో అభివృద్ధి కుంటుపడిందని, ప్రభుత్వం ఎస్సీలకు రక్షణ కల్పించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పూర్తిగా అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

చంద్రన్న బీమా అందజేత

గుండ్లపల్లి (నకరికల్లు): మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో గురువారం కరాలపాటి మాబు సుభాని భార్య ఇమాంబీకి చంద్రన్న బీమా సాయంను అందించారు. బీమామిత్ర కే సుజాత, మండల టీడీపీ అధ్యక్షుడు చింతపల్లి ఫకీర్ అహ్మద్, కరాలపాటి వలిలు పాల్గొన్నారు.



లిటిల్ జెంప్స్ చిన్నారులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయినులు



మెడికల్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన పందిరిలో సంగీత గణపతులు

చవితి వేడుకలకు సర్వం సిద్ధం

● పట్టణంలో మండపాల ముస్తాబు ● పల్నాడు రోడ్డులో భక్తుల కోలాహలం

నరసరావుపేట: పట్టణంలో వినాయక చవితిని పురస్కరించుకొని వివిధ ప్రాంతాలలో గణపతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఉత్సవ మండపాలను కమిటీలు ముస్తాబు చేశాయి. పల్నాడు రోడ్డులో గణపతి విగ్రహాల విక్రయాలు పెద్ద ఎత్తున జరిగాయి. గ్రామాలు, వార్డుల్లో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాలకు గణపతి విగ్రహాలను భక్తులు వాహనాలలో తరలించారు. సాయంత్రం పల్నాడు రోడ్డులో చవితి పూజా సామాగ్రిని విక్రయించారు. వీటిని కొనుగోలు చేసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి రావటంతో పాత గడియార స్తంభం సెంటర్‌లో సందడి నెలకొంది. మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంపురంలో భారీగా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం గణపతి మండపంలో ఏర్పాటు చేసిన వివిధ సెట్టింగ్‌లు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. సంగీత గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారు. కాకుమాను వారి వీధిలో గణపతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ భారీ గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేయనున్నారు. మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్, పాత గడియార స్తంభం సెంటర్, బరంపేట, పల్నాడు రోడ్డు, అరండల్‌పేట, రామిరెడ్డి పేట, ఎన్‌జీవో కాలనీ, రెడ్డినగర్, ప్రకాష్ నగర్ ప్రాంతాలలో భారీగా గణపతి మండపాలను భక్తులు ఏర్పాటు చేశారు. 150కి పైగా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో గణపతి ఉత్సవాలకు మండపాలను ఏర్పాటు చేశారు.

మట్టి విగ్రహాల పంపిణీ

నరసరావుపేట టౌన్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణానికి హాని కలగకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను వాడాలని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రచారం నిర్వహించాయి. ఈ నేపథ్యంలో స్థానిక సింధూ పాఠశాలలో మట్టితో చేసిన వినాయక ప్రతిమలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కేవీ రామకృష్ణ, ప్రిన్సిపల్ కే ఇందిర, ఆర్ హేమ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కాగా రెడ్డి నగర్‌లోని లిటిల్ జంప్స్ పాఠశాలలో మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ కొండపల్లి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ నామ సుజాత, డైరెక్టర్ శివ కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నారాయణ ఇ టెక్నో స్కూల్‌లో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుంచాల వెంకటరావు, బాదుగున్నల శ్రీను, సరికొండ తిమ్మరాజు, చౌడం వెంకటరావు, కుంచాల వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ వెంకట్, ఏవో వెంకటరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ పాఠశాలలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు.

దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

ఆర్డీవో గంధం రవీంద్ర

రొంపిచర్ల: రైతు సేవలో రెవెన్యూ శాఖ ద్వారా చేపడుతున్న గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో గంధం రవీంద్ర తెలిపారు. మండలంలోని అలవాల గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆయన గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను అదేరోజు పరిష్కరించాలన్నారు. ఏ రోజు దరఖాస్తులను ఆరోజు పొందుపరచి పరిష్కరించిన వాటి వివరాలను కూడా ఆన్‌లైన్‌లో తెలియజేయాలన్నారు. సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు. గ్రామాలలో భూ పరమైన సమస్యలను దరఖాస్తుల ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. నాలుగు దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోమటినేని నాసరయ్య, డీటీ నాగుల్ మీరా, ఆర్ఐ దీక్షితులు, సర్వేయర్ రాంబాబు, ఏఎస్‌వో నాగేంద్ర బాబు, వీఆర్వో రమణారెడ్డి పాల్గొన్నారు.

చాగల్లులో...

చాగల్లు(నకరికల్లు): భూమి తమ స్వాధీనంలో ఉండి సాగుచేసుకుంటూ ప్రభుత్వం పంపిణీ చేసి ఆన్‌లైన్‌లో నమోదు కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలని నరసరావుపేట ఆర్డీవో గంధం రవీంద్ర సూచించారు. గురువారం మండలంలోని చాగల్లులో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్‌లో నమోదయిన భూములకు సంబంధించి పట్టాదారు పాస్‌పుస్తకం, వన్‌బీ ఒకే పేజీలో మీ సేవలో రూ.35 చెల్లించి పొందే అవకాశం ఉందన్నారు.

ఎన్ఈసీలో మెయిన్ ఫ్రేమ్స్ సిస్టమ్స్‌పై సెమినార్

నరసరావుపేట రూరల్: స్థానిక ఎన్ఈసీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మెయిన్ ఫ్రేమ్స్ సిస్టమ్స్‌పై సెమినార్‌ను గురువారం నిర్వహించామని ప్రిన్సిపల్ డాక్టర్ బీవీ రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐబీఎం అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కేవీఎస్ మణికంఠ మెయిన్ ఫ్రేమ్ వ్యవస్థ ఎలా అభివృద్ధి పరచాలో తెలియజేశారు. ప్రపంచంలో సాఫ్ట్‌వేర్ రంగంలో రాబోయే ఐదు సంవత్సరాలలో మెయిన్ ఫేమ్స్‌లో లక్ష ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఎస్ ఎన్ తిరుమలరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

29న నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు: ఏపీఎం

నకరికల్లు: నిరుద్యోగ యువతకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన మిషన్, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ సంయుక్తంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఏపీఎం జీ వాసుబాబు తెలిపారు. 2017లో ఇంటర్ ఎంపీసీ లేదా బైపీసీ గ్రూపుతో ఉత్తీర్ణులై, 18 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఉద్యోగం సెల్ఫ్ మేనేజ్డ్ టీమ్ హైదరాబాద్, వైజాగ్‌లలో ఉంటుందన్నారు. సంవత్సరానికి రూ.1.45 లక్షలు, పీఎఫ్, ఈఎస్ఐ కల్పిస్తారన్నారు. ఎంపికైన వారు డిగ్రీ, పీజీ చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29న 9.30 గంటలకు జిల్లా సమాఖ్య కార్యాలయం, కలెక్టర్ బంగ్లారోడ్, గుంటూరుకు తగిన విద్యార్హత, రేషన్, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్ట్ ఫొటోలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. మరింత సమాచారం కోసం 0863-2210757ను సంప్రదించాలన్నారు.

ఫిరంగిపురంలో కవి సమ్మేళనం

ఫిరంగిపురం: ఫిరంగిపురంలో ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి కవి సమ్మేళనం జరపనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ తోళ్ళమడుగు గోవిందయ్య గురువారం అన్నారు. గ్రామంలోని డాక్టర్ గాలి బాలి గ్రంథాలయంలో జరపనున్నామన్నారు. ఈ నెల 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కవి సమ్మేళనం జరుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ తదితరులు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలోని కవులు హాజరవ్వాలని ఆయన కోరారు.

కడియాల హాస్పటల్స్ ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, పక్కన మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ

నరసరావుపేట టౌన్: స్థానిక వెంకటేశ్వర నర్సింగ్ హోంలో కడియాల హాస్పటల్స్‌ను గురువారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ ప్రారంభించారు. అధునాతన వసతులతో, అత్యాధునిక పరికరాలతో కడియాల హాస్పటల్స్‌ను నూతనంగా నిర్మించామని చైర్మన్, ఎండీ డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, ఆరోగ్య రక్ష పథకం ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కొనికినేని బ్రహ్మేశ్వరరావు, డాక్టర్ కడియాల లలిత సాగర్, డాక్టర్ కడియాల లక్ష్మీ గొట్టిపాటి, డాక్టర్ శ్రీరామినేని సుధీర్, డాక్టర్ శ్రీరామినేని హిందుజ, డాక్టర్ అప్పసాని ప్రదీప్, డాక్టర్ అప్పసాని చైతన్య, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రతిభ పరీక్షల్లో విజేతలకు ఎమ్మెల్యే అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట టౌన్: స్థానిక స్వామి స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎస్ఏఎస్‌టీ ఒలంపియాడ్ పరీక్షలలో విజేతలుగా నిలిచారని హెచ్ఎం ఎన్ గోపాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు. 8వ తరగతికి చెందిన ఆర్ భాగ్యలక్ష్మికి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు, 5వ తరగతికి చెందిన జీ బాలాజీకి 8వ ర్యాంకు, 7వ తరగతికి చెందిన డీవీఎస్ గిరీష్‌కు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు, మూడవ తరగతికి చెందిన జీ రిషికకు 3వ ర్యాంకు వచ్చిందని చెప్పారు. విద్యార్థులను పాఠశాల అధినేత ఈఎం స్వామి, ఎస్ రమేష్, ఎస్ రాజు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు

విగ్రహాల మండప నిర్వాహకులతో సీఐ శ్రీనివాసరావు

వినుకొండ: మండపాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ జి.శ్రీనివాసరావు హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం విగ్రహ మండపాల కమిటీ సభ్యులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ విగ్రహాన్ని ఏర్పాటు చేసేవారు కమిటీగా ఏర్పడాలని, బలవంతంగా చందాలను వసూలు చేయకూడదని, విద్యుత్‌శాఖ, మైక్ పర్మిషన్ తీసుకోవాలని సూచించారు.





ఎన్‌ఆర్‌టీ ఫ్రైడ్ అపార్ట్‌మెంట్‌లో మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహం

మట్టి ప్రతిమలకు ఆదరణ

నరసరావుపేట టౌన్: పత్రికలు, స్వచ్ఛంద సంస్థలు మట్టితో చేసిన గణపతి ప్రతిమలనే వాడాలని చెప్పటంతో ప్రజల్లో స్పందన లభించింది. పట్టణంలోని ఎన్‌ఆర్‌టీ ఫ్రైడ్ అపార్ట్‌మెంట్‌లో రూ.6,500తో మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాన్ని గురువారం తీసుకువచ్చారు. ఆంధ్రజ్యోతిలో వచ్చిన జయహో గ్రీన్ గణపతికి స్పందించామన్నారు. నాలుగు సంవత్సరాలుగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకుని విగ్రహాలను ఉపయోగిస్తున్నామని, ఐతే ఈ ఏడాది మట్టి విగ్రహాన్ని కొనుగోలు చేశామని చెప్పారు. ఇక ప్రతి ఏడాది గణపతినే ఉపయోగిస్తామని కమిటీ సభ్యులు అన్నారు.



లిటిల్ జెంప్స్ చిన్నారులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయినులు



మెడికల్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన పందిరిలో సంగీత గణపతులు

చవితి వేడుకలకు సర్వం సిద్ధం

● పట్టణంలో మండపాల ముస్తాబు ● పల్నాడు రోడ్డులో భక్తుల కోలాహలం

నరసరావుపేట: పట్టణంలో వినాయక చవితిని పురస్కరించుకొని వివిధ ప్రాంతాలలో గణపతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఉత్సవ మండపాలను కమిటీలు ముస్తాబు చేశాయి. పల్నాడు రోడ్డులో గణపతి విగ్రహాల విక్రయాలు పెద్ద ఎత్తున జరిగాయి. గ్రామాలు, వార్డుల్లో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాలకు గణపతి విగ్రహాలను భక్తులు వాహనాలలో తరలించారు. సాయంత్రం పల్నాడు రోడ్డులో చవితి పూజా సామాగ్రిని విక్రయించారు. వీటిని కొనుగోలు చేసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి రావటంతో పాత గడియార స్తంభం సెంటర్‌లో సందడి నెలకొంది. మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంపురంలో భారీగా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం గణపతి మండపంలో ఏర్పాటు చేసిన వివిధ సెట్టింగ్‌లు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. సంగీత గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారు. కాకుమాను వారి వీధిలో గణపతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ భారీ గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేయనున్నారు. మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్, పాత గడియార స్తంభం సెంటర్, బరంపేట, పల్నాడు రోడ్డు, అరండల్‌పేట, రామిరెడ్డిపేట, ఎన్‌జీవో కాలనీ, రెడ్డినగర్, ప్రకాష్ నగర్ ప్రాంతాలలో భారీగా గణపతి మండపాలను భక్తులు ఏర్పాటు చేశారు. 150కి పైగా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో గణపతి ఉత్సవాలకు మండపాలను ఏర్పాటు చేశారు.

మట్టి విగ్రహాల పంపిణీ

నరసరావుపేట టౌన్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణానికి హాని కలగకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను వాడాలని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రచారం నిర్వహించాయి. ఈ నేపథ్యంలో స్థానిక సింధూ పాఠశాలలో మట్టితో చేసిన వినాయక ప్రతిమలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కేవీ రామకృష్ణ, ప్రిన్సిపల్ కే ఇందిర, ఆర్ హేమ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కాగా రెడ్డి నగర్‌లోని లిటిల్ జంప్స్ పాఠశాలలో మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ కొండపల్లి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ నామ సుజాత, డైరెక్టర్ శివ కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నారాయణ ఇ టెక్నో స్కూల్‌లో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుంచాల వెంకటరావు, బాదుగున్నల శ్రీను, సరికొండ తిమ్మరాజు, చౌడం వెంకటరావు, కుంచాల వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ వెంకట్, ఏవో వెంకటరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ పాఠశాలలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు.

దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి ఆర్డీవో గంధం రవీంద్ర

రొంపిచర్ల: రైతు సేవలో రెవెన్యూ శాఖ ద్వారా చేపడుతున్న గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో గంధం రవీంద్ర తెలిపారు. మండలంలోని అలవాల గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆయన గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను అదేరోజు పరిష్కరించాలన్నారు. ఏ రోజు దరఖాస్తులను ఆరోజు పొందుపరచి పరిష్కరించిన వాటి వివరాలను కూడా ఆన్‌లైన్‌లో తెలియజేయాలన్నారు. సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు. గ్రామాలలో భూ పరమైన సమస్యలను దరఖాస్తుల ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. నాలుగు దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోమటినేని నాసరయ్య, డీటీ నాగుల్ మీరా, ఆర్ఐ దీక్షితులు, సర్వేయర్ రాంబాబు, ఏఎస్‌వో నాగేంద్రబాబు, వీఆర్వో రమణారెడ్డి పాల్గొన్నారు.

చాగల్లులో...

చాగల్లు(నకరికల్లు): భూమి తమ స్వాధీనంలో ఉండి సాగుచేసుకుంటూ ప్రభుత్వం పంపిణీ చేసి ఆన్‌లైన్‌లో నమోదు కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలని నరసరావుపేట ఆర్డీవో గంధం రవీంద్ర సూచించారు. గురువారం మండలంలోని చాగల్లులో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్‌లో నమోదయిన భూములకు సంబంధించి పట్టాదారు పాస్‌పుస్తకం, వన్‌బీ ఒకే పేజీలో మీ సేవలో రూ.35 చెల్లించి పొందే అవకాశం ఉందన్నారు.

ఎన్‌ఈసీలో మెయిన్ ఫ్రేమ్స్ సిస్టమ్స్‌పై సెమినార్

నరసరావుపేట రూరల్: స్థానిక ఎన్‌ఈసీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మెయిన్ ఫ్రేమ్స్ సిస్టమ్స్‌పై సెమినార్‌ను గురువారం నిర్వహించామని ప్రిన్సిపల్ డాక్టర్ బీవీ రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐబీఎం అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కేవీఎస్ మణికంఠ మెయిన్ ఫ్రేమ్ వ్యవస్థ ఎలా అభివృద్ధి పరచాలో తెలియజేశారు. ప్రపంచంలో సాఫ్ట్‌వేర్ రంగంలో రాబోయే ఐదు సంవత్సరాలలో మెయిన్ ఫ్రేమ్స్‌లో లక్ష ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఎస్ఎన్ తిరుమలరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

29న నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు: ఏపీఎం

నకరికల్లు: నిరుద్యోగ యువతకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన మిషన్, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ సంయుక్తంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఏపీఎం జీ వాసుబాబు తెలిపారు. 2017లో ఇంటర్ ఎంపీసీ లేదా బైపీసీ గ్రూపుతో ఉత్తీర్ణులై, 18 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఉద్యోగం సెల్ఫ్ మేనేజ్డ్ టీమ్ హైదరాబాద్, వైజాగ్‌లలో ఉంటుందన్నారు. సంవత్సరానికి రూ.1.45 లక్షలు, పీఎఫ్, ఈఎస్ఐ కల్పిస్తారన్నారు. ఎంపికైన వారు డిగ్రీ, పీజీ చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29న 9.30 గంటలకు జిల్లా సమాఖ్య కార్యాలయం, కలెక్టర్ బంగ్లారోడ్, గుంటూరుకు తగిన విద్యార్హత, రేషన్, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్ట్ ఫొటోలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. మరింత సమాచారం కోసం 0863-2210757ను సంప్రదించాలన్నారు.

ఫిరంగిపురంలో కవి సమ్మేళనం

ఫిరంగిపురం: ఫిరంగిపురంలో ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి కవి సమ్మేళనం జరపనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ తోళ్ళమడుగు గోవిందయ్య గురువారం అన్నారు. గ్రామంలోని డాక్టర్ గాలి బాలి గ్రంథాలయంలో జరపనున్నామన్నారు. ఈ నెల 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కవి సమ్మేళనం జరుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ తదితరులు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలోని కవులు హాజరవ్వాలని ఆయన కోరారు.

కడియాల హాస్పటల్స్ ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, పక్కన మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ

నరసరావుపేట టౌన్: స్థానిక వెంకటేశ్వర నర్సింగ్ హోంలో కడియాల హాస్పటల్స్‌ను గురువారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ ప్రారంభించారు. అధునాతన వసతులతో, అత్యాధునిక పరికరాలతో కడియాల హాస్పటల్స్‌ను నూతనంగా నిర్మించామని చైర్మన్, ఎండీ డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, ఆరోగ్య రక్ష పథకం ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కొనికినేని బ్రహ్మేశ్వరరావు, డాక్టర్ కడియాల లలిత సాగర్, డాక్టర్ కడియాల లక్ష్మీ గొట్టిపాటి, డాక్టర్ శ్రీరామినేని సుధీర్, డాక్టర్ శ్రీరామినేని హిందుజ, డాక్టర్ అప్పసాని ప్రదీప్, డాక్టర్ అప్పసాని చైతన్య, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రతిభ పరీక్షల్లో విజేతలకు ఎమ్మెల్యే అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట టౌన్: స్థానిక స్వామి స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎస్ఏఎస్‌టీ ఒలంపియాడ్ పరీక్షలలో విజేతలుగా నిలిచారని హెచ్ఎం ఎన్ గోపాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు. 8వ తరగతికి చెందిన ఆర్ భాగ్యలక్ష్మికి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు, 5వ తరగతికి చెందిన జీ బాలాజీకి 8వ ర్యాంకు, 7వ తరగతికి చెందిన డీవీఎస్ గిరీష్‌కు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు, మూడవ తరగతికి చెందిన జీ రిషికకు 3వ ర్యాంకు వచ్చిందని చెప్పారు. విద్యార్థులను పాఠశాల అధినేత ఈఎం స్వామి, ఎస్ రమేష్, ఎస్ రాజు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.



ఐక్యతతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలి

పాలపర్రు(పెదనందిపాడు): ఐక్యతతో పనిచేసి అభివృద్ధికి సహకరించినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని కేంద్ర మంత్రి సుజనా చౌదరి ఓఎస్‌డి కొడాలి భవానీశంకర్ అన్నారు. మండల పరిధిలోని పాలపర్రు ఎస్ఎన్ జిల్లా పరిషత్ పాఠశాలలో అధికారులు, గ్రామస్థులతో గురువారం సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 19.2 లక్షల ఎంపీ నిధులతో రెండు ఆర్వో ప్లాంట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు రూ. 3.49 లక్షలు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. న్యాప్కిన్స్ తయారీ యూనిట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ సీఈవో ఏకేరావ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి లబ్ధిదారునికి సబ్సిడీ రుణాలు అందజేయాలి

బ్యాంకర్లకు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ సూచన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ తదితరులు

పొన్నూరుటౌన్: ప్రభుత్వం నిరుద్యోగుల కోసం వివిధ కార్పొరేషన్‌ల ద్వారా మంజూరు చేస్తున్న సబ్సిడీ రుణాలను పంపిణీ చేయటంలో బ్యాంకర్లు సహకరించాలని ఎమ్మెల్యే, సంగండెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో గురువారం సబ్సిడీ రుణాలు, రైతు రుణాలపై బ్యాంకర్లతో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ వర్గాల సంక్షేమం కోసం నిరుద్యోగులకు ఆదాయ మార్గాలను కల్పించేందుకు పెద్దఎత్తున సబ్సిడీ రుణాలను ప్రకటించిందన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు కోత విధించకుండా బ్యాంకర్లు తప్పనిసరిగా రుణాలు అందచేసేలా సహకరించాలన్నారు. వివిధ కార్పోరేషన్‌ల ద్వారా మంజూరవుతున్న రుణాల విషయంలో క్రెడిట్ క్యాంపుల్లో బ్యాంకర్లు అంగీకరిస్తున్నా క్షేత్రస్థాయిలో బ్యాంకర్లు లబ్ధిదారులకు హామీ లేనిదే రుణాలు ఇవ్వలేమని చెబుతున్నారని, లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత, సంగండెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదల వెంకటేశ్వరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణచౌదరి, పట్టణ అధ్యక్షుడు అహ్మద్‌ఖాన్, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరె వరప్రసాద్‌రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సాయం అభినందనీయం



ప్రొజెక్టర్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో కెన్నడీ, దాత సుభానీ

కాకుమాను: విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సాయం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి కెన్నడీ అన్నారు. స్థానిక మండల పరిషత్ ఉర్దూ పాఠశాలలో గురువారం గ్రామానికి చెందిన దాత షేక్ సుభానీ దృశ్య శ్రవణ ప్రొజెక్టర్‌ను అందజేశారు. మరోదాత పోతినేని వేణు అందచేసిన టై, బెల్టులను విద్యార్థులకు ఎంఈవో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు బైరున్నీసాబేగం, దాతను సన్మానించారు. కార్యక్రమంలో అఫ్రోజాబేగం, ఎస్ఎంసి చైర్మన్ ముంతాజ్, ఉపాధ్యాయ సంఘ నాయకులు మోహన్‌రావు, భాస్కర్‌రావు,శ్రీనివాసరావు, యూసఫ్ ఖయ్యూం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శిల్పాచక్రపాణిరెడ్డిపై హత్యాయత్నం దారుణం

పొన్నూరు: నంద్యాలలో శిల్పా చక్రపాణిరెడ్డిపై మంత్రి భూమా అఖిలప్రియ వర్గీయుడైన మధు అనే రౌడీషీటర్ చేసిన హత్యాయత్నాన్ని స్థానిక వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. వైసీపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ భూమా అఖిలప్రియ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని రాష్ట్ర వైసీపీ లీగల్ సెల్ కార్యదర్శి బొనిగల రాజారావు డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ మారణాయుదాలు, తుపాకీ, బుల్లెట్స్ ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమావేశంలో వైసీపీ నాయుకలు తజ్ముల్‌బేగ్, డక్కుమళ్ళ రవి, సురేంద్రరెడ్డి, ఆకిశెట్టి గాంధీ, మొల్లా కరిమ్, వై.రామకృష్ణ, జె.లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

పెదనందిపాడు: రైతుల కోసం ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కె.మోహన్‌రావు అన్నారు. మండల పరిధిలోని రావిపాడు, గోగులమూడిలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఎల్ఇసి కార్డుల కోసం రెండు, అండర్-22ఎ దరఖాస్తుల కోసం 2 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ పున్నమరాజు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు విక్రయాల సుబ్బారావు, వీఆర్వో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	వివేకం
పీవీఎస్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	జయ జానకీ నాయక
సుబ్బరాయ	నక్షత్రం

చవితి వేడుకలకు సర్వం సిద్ధం



పత్రి విక్రయిస్తున్న వ్యాపారులు

పొన్నూరుటౌన్: వినాయక చవితి వేడుకలకు పట్టణ, మండలంలో విస్తృత ఏర్పాట్లు జరిగాయి. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఎకో ఫ్రెండ్లీ గణనాధుడు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాడు. ఆర్యవైశ్యకల్యాణ మండపం ప్రాంగణంలో 15 అడుగులు ఎత్తైన గణనాధుడిని మట్టి, గడ్డి, దూది, కర్రను ఉపయోగించి సర్వాంగ సుందరంగా నిర్మించారు. విగ్రహానికి సహజమైన రంగులు వినియోగించినప్పటికీ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలకు ధీటుగా మట్టి గణనాధుడు రూపు దిద్దుకోవటంతో చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ళలో ఆయా ప్రాంతాల నిర్వాహకులు ఇప్పటికే చవితి మండపాలను ఏర్పాటు చేసి పలు ఆకృతుల్లో రూపు దిద్దుకున్న గణనాధులను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లను చేశారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్‌సెంటర్ నుంచి ఎన్‌జి.రంగా విగ్రహం వరకు పత్రి విక్రయాలతో సందడిగా మారింది. పట్టణంలో ఎన్‌జిరంగా విగ్రహం వద్ద టీడీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వేలాది మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారుచేసి భక్తులకు ఉచితంగా అందచేశారు. పత్రి, మట్టి విగ్రహాల తయారీదారులకు వర్షం ప్రధాన అడ్డంకిగా మారింది. భారీ వర్షం కురవటంతో విక్రయదారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

వరిసాగును పరిశీలించిన విదేశీయులు



గోళ్ళమూడిపాడులో వరి పొలాలను పరిశీలిస్తున్న విదేశీయులు

పొన్నూరుటౌన్: మండలంలోని గోళ్ళమూడిపాడు గ్రామంలో వరిసాగును బుధవారం విదేశీయులు స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అమెరికాకు చెందిన వాల్కర్ అంబర్ట్, జాన్ నెపోలిటునో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మున్నిపల్లె, గోళ్ళమూడిపాడు గ్రామాల్లోని వరి సాగు అవుతున్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నారు మడి నుంచి కోత కోసి విత్తనం సేకరించేవరకు స్థానిక రైతులు అవలంభిస్తున్న పద్ధతులను వ్యవసాయ శాఖ అధికారులు తెలియచేశారు.రైతులను సేంద్రీయ పద్ధతుల విధానాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వ్యవసాయ కన్సల్‌టెంట్ కె.ఎల్.వరప్రసాద్, విత్తనవిభాగం డీడీఏ రాజ్‌కుమార్, కమిషనరేట్ డీడీఏ తిరుపతయ్య, ఐటీఏడీఏ రామ్మోహన్, స్థానిక ఏడీఏ సీహెచ్.తిరుమలాదేవి, పొన్నూరు, చేబ్రోలు ఏవోలు జె.శిరీషా, పి.సంధ్యారాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నర్రా కుటుంబానికి పలువురి పరామర్శ



పరామర్శిస్తున్న పొన్నూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు

పెదనందిపాడు: ఉప ఎంపీపీ నర్రా బాలకృష్ణ, ఎంపీపీ ముద్దన నగరాజకుమారిలను పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు గురువారం పరామర్శించారు. నర్రా సుబ్బరామయ్య చిత్రపటం వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐజీ పత్తిపాటి గౌతమ్‌కుమార్, మలినేని కళాశాలల చైర్మన్ మలినేని పెరుమాళ్ళ, కమ్యూనిస్టు నాయకులు రామారావు, పొన్నూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మట్టి వినాయకుని విగ్రహాలు వినియోగించాలి



చేబ్రోలు: వినాయక చవితి పండుగలో మట్టి వినాయకుడ్ని పూజకు ఉపయోగించే విధంగా ప్రజలకు విద్యార్థులు వివరించాలని చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కొత్తపల్లి హరిబాబు చెప్పారు. ఈ సందరంగా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రంలో కళాశాల కార్యదర్శి రావిళ్ళ వెంకటకృష్ణయ్య, డైరెక్టర్లు నిమ్మగడ్డ వెంకట్రావు, గొట్టిపాటి బాలమస్తానయ్య పాల్గొన్నారు.

ప్రత్తిపాడు వార్తలు

మలినేనిలో ఘనంగా ఫ్రెషర్స్ డే



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న చందు సాంబశివరావు

వట్టిచెరుకూరు: గుంటూరు సమీపంలోని మలినేని పెరుమాళ్ళు ఇంజనీరింగ్ కళాశాలలో సీనియర్ బీటెక్ విద్యార్థులు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులలో ఉత్తేజాన్ని నింపేందుకు ఫ్రెషర్స్ డే వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలక మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ మలినేని పెరుమాళ్ళు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ ఇంజనీరింగ్ విద్యార్థులు చెడు వ్యసనాల పాలు కాకుండా నైపుణ్యాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సంకల్పానికి నిర్మాణాత్మకమైన ఆలోచన, కృషి తోడైతే యువత సాధించలేనిదంటూ ఉండదని అన్నారు. మరొక విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త ఇస్రో, నాటో వంటి ప్రముఖ సంస్థలలో పని చేసిన అనుభవజ్ఞులు డాక్టర్ చందు సాంబశివరావు ప్రసంగిస్తూ విద్యార్థులు భావవ్యక్తీకరణ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూకనీసం రెండు అంతర్జాతీయ భాషలలో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ పాటిబండ్ల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ పోపూరి రమేష్‌బాబు, వివిధ శాఖల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. జాతీయ సమైక్యతను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమం పలువురి ప్రశంసలనందుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై చైతన్య వంతులు కావాలి

ప్రత్తిపాడు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ప్రతి ఒక్కరూ చైతన్య వంతులు కావాలని ప్రత్తిపాడు మండల విద్యాశాఖాధికారి రమాదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అప్‌లిఫ్ట్‌మెంట్ ఫర్‌రూరల్ పూర్ పీపుల్ సంస్థ ఆధ్వర్యంలో ప్రజా పర్యవేక్షణ కమిటి, సీఆర్‌ఎస్‌డి సంస్థల సహకారంతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అసెండా 2030 అనే అంశంపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముందుగా ప్రతి విషయంపై పూర్తి స్థాయిలో అవగాహన వుండాలన్నారు. ఆ తరువాత ముందుకు సాగితే ఏ కార్యమైనా సిద్ధిస్తుందన్నారు. కార్యక్రమ ఫెసిలిటేటర్ కే మోహనరావు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి ఏడు లక్ష్యాలపై ఆధారపడి వుందన్నారు. పేదరికం, ఆకలి నిర్మూలన, అందరికీ వైద్యం, సమ్మిళిత సమాన విద్య అందరికీ అందడం, పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం, శాంతియుత సమాజం మన ముందున్న లక్ష్యాలన్నారు. వీటి కోసం ప్రతి ఒక్కరూ చైతన్య వంతులు కావాలన్నారు. సంస్థ డైరెక్టర్ తురకా మంగయ్య మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను పేదల అజండాగా పేదల వద్దకు తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించేందుకు పర్యవేక్షణ కమిటీ పనిచేస్తుందన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రత్తిపాడు: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా రోటరీ క్లబ్ ఆఫ్ ప్రత్తిపాడు ఆధ్వర్యంలో స్థానిక అక్షయ విద్యాలయం మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ప్రత్తిపాడులోని ప్రధాన రహదారిలో గురువారం మట్టి ప్రతిమలను అక్షయ విద్యాలయం డైరెక్టర్ శ్రీవల్లి, రోటరీక్లబ్ ఆఫ్ ప్రత్తిపాడు అధ్యక్షుడు రాజుపాలెం కోటేశ్వరరావులతో పాటు పలువురు సభ్యులు పంపిణీ చేశారు. రోడ్డుపై వెళ్లే వారందరికీ మట్టి ప్రతిమలను అందించారు. ఈ సందర్భంగా శ్రీవల్లి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాల వలన అనేక రకాల సమస్యలు ఉత్పన్న మవుతాయన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే పూజిద్దాం

పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని ఎమ్మెల్యే, సంగండెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. టీడీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌జి.రంగా విగ్రహం వద్ద గురువారం మట్టి విగ్రహాల పంపిణీని ఎమ్మెల్యే చేతులు మీదుగా నిర్వహించారు. సంగండెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు సమకూర్చిన మట్టి విగ్రహాలను ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత చేతుల మీదుగా పంపిణీ జరిగింది. పట్టణానికి చెందిన వ్యాపారవేత్త జీఎంఎస్ గుప్త ప్రచురించిన వినాయక వ్రతకల్ప పుస్తకాలు, గోవును పూజించే విధానం పుస్తకాలను ఎమ్మెల్యే కుమార్తె వీరవైష్ణవి ఆవిష్కరించి మట్టి విగ్రహాలతో పాటు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, లక్ష్మీనారాయణచౌదరి, ఆరె ప్రసాద్, కారుమూరి ప్రకాష్, రాచపూడి విఘ్నేశ్వరరావు, జిఎంఎస్.గుప్త, కౌన్సిలర్లు దాసరి శ్రీను, అనిశెట్టి వీరబాబు, మహ్మద్‌గౌస్ తదితరులతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్, ఛైర్‌పర్సన్ డాక్టర్ హేమలత తదితరులు

చేబ్రోలులో.....

చేబ్రోలు: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు భక్తులు మట్టి వినాయక ప్రతిమలను మాత్రమే వాడాలని ఎమ్మెల్యే, సంగండెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు గ్రామంలో గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మండలకేంద్రమైన చేబ్రోలు, కొత్తరెడ్డిపాలెం, మంచాల, వేజండ్ల గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఐసీడీఎస్ అధికారులు గణపతి దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు నన్నపనేని కోటేశ్వరరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు వణుకూరి కొండారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు మద్ది నాగభూషణం, బొచ్చు సుధాకర్, చుండూరు మణికంఠ, టి.నరసింహారావు, టి.కిరణ్, వై.శ్రీనివాసరావు, రవి, పి.వెంకటేశ్వరరావు, వెంకటరమణ, రామ్‌గోపాల్, జి.శ్రీనివాసరావు, తోట రామయ్య, గ్రామ సర్పంచి తోట నాగమల్లేశ్వరి, సీడీపీవో మేరీభారతీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉమ, శ్రీదేవి, సాయిలీల, రాజేంద్ర, రామకృష్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చేబ్రోలులో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

నంద్యాలలో టీడీపీ గెలుపుపై కోత బెట్టింగ్

ప్రత్తిపాడు: రాష్ట్రంలో తీవ్ర ఉత్కంఠతకు తెరలేపిన నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ పూర్తయి ఓట్ల లెక్కింపుకు చేరే దశలో బెట్టింగ్‌లు బేజారుగా జరుగుతున్నాయి. ఈ ఎన్నికను అధికార తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష వైసీపీలు ఎంతో చాలెంజ్‌గా తీసుకున్నాయి. గెలుపుపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ లోపల అనేక రకాల అనుమానాలు వ్యక్తమవుతూనే వున్నాయి. ఈ తరుణంలో కోత బెట్టింగ్‌లు తెరపైకి వచ్చాయి. కేవలం గెలుపుపై టీడీపీ 100 రూపాయలు అయితే వైసీపీ 70 రూపాయలు ఇచ్చే విధంగా బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నాయి. టీడీపీకి ఐదు వేల మెజారిటీపై కూడా బెట్టింగులు జరుగుతున్నాయి. అయితే ఇవి నూటికి నూరు లెక్కన జరుగుతున్నాయి.

పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు మండలంలోని పత్తి పంటను వ్యవసాయ శాస్త్రవేత్తలు గురువారం పరిశీలించారు. డాట్ సెంటర్ కోఆర్డినేటర్ ఎం నాగేష్, శాస్త్రవేత్త జే సతీష్, వ్యవసాయ సంచాలకులు ఆర్ శ్రీనివాసరావులు ప్రత్తిపాడు ప్రాంతంలోని పలు గ్రామాలలో వున్న పత్తి పంటలను పరిశీలించారు. ఈ పంటలో గులాబీ రంగు పురుగు ఎక్కువగా వుండటాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. అలాగే అక్కడక్కడా తామర పురుగు కూడా వున్నట్లు గుర్తించారు. వీటి నివారణకు లార్విన్ ఎకరాకు 250 గ్రాములు, మరియు ప్రొఫినోఫాస్ 400 ఎంఎల్ చొప్పున పంటపై పిచికారి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో కృష్ణ, ఎంపీఈవో సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

పెదనందిపాడులో....

పెదనందిపాడు: పత్తిపైరులో గులాబీరంగు, పచ్చదోమ నివారణకు చర్యలు చేపట్టాలని లాంఫాం ఎరువాక శాస్త్రవేత్త డాక్టర్ ఎం.నగేష్ అన్నారు. మండల పరిధిలోని ఎబిపాలెం, వరగానిలో గురువారం పత్తి పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పైరు 50 రోజులు అయినందువల్ల గులాబీ రంగు ఉధృతంగా కనిపిస్తుందని, దీని నివారణకు 70 ఎంఎల్ పీపీఎం, వేప నూనె, లార్విన్ 250 ఎంఎల్ పిచికారీ చేయాలన్నారు.

నిరుద్యోగుల స్వయం ఉపాధికి రుణమేళా చేయూత



క్రెడిట్ క్యాంపు ప్రారంభ సభలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత తదితరులు

పొన్నూరు: నిరుద్యోగుల స్వయం ఉపాధి కల్పనకు రుణమేళా చేయూతనందిస్తుందని స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ క్రెడిట్ క్యాంప్ స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన క్రెడిట్ క్యాంప్‌ను డాక్టర్ సజ్జా హేమలత ప్రారంభించి మాట్లాడారు. బ్యాంక్‌ల ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులు సకాలంలో రుణాలు సద్వినియోగం చేసుకుని తిరిగి చెల్లించాన్నారు. తద్వారా మరొకరికి రుణాలు మంజూరుచేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు.

పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్లకు చెందిన దరఖాస్తుదారులు క్రెడిట్ క్యాంపులో పాల్గొని బ్యాంక్ అధికారులకు యూనిట్ల సమాచారాన్ని తెలియచేశారు. గతంలో ఆన్‌లైన్‌లో రుణాల కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ క్రెడిట్ క్యాంపులో 1685 మంది ఓబిఎంఎం వెబ్‌సైట్‌లో వివిధ కార్పొరేషన్ల కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారందరూ పాల్గొన్నారు. కాగా బీసీ కార్పొరేషన్ కింద 150, కాపు కార్పొరేషన్ 240, ముస్లిం మైనార్టీ 84, క్రిస్టియన్ మైనార్టీ 6, ఎస్సీ 239, ఎస్టీ 20 మందికి వెరసి 739 మందికి మంజూరయ్యాయి. సబ్సిడీ కింద రూ 4.70 కోట్లు మంజూరైంది. 739 యూనిట్లకు సుమారు రూ. 11 కోట్లు రుణాలు మంజూరయ్యాయి. ఈ రుణమేళా మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్ షేక్ ఇమామ్ పర్యవేక్షణలో క్రెడిట్ క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో స్క్రీనింగ్ కమిటీ సభ్యులు అలపర్తి చంద్రమోహన్, తోట ప్రసాద్, షేక్‌జాకీర్, ఆరె వెంకటరమణలతో పాటు జన్మభూమి కమిటీ ఛైర్మన్ పి.లక్ష్మీనారాయణచౌదరి, వార్డు కౌన్సిలర్లు షేక్ శిలార్‌బాషా, దాసరి శ్రీనివాసరావు, అనిశెట్టి వీరబాబు, మహ్మద్ గౌస్, కో-ఆప్షన్ సభ్యులు షేక్ కరిముల్లా, మున్సిపల్ ఆర్‌వో బి.సోమశేఖరయాదవ్, ఆర్‌ఐ బి.సాంబశివరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యా సంస్థల బంద్ విజయవంతం

భట్టిప్రోలు: కర్నూలులోని ప్రైవేటు విద్యా సంస్థ అధినేతపై విద్యార్థి సంఘం నాయకులు అకారణంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన ప్రైవేటు విద్యా సంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలకు రక్షణ కల్పించేలా చట్టాన్ని రూపొందించాలని మండలంలోని 12 ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించి నిరసనను తెలియచేశారు. భట్టిప్రోలులో విశ్వశాంతి, సిద్ధార్థ, మాతా కాన్వెంట్, టీఎంరావు, వెల్లటూరు, పెదలంక, పల్లెకోనలో, వెల్లటూరులోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు బంద్‌లో పాల్గొన్నాయి.

అంతటా వినాయక చవితి కోలాహలం

సిద్ధమైన బొజ్జ గణపయ్య ప్రతిమలు

రేపల్లె: తీరంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే పండుగల్లో తొలి పండుగ అయిన వినాయక చవితిని ఘనంగా చేసేందుకు పట్టణ, మండల గ్రామాల్లో ప్రజలు సిద్ధమయ్యారు. గ్రామానికొక విగ్రహం చొప్పున, పట్టణంలో వార్డుకొక విగ్రహం చొప్పున ఇప్పటికే చలువ పందిర్లు వేసి స్టేజీలు కట్టి సిద్ధం చేశారు. విజయవాడ, గుంటూరు, హైదరాబాద్ నుంచి వచ్చిన వినాయక విగ్రహాలను అయిదు నుంచి 20 వేల రూపాయల వరకు విక్రయించేందుకు వివిధ రకాల సైజుల్లో పట్టణంలోని ఏబీఆర్ డిగ్రీ కళాశాల, మసీదు, రాజ్యలక్ష్మి సెంటర్‌లో ఏర్పాటు చేశారు.

పట్టణం, మండల గ్రామాల్లోని ప్రజలు బుధవారం సాయంత్రం విగ్రహాలను ఊరేగింపుగా తమ తమ పందిళ్ళకు తీసుకెళ్ళారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 400 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో విగ్రహాల ధరలు ఒక్కసారిగా పెంచేశారు. విగ్రహాలు శివుడు, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నందీశ్వరుడి, తదితర దేవతలతో కూడిన విగ్రహాలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. దీనికి తోడు వర్షం తోడవటంతో విగ్రహాల కోసం కృష్ణాజిల్లా మోపిదేవి, చల్లపల్లి, అవనిగడ్డ, తెనాలి, గుంటూరు వెళ్ళి అధిక ధరలతో తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని భక్తులు ఆవేదన


చలువ పందిళ్ళకు వినాయక ప్రతిమలను తరలిస్తున్న భక్తులు

వ్యక్తం చేస్తున్నారు. పూల ధరలు కూడా అధికంగా ఉన్నాయని, ఒక్కో గజమాల రూ.500 నుంచి వెయ్యి రూపాయలు, కేజీ పూలు రూ.300లకు విక్రయిస్తున్నారు. ఇదిలా ఉంటే వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని కారుమబ్బులు పట్టి అడపాదడపా వర్షం కురవటంతో వినాయక ప్రతిమల యజమానులు ఆందోళన చెందుతున్నారు.

న్యూట్రిషన్ కౌన్సిలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళన

నిజాంపట్నం: ఐసీడీఎస్ ప్రాజెక్టులో న్యూట్రిషన్ కౌన్సిలర్‌గా విధులు నిర్వహిస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పల్లపట్ల లోని ఐసీడీఎస్ కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయానికి తాళాలు వేసి నిరసన తెలియచేశారు. సంవత్సరం క్రితం నుంచి పెండింగ్‌లో ఉన్న జీతాలను ఇవ్వాలని, జిల్లా స్థాయి అధికారులు న్యూట్రిషన్ కౌన్సిలర్ల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ నిరసన తెలియచేశారు. తమ సమస్యల పరిష్కారానికి పది గంటల నుంచి కార్యాలయాన్ని ముట్టడించి మధ్యాహ్నం వరకు నిరసన తెలియచేయటంతో స్థానిక సీడీపీవో అరుణ పోలీసు సిబ్బందికి సమాచారం అందించి కార్యాలయ నిర్వహణకు ఆటంకం



పల్లపట్లలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్‌ను ముట్టడించిన న్యూట్రిషన్ కౌన్సిలర్లు

కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మహిళలు రోడ్డుపైకి వచ్చి నిరసనను తెలియచేయటం సిగ్గుచేటన్నారు. భృతి సకాలంలో అందకపోతే ఎలా బతకాలన్నారు.

కార్యక్రమంలో శివపార్వతి, ప్రశాంతి, లక్ష్మీ, తులసి, తిరుపతమ్మ, రాణి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించండి: చైర్మన్ తాడివాక

రేపల్లె: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించాలని చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు శ్రీనివాసరావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ దివాకర్, టీడీపీ నాయకుడు గోగినేని పట్టాభిరామారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

రేపల్లె: క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని యూఎస్ఏ డాక్టర్ జగదీష్ అన్నారు. గురువారం స్థానిక ఎంసీఏ హాలులో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నారైస్ ఆఫ్ వర్జీనియా నోవా సహకారంతో కాన్సర్ వ్యాధిపై విశ్వ, విశాఖ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ఆరంభంలో గుర్తిస్తే నివారణ సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కె.వాసుదేవరావు, లక్ష్మీనారాయణ, పసి పాల్గొన్నారు.

నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

జిల్లా పరిషత్ సీఈవో వెంకట సుబ్బయ్య

రేపల్లె: ప్రభుత్వ లక్ష్యం మేరకు మండలంలోని గ్రామాల్లో నూరు శాతం మరుగుదొడ్లు


మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ సీఈవో వెంకట సుబ్బయ్య

నిర్మించే విధంగా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా పరిషత్ సీఈవో ఎస్.వెంకట సుబ్బయ్య అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయితీలో సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ కింద స్థలాలను సేకరించి పారిశుధ్య పరిరక్షణను సాధించాలన్నారు. పారిశుధ్యం, శానిటేషన్, తాగునీరు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, సూపరింటెండెంట్ దేవిశ్రీ ప్రసాద్ తెలిపారు.

రైతుల సమస్యలపై అర్జీల స్వీకరణ

నిజాంపట్నం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని గురువారం గుర్నాధనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అబ్దుల్ వహిద్ గ్రామాల్లోని రైతుల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. రైతు సమస్యల ప్రక్షాళన చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు విధాలుగా కృషి చేస్తోందన్నారు. రైతులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు, రైతులు, ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

నగరం: క్రీడాకారులకు ప్రోత్సాహం కలిగించేందుకు పాఠశాల పూర్వ విద్యార్థులు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక శ్రీమత్తి రత్తయ్య స్మారకోన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు(2002 బ్యాచ్‌కు చెందిన) వేకనూరి స్వామి వెంకయ్య, వడ్డి సోమశేఖర్‌లు ఖోఖో, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన


విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు


తేజశ్రీ, మౌనికలకు 450 రూపాయల చొప్పున నగదు బహుమతులు అందచేశారు. పాఠశాల మరో పూర్వ విద్యార్థి పామర్తి చంద్రకాంత్ 10వ తరగతి టాపర్‌లకు రూ.750 చొప్పున నగదు బహుమతులు అందించారు.

కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెలివల సూర్యనారాయణ, పీఈటీలు పూషడపు సాయిబాబు, సూర్య ప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వర్షంతో రైతన్నల్లో హర్షం

కళకళలాడుతున్న పంటలు

రేపల్లె: వరుణ దేవుడు కరుణించడంతో తీరప్రాంతంలో గత రెండు రోజుల నుంచి వర్షం కురవటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉదయం నుంచి వర్షం కురవటంతో నాట్లు వేసిన పొలంకు ఈ వర్షం ఎంతోమేలు చేస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మెరక ప్రాంతాల్లో ఉన్న నారుమడులు, నాట్లు వేయాల్సిన భూముల్లో కూడా వర్షపు నీరు, పంట కాల్వల నీరు ఏకమై సమృద్ధిగా పొలాల్లోకి ప్రవహించడంతో అన్నదాతల మోములో ఆనందం వెల్లుబుకుతోంది.


కారుమబ్బులతో మేఘావృతమైన ఆకాశం


పచ్చగా కళకళలాడుతున్న పంట పొలాలు

దిగువ ప్రాంతాలు సైతం సాగునీరు సరఫరా కావడంతో ఈ సంవత్సరం గతంతో పోల్చుకుంటే రైతులకు కొంతమేర ఊరట కలుగుతోంది. వర్షాలు పడి సాగు అనుకూలంగా ఉండటంతో ఆయా గ్రామాల్లోని పెద్దలు, యువకులు గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ధూళిపాళ్ళ(సత్తెనపల్లిరూరల్): అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సత్తెనపల్లి అగ్నిమాపక కేంద్ర అధికారి పి రామకృష్ణారావు అన్నారు. అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని ధూళిపాళ్ళ సమీపంలోని దొడ్ల డెయిరీలో గురువారం అగ్ని ప్రమాదాలు, నివారణ పద్ధతులపై కార్మికులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ తగు జాగ్రత్తలు తీసుకుంటే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చన్నారు. పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు నివారణ కొరకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అగ్ని ప్రమాదాలపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

చవితి వేడుకలకు సర్వం సిద్ధం



తాలూకా సెంటర్‌లో పత్రి ,ఇతర వస్తువుల విక్రయాలు జరుపుతున్న దృశ్యం

సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణ, మండలంలో శుక్రవారం నుంచి జరగనున్న వినాయకచవితి వేడుకలను సర్వం సిద్ధమయ్యారు. దీంతో పల్లెలు, పట్టణాలు చవితి వేడుకలకు విగ్రహాల కొనుగోళ్ళు, వేడుకలకు మైకులు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు వేడుకల నిర్వహణకు వార్డుల వారీగా చందాలు కూడా వసూలు చేశారు. పట్టణంలోని పలు కూడళ్ళల్లో చవితి వేడుకలను వేలాదిరూపాయలు నుండి లక్షలాదిరూపాయల వరకు ఖర్చు ఎట్టేందుకు సైతం యువకులు, నిర్వాహకులు వెనుకాడడం లేదు. పట్టణంలోని గడియారం స్తంభం సెంటర్‌లో గురువారం వినాయకచవితి విగ్రహాల విక్రయాలు, పత్రి అమ్మకాలతో కిటకిట లాడింది. అనుకున్న పనులు నెరవేర్చుకోవడం సిద్ధి , అందరికి ఆనందం కలిగించేలా వ్యవహరించడం బుద్ధి, అందుకే సిద్ధి, బుద్ధి సమేత వినాయకుడంటే అందరికి ప్రీతి. చిన్నపిల్లల నుండిపెద్దల వరకు అందరూ ఇష్టపడి గణనాధుడుణ్ణి పూజించుకునే పర్వదినం వినాయక చవితి. మిగతా పండుగలకు, వినాయకచవితికి తేడా ఉంటుంది. చవితి నాడు ప్రతి ఇంట గణేష్ ప్రతిమలను నెలకొల్పి పూజిస్తారు. ఏడాది మొత్తానికి పండుగల వ్యాపారంతో పోలిస్తే వినాయకచవితి అత్యధిక విక్రయాలు నమోదవుతుంటాయి. ఇక్కడ ఏర్పాటుచేసే విగ్రహాలు ఒక్కొక్కటి వాటి పరిణామలను బట్టి రూ 1000 నుండి రూ50వేల వరకుఉంటాయి.

స్టేడియాన్ని అభివృద్ధి చేయాలి : స్పీకర్



రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న స్టేడియం అభివృద్ధి పనులపై శాప్ అధికారులతో మాట్లాడుతున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

సత్తెనపల్లి: సత్తెనపల్లి నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేసే విధంగా స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు శాప్ అధికారులకు సూచించారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న స్టేడియాన్ని, భవనాలను ఆయన గురువారం శాప్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్టేడియం అభివృద్ధికి అవసరమైన నిధులను తాను మంజూరు చేయిస్తానని స్పీకర్ అన్నారు. ప్రస్తుతం స్టేడియం ప్రాంతంలో ఉన్న భవనాలు, ప్రదేశాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టేడియం నిర్మాణపు పనులు ఎప్పుడు ప్రారంభించారని ఆయన అధికారులను ప్రశ్నించగా 2014 లో నిర్మాణపు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. స్టేడియం అభివృద్ధికి రెండు కోట్ల రూపాయల నిధులు ఉన్నప్పటికి పనులు నత్తనడకన సాగటం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు, ఖర్చుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైల్వేస్టేషన్ రోడ్డులోనే చెరువు అభివృద్ధి, స్టేడియం అభివృద్ధి , వావిలాలఘాట్ అభివృద్ధి పనులన్నీ పక్కనే, పక్కనే ఉండటంతో ఇక్కడ ప్రాంతానికి మంచి ప్రాధాన్యత లభిస్తుందన్నారు. అందుకు తగ్గట్టుగా పనులు జరగాలన్నారు. నియోజకవర్గానికి క్రీడాశాఖ తరపున వచ్చే నిధులు సరిపోకపోతే తాను 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తామన్నారు. స్టేడియం డిజైనింగ్‌లో స్థలం వృధాకాకుండా సక్రమంగా వినియోగించుకునేలా తయారు చేయాలన్నారు. స్టేడియంలోని పెవిలియన్ భవనం, ఇండోర్ స్టేడియం సక్రమంగా నిర్మించాలని, ముందుగా జంగిల్ క్లియరెన్స్ చేసి హద్దులను గుర్తించాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల చుట్టూ ఉన్న పిచ్చిచెట్లను కూడా తొలగించాలన్నారు. ఆయనతో పాటు మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, మస్తాన్‌వలి, వక్కంటి అజయ్ తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణాల పరిశీలన

ముప్పాళ్ళ: మండలంలోని గోళ్ళపాడు, కుందురువారిపాలెం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ గృహాలను హౌసింగ్ ఏఈ రాజశేఖరరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. గృహ నిర్మాణాలు పూర్తయిన వారికి వెంటనే బిల్లులను అకౌంట్‌లో జమ చేస్తున్నామన్నారు.

పరివర్తనకు బియ్యం అందజేత

సత్తెనపల్లి: పరివర్తన పాఠశాలలో గురువారం రుద్రవరం గ్రామానికి చెందిన బొల్లా వెంకటప్పయ్య, శ్యామలాదేవిల మనుమడు యక్షిత్‌సుహాస్ పుట్టినరోజు సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి 25 కేజీల బియ్యాన్ని అందించారు.

కేజీబీవీల్లో డిజిటల్ తరగతులు

సత్తెనపల్లి: కస్తూర్బాగాంధీ (కేజీబీవీ)లను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇప్పటికే సర్వశిక్ష అభియాన్ అంటేనే కేజీబీవీలు గుర్తుకు వచ్చేటంతగా వాటి ప్రాధాన్యం పెరిగిపోయింది. దీంతో బాలికలు వాటిలో చేరేందుకు పోటీ పడుతున్నారు. తల్లి దండ్రులు కూడా బాలికలను పోటీపడి చేర్పిస్తున్నారు. సత్తెనపల్లి, ముప్పాళ్ళ, క్రోసూరు, అచ్చంపేటలలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. ప్రతి విద్యాలయంలో పోటీ ప్రపంచానికి దీటుగా సాంకేతిక పరిజ్ఞానంతో బోధన చేయించాలనే ఉద్దేశ్యంతో డిజిటల్ తరగతులను ఏర్పాటు చేయిస్తున్నారు. ఇప్పటికే ఆయా పాఠశాలలకు ఎల్‌సీడీ ప్రొజెక్టర్ అందజేశారు. ఆరోగ్యం కోసం ఆటలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందుకోసం ప్రతి పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్, ప్రతి బాలికకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ షూస్ కూడా సరఫరా చేస్తున్నారు. ప్రయోగాత్మక విద్యను అందించటం కోసం సైన్స్ ల్యాబ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. అవసరమైన సైన్స్ పరికరాలు విద్యాలయాలకు పంపిణీ చేస్తున్నారు. కెజిబివిల్లో వసతులు, బోధనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది.

ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలి





పట్టణంలో ప్రైవేటు పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సత్తెనపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శన, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

సత్తెనపల్లి: విద్యా సంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సత్తెనపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం పట్టణంలో ప్రదర్శన, తాలూకా సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ కొన్ని సంఘాల నాయకులు విద్యాసంస్థల యజమాన్యాలపై, ఉపాధ్యాయులపై కక్ష సాధించటం తగదన్నారు. సంఘాల ముసుగులో అసాంఘిక శక్తులు విద్యా సంస్థలను భయభ్రాంతులకు గురిచేయటం తగదన్నారు.

ఇటీవల కర్నూలులోని ఒక ప్రైవేటు పాఠశాలలో విద్యా సంఘాలు దౌర్జన్యం చేశాయని, వారిపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఐ శ్రీధర్, అధ్యక్షుడు భవనం నాగిరెడ్డి, నాయకులు జ్ఞానేంద్రరెడ్డి, వెంకటరామిరెడ్డి, అబ్బూరి సత్యనారాయణ, లలితబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

పత్తిచేలో నీటి నిల్వలను బయటకు పంపాలి

వ్యవసాయాధికారి నరేంద్రబాబు



సత్తెనపల్లిరూరల్: తరచుగా కురుస్తున్న వర్షాలకు పత్తిచేలల్లో నిలిచిన నీటిని తక్షణమే బయటకు పంపాలని ఏవో నరేంద్రబాబు అన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల పత్తి ఆకులు ఎర్రగా మారి, పూత కూడా తక్కువగా వస్తుందన్నారు. దీని నివారణకు 25 కేజీల యూరియా, 10 కేజీల పొటాష్‌ను పైపాటుగా పొలంపై చిమ్మాలన్నారు. దీంతోపాటు ఎకరానికి పొటాషియం నైట్రేట్ కేజీ, ఫార్ములా-4 1.5 కేజీలు, మెగ్నీషియం సల్ఫేట్ ఒక కేజీ కలిపి పైపాటుగా చిమ్మాలన్నారు. పై పద్ధతులు పాటిస్తే పత్తి పంటను వర్షం నుంచి కాపాడుకోవచ్చన్నారు.

కూరగాయల ధరలు

టమాటా - 50, వంకాయ-30, బెండకాయ - 18, బీరకాయ - 20, 22, కాకరకాయ - 24, 29, పచ్చిమిర్చి - 28, క్యారెట్ - 52, క్యాబేజి- 18, గోరుచిక్కుడు - 20, దోసకాయ - 16, పొట్లకాయ - 15, క్యాలీఫ్లవర్ - 30, బంగాళదుంప - 16, బీట్‌రూట్ - 27, కీరదోస - 23, క్యాప్సికం -52, బీన్స్ - 62, చిక్కుడుకాయ - 34,చామదుంప - 26, దొండకాయ - 12, 26, ఉల్లిగడ్డలు - 21, అరటికాయ - 5, 6, మునగకాయ - 6, 7, ఆకుకూరలు కట్ట - 5 రూపాయలు

సినిమా గైడ్

శ్రీలక్ష్మి టాకీస్	నేనే రాజు నేనే మంత్రి
ఈశ్వరసాయి	ఆనందో బ్రహ్మ
సాయికృష్ణ	జయ జానకి నాయక
నాజ్(పేరేచర్ల)	వివేకం

మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి

స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు



మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

సత్తెనపల్లి: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ఈ నెల 25 వ తేదీ శుక్రవారం వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణం లోని అమరావతి బస్టాండ్ సెంటర్‌లో గురువారం డాక్టర్ కోడెల సత్యనారాయణ ఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలు వాడకం వల్ల సమాజానికి, ప్రకృతికి నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. మట్టితో తయారుచేసిన వినాయకులను ప్రతిష్టించటం ద్వారా పర్యావరణాన్ని కాపాడినవారవుతామన్నారు. నేటి ఆధునిక యుగంలో మానవాళి మనుగడకు ప్రశ్నార్థకంగా మారుస్తున్న ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారుచేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయటం ద్వారా ఆ నీరు విషతుల్యంగా మారుతుందని, విగ్రహాలు కరగటానికి కొన్ని నెలలు పడుతుందన్నారు. జీవులన్నింటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపటం ద్వారా మానవవాళికి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అందుకే ప్రతిఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలన్నారు. పోటీపడి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయటం వల్ల చందాలు కూడా ఎక్కువగా ఇవ్వాల్సి వస్తుందన్నారు. పూజ చేయటం మంచిదేకానీ ఆర్భాటాలు చేయటం మంచిదికాదన్నారు. భక్తితో పూజలు చేయాలే తప్ప ఆర్భాటాలు అనవసరమన్నారు. పోటీపడి ఉత్సవాలు చేయటం వల్ల ఖర్చులు కూడా పెరుగుతాయన్నారు. పలువురికి మట్టి వినాయక ప్రతిమలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, టిడిపి పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, నాయకులు మస్తాన్‌వలి, సయ్యద్ పెదకరిముల్లా, రామనాటి రామచంద్రరావు, అట్లూరి ధనలక్ష్మీ కోటేశ్వరరావు, దేవతి శివప్రసాద్, బత్తుల చంద్రశేఖర్, పోతుగంటి రామకోటేశ్వరరావు, వై శ్రీనివాస్, భీమినేని వందనాదేవి, ఎం రమణ, లోకేశ్వరరావు, రాజేశ్వరి, మోహన్‌నాయక్, పురుషోత్తంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామసభలను ఉపయోగించుకోవాలి



నార్నెపాడు గ్రామసభలో దరఖాస్తులను పరిశీలిస్తున్న తహశీల్ధార్ జి సుజాత

ముప్పాళ్ళ: రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని అన్నదాతలు ఉపయోగించుకోవాలని తహసీల్దార్ జి సుజాత అన్నారు. మండలంలోని నార్నెపాడు గ్రామంలో రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ గురువారం నిర్వహించారు. గ్రామసభలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కృష్ణకుమార్ మాట్లాడుతూ సర్వేలకు సంబంధించి దరఖాస్తులు వచ్చిన వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టామన్నారు. గ్రామసభలో ఆర్ఐలు సత్యం, శ్రీనివాసరావు, వీఆర్వోలు సంజీవరావు, వెంకయ్య, రస్‌కిన్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి



ముప్పాళ్ళ: మండలంలో జరిగిన అభివృద్ధిని ప్రజల దృష్టికి తీసుకెళ్ళాలని ఎంపీపీ సీహెచ్ ఉమాదేవి, మండల టీడీపీ అధ్యక్షుడు నలబోతు పాపారావులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ ఛాంబర్‌లో టీడీపీ నాయకుల సమావేశం గురువారం జరిగింది. సమావేశంలో గ్రామాల్లో ఈ మూడేళ్ళ కాలంలో జరిగిన అభివృద్ధి పనులు కరపత్రాలను తయారుచేసి ప్రజల దృష్టికి తీసుకెళ్ళాలని వారు అన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు రాయపాటి కోటయ్య, గుర్రం నరేంద్ర, మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాయిడి పూర్ణయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా విజయలక్ష్మి జన్మదిన వేడుకలు



పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న డాక్టర్ పూనాటి విజయలక్ష్మి

సత్తెనపల్లి: సేఫ్ మందుల కంపెనీ ఎండీ, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కుమార్తె, తెలుగు మహిళా నాయకురాలు డాక్టర్ పూనాటి విజయలక్ష్మి పుట్టినరోజు వేడుకలను గురువారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విజయలక్ష్మి కేక్‌ను కట్‌చేసి అభిమానులకు పంపిణీ చేశారు. టీడీపీ పట్టణ అధికార ప్రతినిధి జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆమె అన్నదానం చేశారు. పరివర్తన పాఠశాలలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు కందిమళ్ళ రజని, కౌన్సిలర్లు తోట అంబికా, అట్లూరి ధనలక్ష్మీ, కో-ఆప్షన్ సభ్యురాలు గుజ్జర్లపూడి వినోదిని, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు ఎ ఏడుకొండలు, కార్యదర్శి శెట్టి ఆనంద్, నాయకులు షేక్ మస్తాన్‌వలి, ఎల్ రవి, మోహన్‌నాయక్, రాతంశెట్టి మహాలక్ష్మీ, జింకా విజయలక్ష్మీ, బోడెంపూడి రాజేశ్వరి, తెల్లపాటి రాములు, జి భారతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్‌కు మార్కింగ్

ముప్పాళ్ల: మండలంలోని గోళ్ళపాడులో ఆర్వో ప్లాంట్ నిర్మాణానికి ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రామారావు గురువారం మార్కింగ్ ఇచ్చారు. ప్రజలకు తక్కువ ధరకు శుద్ధ జలాన్ని అందించేందుకు 2 లక్షల రూపాయలు నిర్మాణానికి మంజూరయ్యాయని తెలిపారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహనన

మండలంలోని నార్నెపాడులోని ఎంపీపీఎస్ పాఠశాల (ఎల్ఈ) చేతుల పరిశుభ్రతపై గురువారం ఐటీడీఏ మండల కో-ఆర్డినేటర్ రవికుమార్ విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

సత్తెనపల్లిరూరల్: మండల ప్రజలందరూ వినాయకచవితి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, ఉప ఎంపీపీ కొరబండి మస్తాన్‌రావు, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, జిల్లా పార్టీ కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, తెలుగుయువత మండల అధ్యక్షుడు మక్కపాటి రవిచంద్రలు గురువారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. మండల ప్రజలకు వారు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

రెవెన్యూ గ్రామ సభకు 55 దరఖాస్తులు

అబ్బూరు, భీమవరం(సత్తెనపల్లి రూరల్): మండలంలోని అబ్బూరు, భీమవరం గ్రామాల్లో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభ జరిగింది. ఆయా గ్రామాల్లో రైతుల వద్ద నుంచి వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్ శంకరబాబు స్వీకరించి వాటిని పరిశీలించారు. అబ్బూరులో అడంగల్ కొరకు 33, కౌలు రైతు గుర్తింపుకార్డు కోసం 2, 22- ఎ లిస్టులో సర్వే నెంబర్ తొలగింపునకు 1, భీమవరంలో అడంగల్ నమోదుకు 15, అడంగల్‌లో భూస్వభావం మార్పునకు 1, భూమి సర్వే కొరకు 1, పొజిషన్ సర్టిఫికెట్ కోసం 1, చుక్కల భూములకు సంబంధించి ఫారం-3 కొరకు 3 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కట్టా రమేష్, కొల్లు విజయమ్మ, ఎంపీటీసీలు గొర్రెపాటి సుశీల, బలుసుపాటి లీలమ్మ, సాగునీటి సంఘం అధ్యక్షుడు గరికపాటి చిన్న నరసింహారావు, మార్కెట్‌యార్డు కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ మదమంచి నరసింహారావు, టీడీపీ నేతలు కొల్లు మల్లేశ్వరరావు, దార్ల వెంకటరావు, గరికపాటి శ్రీను, ఒంటిపులి సాంబశివరావు, వీఆర్వోలు సుబ్బారావు, వేదాంతరావు, రమాదేవి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ శంకరబాబు

మూడు ఎక్స్‌కవేటర్లు సీజ్


మాట్లాడుతున్న విజిలెన్స్ మైనింగ్ ఏడీ శ్రీనివాసరావు

మున్నంగి(కొల్లిపర): మండల పరిధిలోని మున్నంగి కృష్ణానది రేవులో విజిలెన్స్ అధికారులు గురువారం అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇసుక అక్రమంగా తీస్తున్న మూడు యంత్రాలను స్వాధీనపర్చుకున్నారు. మైనింగ్ ఏడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇసుకను అనుమతులు ఇచ్చిన రేవుల్లోనే తవ్వాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక తీయాలని ఆదేశించారు. ఇసుక రేవుల్లో అక్రమంగా యంత్రాలు ఉపయోగిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టపరంగా వారిపై కేసు నమోదు చేయనున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ ఇసుకరేవుల్లో ఇసుక తొలగింపు కూలీలు ద్వారానే అనుమతులు ఇచ్చామే గాని ఎక్స్‌కవేటర్లకు అనుమతి ఇవ్వ లేదని స్పష్టం చేశారు. రీచ్‌ల్లో ఇసుక మాఫియా జరుగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మించి ఇసుకకు వసూళ్లు చేస్తే వారిపై చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. తనిఖీలో మైనింగ్ ఏజీ కిశోర్, మైనింగ్ సర్వేయర్ నాగలక్ష్మి, తహసీల్దార్ వెంకటరమణమూర్తి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

రుణమేళాకు 358 మంది హాజరు


కొల్లిపరలో రుణమేళా నిర్వహిస్తున్న అధికారులు

కొల్లిపర: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన రుణమేళాకు 358 మంది హాజరైనట్లు ఎంపీడీవో విజయాలక్ష్మణ్ తెలిపారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, కాపు, కుమ్మరి, నాయీబ్రాహ్మణ, మైనార్టీల అభ్యర్థులు 1403 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. హాజరైన అభ్యర్థుల నుంచి పూర్తి సమాచారం సేకరించినట్లు తెలిపారు. అర్హులను గుర్తించి ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూదనరెడ్డి, కొల్లిపర సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ సిండే, మున్నంగి కెనరా బ్యాంక్ మేనేజర్ మార్కొండేయులు, అత్తోట ఎస్‌బీఐ మేనేజర్ ఇందిరాప్రియ, కొల్లిపర ఎస్‌బీఐ మేనేజర్ చక్రధర్, కొల్లిపర జీడీసీసీ బ్యాంక్ మేనేజర్ జి. మధుసూదనరాజు తదితరులు పాల్గొన్నారు.

రుణమేళాకు విశేష స్పందన..

తెనాలి టౌన్ : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన రుణమేళాకు విశేష స్పందన లభించింది. 700 మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారని ఇన్‌చార్జి ఎంపీడీవో దేవరపల్లి వీరయ్య చెప్పారు. దరఖాస్తు దారులను ఇంటర్వ్యూలు నిర్వహించి ఆయా బ్యాంకులకు కేటాయించామన్నారు. లబ్ధిదారుల జాబితాను సంబంధిత కార్పొరేషన్‌కు అప్‌లోడ్ చేశామని, రుణాలను సద్వినియోగం చేసుకుని సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు. ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు, జడ్పీటీసీ సభ్యురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, బ్యాంకు మేనేజర్లు, వివిధ కార్పొరేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.


జై జై గణేశ..

కోలాహలంగా వినాయకచవితి వేడుకలు
పత్రి, సామగ్రి కొనుగోళ్లతో మార్కెట్ కిటకిట
పూజలకు తరలిన గణనాథుల విగ్రహాలు



పూజలకు కొలువుతీరిన రంగురంగుల వినాయకులు, ప్రత్యేక ఆకర్షణలో ఉల్లి గణపతి


మత్స్య గణపతి


బాహుబలి గణపతి


వీణ గణపతి

తెనాలి అర్బన్ : వినాయక చవితి పూజలకు పత్రి, సామగ్రి కొనుగోలుదారులతో పట్టణం గురువారం కోలాహలంగా మారింది. మార్కెట్ సెంటర్‌లో భారీ సంఖ్యలో ప్రజలు విగ్రహాలను, పూలు, పూజ సామగ్రి కొనుగోలు చేశారు. గణనాథుని ఘనంగా కొలిచేందుకు రకరకాల విగ్రహాలను కొనుగోలు చేసి భక్తులు వాహనాలపై తరలించారు. పట్టణంలోని సుల్తానాబాద్, చెంచుపేట తదితర ప్రాంతాలలో రంగురంగుల వినాయకుడి విగ్రహాలను విక్రయించారు. అడుగు సైజు నుంచి 20 అడుగుల ఎత్తు విగ్రహాల వరకు తయారు చేసి అందుబాటులో ఉంచారు. వినాయక చవితి పురస్కరించుకుని వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల వద్ద నిజాంపట్నం కాల్వ ఒడ్డున భారీ గణపతి విగ్రహాన్ని రంగులతో తీర్చిదిద్దారు. గణపతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు బస్టాండ్ నుంచి విగ్రహం వరకు రహదారికి ఇరువైపులా విద్యుద్దీపాలతో అలంకరించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు విశాలమైన వేదికలు, రంగు రంగుల విద్యుద్దీపాలతో పందిళ్లు నిర్వాహకులు నిర్మించారు. ప్రజలకు పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా పలు స్వచ్ఛంద సంస్థలు మట్టితో చేసిన విగ్రహాలను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రకృతి రంగులతో గణనాథులను ముస్తాబు చేశారు. పట్టణంలో పలు ప్రాంతాలలో చవితి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరిపేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పట్టణంలో ఏటా భారీ సంఖ్యలో విగ్రహాలు ఏర్పాటు చేసి మూడు రోజుల నుంచి పది రోజులు వరకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు గణేష్ యువజన భక్త బృందాలు ఏర్పాట్లు చేశాయి. మెయిన్‌రోడ్డు, చెంచుపేట, బోసురోడ్డు, రైతు బజారు వద్ద పత్రి అమ్మకాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

భారీ వర్షంతో ఏర్పాట్లకు ఆటంకం..

గురువారం కురిసిన భారీ వర్షం కారణంగా వినాయక చవితి ఏర్పాట్లకు ఆటంకం ఏర్పడింది. బోసురోడ్డులో రైతు బజారు వద్ద భారీ వర్షం కారణంగా మురుగు కాల్వలు పొంగి ప్రవహించాయి. దీంతో ఇక్కడ రహదారులు జలమయం అయ్యాయి. రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన పత్రి అమ్మకాల నిర్వాహకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

వినూత్నంగా ఉల్లి గణపతి..

తెనాలి కల్చరల్ : వినాయక చవితి పురస్కరించుకుని పట్టణానికి చెందిన మహిళ ముంతా అరుణదేవి ఉల్లి గణపతిని రూపొందించారు. మూడు ఉల్లి పాయలను ఉపయోగించి కమలంపై ఆశీనులైన గణపతిని సృజనాత్మకంగా రూపొందించారు. పెరుగుతున్న ఉల్లి ధరలను తగ్గించాలని వేడుకుంటూ ఉల్లి ప్రతిమను తయారు చేసినట్లు తెలిపారు.

మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి..

కొల్లిపర : మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ఎంఈవో ఆరిమండ బసవకుటుంబరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బసవకుటుంబరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు పూజించటం మంచిదన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని మట్టి విగ్రహాలను విద్యార్థులకు ఉచితంగా ఇవ్వటానికి ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని కోరారు. కార్యక్రమంలో మున్నంగి, పిడపర్రు, పిడపర్తిపాలెం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీర్రాజు, వహీదాబేగం, దీపలత, ఇబ్రహీం, శిఖనం ప్రసాద్ పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మున్నంగిలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

దొంగతనం కేసు నమోదు

తెనాలి క్రైం : పట్టణ బస్టాండ్ వంతెన వద్ద ఓ బార్ అండ్ రెస్టారెంట్‌లో గుమస్తా బుధవారం రాత్రి కౌంటర్ నుంచి రూ.2.40 లక్షలతో పరారీ అయినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. బార్ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

రిటన్స్ దాఖలుకు నేడు తుది గడువు

తెనాలి టౌన్ : జీఎస్టీ చట్టం కింద మొదటి రిటన్స్‌ను దాఖలు చేసేందుకు శుక్రవారం తుది గడువు అని అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ గురువారం తెలిపారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ పొందేందుకు ఈ నెల 28వ తేదీ వరకు గడువు ఉంటుందన్నారు. వ్యాపారులు విక్రయాలకు సంబంధించి బిల్లులు జారీ చేయాలని, జారీ చేయని వారు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే మూడు రోజుల్లోగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అందుతుందని చెప్పారు.

తెనాలి రైతు బజారులో
కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-44, వంకాయ-24, బెండ-18, మిర్చి- 16, కాకర-24, బీర-20, క్యాబేజి- 24, క్యారెట్-48, దొండ-20, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-32, గోరుచిక్కుడు-26, దోస-10, సొర-8, పొట్ల-6, అరటి(1)-5, చామ-28, పెద్దచిక్కుడు-34, ములక్కాయ-6, ఆకుకూర-కట్ట-4, బీట్ రూట్- 26, కీర-24, బీన్స్-60, క్యాప్సికం-48, నిమ్మకాయలు (డజను)-15



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 5.00 గంటలకు అభిషేకం, 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- వివేకం, **స్వరాజ్**-నిన్నుకోరి, **వీనస్**-నక్షత్రం, **గెయిటీ** -బాషా, **ప్రియ-** ఫిదా, **శ్రీప్రియ** - లై, **అలంకార్** - ఖైదీరుద్రయ్య, **లక్ష్మి-** ఆనందోబ్రహ్మ, **శ్రీలక్ష్మి** - జయ జానకి నాయక, **సంగమేశ్వర**- నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర**- విఐపి-2

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ





మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న చైర్మన్ వెంకట్రావు, వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల అధ్యాపకులు





బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ, మట్టి విగ్రహాలు అందజేస్తున్న మోహనకృష్ణ

తెనాలి కల్చరల్ : వినాయక చవితి పురస్కరించుకుని పట్టణంలోని పలు కూడళ్లలో వివిధ ఆధ్యాత్మిక, సేవా, విద్యా సంస్థల ఆధ్వర్యంలో గురువారం పట్టణ ప్రజలకు ఉచిత వినాయక ప్రతిమలను భారీగా పంపిణీ చేశారు. స్థానిక గాడిబావి సెంటర్ హర్ష ట్రేడర్స్ వద్ద ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 2500 విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ అశోక్‌కుమార్ పాల్గొన్నారు. సొసైటీ కార్యదర్శి ఎం.భానుమతి, కోశాధికారి ఎస్‌బీ ఈశ్వరరావు, నాళం శ్రీమన్నారాయణ, వెలగా సుభాష్ చంద్రబోస్ దాతలు కృష్ణచైతన్య, వంశీకృష్ణ, సీహెచ్ సత్యకుమార్, కె.వెంకటేశ్వరరావు, బాబుప్రసాద్ పర్యవేక్షించారు. వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో విద్యార్థులు భక్తులకు వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. రసాయనాల వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, ఏవో సుగుణ, పీజీ కోర్సుల డైరెక్టర్ నన్నపనేని సూర్యకుమారి, అరుణ్‌కుమార్, గంగాధర్, బుజ్జిబాబు, కృపావాణి, ఝాన్సీరాణి, సౌజన్య, మధుసూదన్ పాల్గొన్నారు. వైకుంఠపురం దేవస్థాన ప్రాంగణంలో మహేంద్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. దేవస్థాన ఈవో శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ జొన్నాదుల మహేష్, నారాయణం రాజగోపాలాచార్యులు, ఆనంద్, సుశీల తదితరులు పాల్గొన్నారు. శివాజీ చౌక్ వద్ద కమ్మెల మోహనకృష్ణ మిత్ర మండలి ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మోహన్‌కృష్ణ, కోటి, యశ్వంత్, గోపి, బాలు, తరుణ్‌లు పాల్గొన్నారు. బ్రాహ్మణ పరిషత్ కార్యాలయంలో పరిషత్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శిష్టా శ్రీనివాసరావు, పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట రామగోపాల్, పురుషోత్తమశర్మ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమర్థంగా నాట్లు

పీసీ చైర్మన్ మురళీకృష్ణ



మాట్లాడుతున్న పీసీ చైర్మన్ మురళీకృష్ణ, అధికారులు

తెనాలి రూరల్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమర్థంగా పని చేయడంతో ఈ ఏడాది తక్కువ నీటితో కృష్ణా పశ్చిమ డెల్టాలో ఎక్కువ విస్తీర్ణంలో వరి నాట్లు పూర్తి చేయగలిగామని కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక లోయర్ వార్ఫ్‌లోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది పట్టిసీమ ద్వారా సకాలంలో రైతులకు సాగునీరు అందించగలిగామన్నారు. గత ఏడాదిలో 47 టీఎంసీల నీటితో ఎక్కువ దిగుబడి సాధించామని అన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 15.26 టీఎంసీ నీటిలో సుమారు 4 లక్షల ఎకరాలలో వరి నాట్లు పూర్తి అయినట్లు, ఈ నెల చివరకు లక్షా 80 వేల ఎకరాలలో వరినాట్లు వేసే అవకాశం ఉందన్నారు. రెండేళ్లలో పశ్చిమ డెల్టాలో పంటల ద్వారా 8 వేల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టిసీమ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈఈ వెంకటరత్నం, విజయకుమార్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కొల్లిపర మండలంలోని తూములూరులో రెవెన్యూ అధికారులు గురువారం గ్రామ సభ నిర్వహించారు.



తెనాలి మండలం గుడివాడలో గురువారం రెవెన్యూ గ్రామసభలో 61 అర్జీలు వచ్చాయని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కావూరి చంద్రమోహన్ తెలిపారు.



ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం ఉపాధి కల్పన శాఖ నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో 1200 మంది పాల్గొన్నారు.



స్థానిక రజకపేటలో చెరువును రాష్ట్ర రజక సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు పోతిపాటి అంజిబాబు గురువారం సందర్శించారు.

పూడిక తీయించిన అధికారులు

ఇంపాక్ట్ ఆంధ్రజ్యోతి

తెనాలి రూరల్ : పట్టణంలో పలుచోట్ల కాల్వలలో నీటిపారుదల లేక ఎక్కడి నీరు అక్కడ నీరు నిలిచి పోతున్నా నేపథ్యంలో గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు.



అలంకార్ టాకీస్ రోడ్డులో తీయిస్తున్న పూడిక

మున్సిపాలిటీలో రుణమేళా

తెనాలి రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లరుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ విజయసారథి, సీఆర్పీ జయకుమార్, మణికంఠ పాల్గొన్నారు.



రుణమేళా సభలో మాట్లాడుతున్న చైర్మన్ వెంకట్రావు, పలువురు అధికారులు

భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

భట్టిప్రోలు: భూ సంబంధిత సమస్యల సత్వర పరిష్కారానికి రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కెఎల్ ప్రసాద్ తెలిపారు. మండలంలోని పెదలంకలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామసభలో రైతులు వివిధ సమస్యలపై 22 అర్జీలు అందించారన్నారు. అడంగల్‌లో సవరణలకు 12 అర్జీలు, అడంగల్‌కు ఆధార్ అనుసంధానం కోరుతూ పది అర్జీలు ఇచ్చారని తెలిపారు. అర్జీలను పరిశీలించి సత్వరమే సంబంధిత సమస్యలను పరిష్కరిస్తామని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, సర్వేయర్ ఆది రామచంద్రరావు, వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలకు ముస్తాబు

- తైల వర్ణాలతో ఆలయాలు
- వీధుల్లో పెద్ద ఎత్తున పందిళ్లు

వేమూరు : వినాయక చవితి నవరాత్రులు ఈ నెల 25వ తేదీ నుంచి జరగనున్నాయి. మండల పరిధిలో వార్షిక గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. మండల పరిధి గ్రామాల్లో యువకులు, ఉత్సవ కమిటీల వారు వివిధ రకాల పందిళ్ల ఏర్పాటు చేస్తున్నారు. మండలంలో అతి ప్రాచీనమైన జంపని సిద్ధి వినాయక ఆలయంలో, వేమూరులోని సిద్ధి, బుద్ధి సమేత శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో నవాహ్నిక దీక్షతో వార్షిక ఉత్సవాలు నిర్వహించనున్నారు. వేమూరు ఎన్టీఆర్ పురవేదిక వద్ద కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో పంచాహ్నిక దీక్షతో 13వ మహాగణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు వీధుల్లో సుందరంగా వర్ణాలు, ఎండకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండే విధంగా పందిళ్లను నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా అనేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. చావలి, పెరవలి, గ్రామాలతో పాటు 13 మైనర్ గ్రామాల్లోనూ ఈ ఏడాది గణపతి ఉత్సవాలను గతం కన్నా భారీగా నిర్వహించేందుకు యువకులు, రైతులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాలు తైల వర్ణాలతో శోభిల్లుతున్నాయి.


వేమూరు ఎన్టీఆర్ పురవేదిక వద్ద గణపతి ఉత్సవాలకు సిద్ధమవుతున్న పందిళ్ళు



చింతలపూడిలో పంపిణీ చేస్తున్న మట్టి వినాయకులు, కొల్లూరు విక్రయిస్తున్న గణనాథులు

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ..

దుగ్గిరాల: పర్యావరణను పరిరక్షించే మట్టి వినాయకుల ప్రతిమలను మండలంలోని పలు గ్రామాల్లో పంపిణీ చేస్తున్నారు. కాలుష్యాన్ని పెంచే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక ప్రతిమలు వాడొద్దని ప్రచారం చేస్తూ స్థానిక డాక్టర్ కొత్త రఘురామయ్య మెమోరియల్ డిగ్రీకళాశాల విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. పీడీ కె.రవికిరణ్, లావణ్య తదితరులు విద్యార్థులను ప్రోత్సహించారు. చింతలపూడిలో దుగిరాల యార్డు మాజీ డైరెక్టర్ కోలా సత్యనారాయణ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. పలువురు వినాయక వ్రతకల్ప ప్రతులను ఉచితంగా అందజేశారు.

గణేష్ ఉత్సవాలకు సర్వం సిద్ధం..

కొల్లూరు : వినాయక చవితి నవరాత్రులకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేసుకున్నారు. శుక్రవారం వినాయక చవితి పురస్కరించుకుని మండల కేంద్రం కొల్లూరులో 12 చోట్ల గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆయా విగ్రహాల వద్ద ప్రత్యేకంగా అలంకరించిన విద్యుత్ దీపాలు కాంతులీనుతున్నాయి. నిర్వాహకులు అనుమతులు తీసుకుని ఉత్సవ ఏర్పాట్లు చేసుకున్నారు. మండల గ్రామాల్లోనూ వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం గణేష్ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులు భావిస్తున్నారు.

వర్షంలోను విక్రయాలు..

వినాయక విగ్రహాలను భక్తులు వర్షాన్ని లెక్క చేయకుండా కొనుగోలు చేస్తున్నారు. వినాయక చవితి పురస్కరించుకుని గురువారం వినాయక విగ్రహాలు, పూలు, పండ్లు, అంగళ్లు కళకళలాడాయి. పూజలకు అవసరమైన పత్రిని బస్టాండ్ సెంటర్‌లో రోడ్లపై విక్రయిస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. భక్తులు వర్షంలోనే విగ్రహాలు, పత్రిని కొనుగోలు చేశారు. పత్రి విక్రయాలు నడిరోడ్డుపై చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని గ్రహించిన ఎస్ఐ అశోక్‌కుమార్ రోడ్డుకు దూరంగా విక్రయాలు చేయాలని హెచ్చరించారు. అమ్మకందారులు రోడ్డుపై నుంచి కొంత మేర లోపలికి జరిగి విక్రయాలు చేసుకున్నారు.


చల్లా బాలాత్రిపురసుందరి

తెనాలి కల్చరల్ : పట్టణానికి చెందిన యువనర్తకి చల్లా బాలా త్రిపురసుందరికి టీటీడీ దేవస్థానం ఎస్వీబీసీ చానల్ నుంచి నృత్య ప్రదర్శనకు ఆహ్వానం అందింది. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి సన్నిధిలో నాద నీరాజనం ఈ నెల 28న జరగనుంది. తనకు అవకాశం కల్పించిన శ్రీవేంకటేశ్వర భక్తి చానల్ కార్య నిర్వహణ అధికారి నరసింహారావుకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. ప్రదర్శనకు ఎంపికైన బాలత్రిపుర సుందరిని గురువారం పలువురు కళాకారులు అభినందించారు.


దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామసభలో గురువారం తహశీల్దార్ స్వర్ణలతకు రైతులు 24 అర్జీలు అందజేశారు.



దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు యేళ్ల జయలక్ష్మి, పక్కన అధికారులు.


దుగ్గిరాల బీజేపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రామకృష్ణారెడ్డి గురువారం పలువురు నాయకులకు పదవులను కల్పిస్తూ నియామక పత్రాలు అందజేశారు.

రెవెన్యూ గ్రామసభకు 12 అర్జీలు


పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్న సర్పంచ్ భాగ్యలక్ష్మి

వేమూరు : మండలంలోని చావలిలో గురువారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభకు 12 అర్జీలు అందినట్లు తహసీల్దార్ ఎ.కోటిరెడ్డి తెలిపారు. ఎంతో కాలంగా పరిష్కారం కాని సర్వే నెంబర్లు సరి చేసుకోవడం, అడంగళ్‌లో మార్పులు, ఆధార్ నెంబర్ అనుసంధానం, ఫోన్ నెంబర్ రిజిస్ట్రేషన్‌లను సులువుగా చేసుకోవచ్చన్నారు. నలుగురు రైతులకు సర్పంచ్ భాగ్యలక్ష్మి పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు, ఆర్ఐ లక్ష్మణరావు, వీఆర్వో సునీత, ఆపరేటర్స్ మధు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరు : అమృతలూరులో గురువారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో 52 అర్జీలు అందినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో 27 అర్జీలు తక్షణమే పరిష్కరించామన్నారు. మిగిలిన అర్జీలను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సతీష్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ నాంచారయ్య, ఆర్ఐ బ్రహ్మం, వీఆర్వో అనిల్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల రక్షణకు చట్టం చేయాలి

కొల్లూరు : ప్రైవేట్ విద్యా సంస్థల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని కోరుతూ మండల ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వాహకులు గుంటూరులో నిరసన కార్యక్రమానికి గురువారం తరలివెళ్లారు. ప్రైవేట్ విద్యా సంస్థపై జరిగిన దాడిని నిరసిస్తూ రాష్ట్ర ప్రైవేట్ విద్యా సంస్థల పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. చైతన్య విద్యావిహార్ డైరెక్టర్ పావులూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యా సంస్థలపై జరిగిన దాడి హేయమైన చర్యని, దానిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. నిరసనలో ఉప్పు శ్రీనివాసరావు, చార్లెస్ ఆరోక్, థామస్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చావిడి దగ్ధం

నాలుగు పశువులు మృతి

కొల్లూరు : ప్రమాదవశాత్తు పశువుల చావిడి దగ్ధమైంది. గురువారం రాత్రి మండలంలోని పెసర్లంకలో జొన్నకూటి వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి చెందిన చావిడిలోని రెండు గేదెలు, ఒక ఎద్దు, ఒక దూడ మంటల్లో సజీవ దహనం అయ్యాయి. స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నాలు చేసిన ఫలితం లేకపోయింది. ప్రమాదానికి కారణాలు తెలియలేదు. ఎస్ఐ అశోక్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

మొక్కల సంరక్షణ బాధ్యత అందరిదీ

భట్టిప్రోలు: మొక్కలను నాటడమే కాకుండా సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందనే మండలంలోని సూరేపల్లి వీపీ అండ్ జీఎస్ఎం హైస్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులు గురువారం రహదారి పక్కన నాటిన మొక్కలకు పాదులు చేసి వ్యర్థాలను తొలగించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్క లను తొలగించారు. స్వచ్ఛభారత్ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించినట్లు హెచ్ఎం ఆర్.రామకృష్ణ తెలిపారు. ఎన్‌సీసీ ఉపాధ్యాయుడు నరసింహారావు, ఉపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

రూ.65 లక్షలతో అదనపు తరగతి గదులు


కొల్లి సురేష్‌బాబు
ఎంఈవో

వేమూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో రూ.65 లక్షలతో పది అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేశాం. వేమూరు పంచాయతీ పరిధిలోని వరహాపురం గిరిజన పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి నక్కా ఆనందబాబు హామీ మేరకు రూ.6.50 లక్షలతో ప్రతి పాదనలు పంపాం. వరహాపురం పాఠశాలలో మరో ఉపాధ్యాయుడి నియామకానికి డీఈవోకు లేఖ రాశాం. ఇటీవల బదిలీలలో 42 మంది బదిలీ కాగా, 32 మంది కొత్తగా చేరారు. గతంలోని 3 ఖాళీలు భర్తీ అయ్యాయి. బదిలీల సమయంలో సకాలంలో సిలబస్ పూర్తి కాలేదు. అదనపు తరగతులతో పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించాం.

నిరుద్యోగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

వినుకొండరూరల్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన మిషన్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్, వైజాగ్‌లలో పనిచేయుటకు నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఏరియా కోఆర్డినేటర్ హనుమానాయక్ తెలిపారు. ఇంటర్ కనీసం 65శాతం మార్కుల ఉత్తీర్ణత కలిగి ప్రస్తుతం బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి కలిగిన యువకులు విద్యార్హత సర్టిఫికెట్ల నకలు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో ఈ నెల 29న గుంటూరులోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. వివరాలకు 9966874058ను సంప్రదించాలని కోరారు.

వినాయక చవితి ఉత్సవాలకు సర్వం సిద్ధం

వినుకొండ: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణేష్ వేడుకలకు పట్టణంలోని పలు ఉత్సవ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేసుకున్నారు. పట్టణంలోని ప్రధాన సెంటర్లు, వ్యాపార కూడళ్లల్లో వినాయక మండపాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఆకర్షణీయమైన వినాయకుని విగ్రహాలను తెప్పించారు. పట్టణంలోని తయారీ కేంద్రాల నుంచి భక్తబృందాలు వినాయకుని విగ్రహాలను కొనుగోలు చేసి ఊరేగింపుతో గ్రామాలకు తరలించారు. గ్రామాల్లోనూ పండుగ శోభ సంతరించకుంది. విఘ్నాలను తొలగించి అందరూ సుఖసంతోషాలతో ఉండాలంటూ ఇంటింటా స్వామివారికి పత్రితో ప్రత్యేక పూజలను జరిపేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.



కొనుగోలు కేంద్రాల వద్ద గణేష్ విగ్రహాలను గ్రామాలకు తరలిస్తున్న భక్తులు

ఊరూర వినాయక ఉత్సవాలు

నూజెండ్ల: మండలంలో వినాయక చవితి ఉత్సవాలకు యువత ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో మండపాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు భారీ విగ్రహాలను ట్రాక్టర్లపై గ్రామాలకు తీసుకొస్తున్నారు. విద్యార్థులు ఇళ్లల్లో పూజలు చేసేందుకు మట్టి విగ్రహాలు, పత్రిని సమకూర్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటివరకు విగ్రహాల ఏర్పాటుకు 17 కమిటీలు అనుమతులు తీసుకున్నట్లు ఐనవోలు ఎస్ఐ కె.వెంకటప్రసాద్ తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు

విగ్రహాల మండప నిర్వాహకులతో సీఐ శ్రీనివాసరావు

వినుకొండ: మండపాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ జి.శ్రీనివాసరావు హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం విగ్రహ మండపాల కమిటీ సభ్యులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ విగ్రహాన్ని ఏర్పాటు చేసే వారు కమిటీగా ఏర్పడాలని, బలవంతంగా చందాలను వసూలు చేయకూడదని, విద్యుత్‌శాఖ, మైక్ పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. మండపం వర్షానికి కూలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫ్లెక్సీలు, రాజకీయ పార్టీల జెండాలు, ప్రసంగాలు చేయకూడదని చెప్పారు. రాత్రి 10 తరువాత మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు చేయకూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కమిటీ సభ్యులు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న పట్టణ సీఐ శ్రీనివాసరావు

వినాయకచవితి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బ్రహ్మానాయుడు, డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జునరావు

వినుకొండ: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వినుకొండ నియోజకవర్గ ప్రజలకు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మానాయుడు, డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ప్రైవేటు విద్యాసంస్థల్లో వినాయక వేడుకలు

వినుకొండ: గీతాంజలి స్కూల్లో వినాయకచవితి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ వినాయకుడు తల్లిదండ్రులను, గురువులను భక్తిశ్రద్ధలతో గౌరవించేవాడని, చిన్నారులందరూ వినాయకుడిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ విధిగా మట్టి వినాయకుడిని పూజకు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వై.ఎల్.కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక గీతమ్స్ గ్లోబల్ మైండ్స్ స్కూల్లో వినాయక చవితి సంబరాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో అలంకరించిన వినాయకుని ప్రతిభ పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎన్.ఎస్.నారాయణ, సురేష్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





గీతాంజలి, గీతమ్స్ పాఠశాలల్లో వినాయకచవితి వేడుకలు

పర్యావరణానికి మట్టి విగ్రహాలు మేలు..

వినుకొండరూరల్ : మట్టి విగ్రహాలతో పర్యావరణానికి మేలు జరుగుతుందని పట్టణ సీఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పల్నాడు రోడ్డులోని ప్రకాశ్ గుడ్‌లక్ స్టోర్స్ దగ్గర ఆర్యవైశ్య యూత్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు మట్టి విగ్రహాలను వాడటం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎల్.ఎన్.రావు, వాసవియూత్ క్లబ్ అధ్యక్షులు మండవ వెంకటకిరణ్‌కుమార్, చల్లగుండ్ల కిషోర్, శ్రీధర్, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పావని మెడికల్స్, స్వాతిఫ్యాషన్స్ సౌజన్యంతో శివయ్యస్థూపం సెంటర్ వద్ద భక్తులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునరావు, డి.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

వేల్పూరు(శావల్యాపురం): మండలంలోని వేల్పూరు గ్రామ పరిధిలో ఉన్న గంటవారిపాలెం, వెలమవారిపాలెం, వేల్పూరులలో గురువారం గ్రామానికి చెందిన ఓబూరి చిన్నమల్లికార్జునరావు వెయ్యి మట్టి విగ్రహాలను గురువారం పంపిణీ చేశారు. వివేకానంద పూర్వవిద్యార్థుల కమిటీ, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల కమిటీ సభ్యులు ఎస్ .చలపతిరావు, ఓబూరి ఆదినారాయణ, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వేల్పూరులో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న చిన్నమల్లికార్జునరావు

ఎన్‌టీఆర్, కాటం వెంకటేశ్వర్లు విగ్రహాల ఆవిష్కరణ

ఈపూరు: మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామంలో గురువారం ఎన్‌టీఆర్, టీడీపీ గ్రామ సీనియర్ నేత కాటం వెంకటేశ్వర్లు విగ్రహాలను గుంటూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రాపర్ల జగ్గారావు, మాజీ ఎంపీపీ బైలడుగు రామయ్య, ముండ్రు రామకృష్ణ, సాగునీటి సంఘం అధ్యక్షుడు అునాల కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, సుబ్బరాయుడు, విడపలపాటి హనుమయ్య, వలరాజు, మీసాల ప్రసాదు, చాపల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్, కాటం వెంకటేశ్వర్లు విగ్రహాలు ఆవిష్కరిస్తున్న మన్నవ తదితరులు

సంగం డెయిరీ బోనస్ పంపిణీ

నూజెండ్ల: మండలంలోని రవ్వవరం, సాయినగర్ గ్రామాల్లో సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు బుధవారం రాత్రి మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావు, డైరెక్టర్ గంగినేని హనుమంతరావు బోనస్ పంపిణీ చేశారు. రవ్వవరం గ్రామంలో రూ.1.40లక్షలు, సాయినగర్‌లో రూ.2.44లక్షలను బోనస్‌గా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు జిల్లా కార్యదర్శి బచ్చు అంజిరెడ్డి, సూపర్‌వైజర్ వేణుగోపి, పాల సేకరణ అధ్యక్ష, కార్యదర్శులు కె.పెద్దశ్రీను, ఆవుల అంకిరెడ్డి, కె.చిన్నశ్రీను, పి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● **ఇర్లపాడు(శావల్యాపురం)**: మండలంలోని ఇర్లపాడు గ్రామంలో గురువారం సంగం డెయిరీ బోనస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావు మాట్లాడుతూ 64మంది సభ్యులకు రూ.4.50లక్షలను అందించారు. ప్రథమ బహుమతి సాధించిన సైదారావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గంగినేని హనుమంతరావు, సూపర్‌వైజర్ ఎం. వెంకటేశ్వరరావు, సంగం అధ్యక్షులు ఎం. పూర్ణచంద్రరావు తదితరులున్నారు.

ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం

శావల్యాపురం : స్థానిక జెడ్పీ పాఠశాలలో పనిచేసిన బదిలీ అయిన ఉపాధ్యాయులకు గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ చైర్మన్ మర్రి దుర్గారావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్ది సమాజానికి పనికి వచ్చే పౌరులుగా ఎదగడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం సమంజసమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

వినుకొండరూరల్: మండలంలోని నడిగడ్డ, కొప్పుకొండ, పాకాలు, దొండపాడు, పానకాలపాలెం, గణేషునిపాలెం, కొప్పుకొండ తండా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని 784 మంది విద్యార్థులకు గాను 733మందికి గురువారం వైద్యాధికారి సునీల్‌నాయక్, ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 9 నెలల వయసు నుంచి 15 సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులందరూ ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మేరిప్రమీల, ఆంజనేయులు, హెల్త్‌సూపర్‌వైజర్ పున్నయ్య, ఏఎన్ఎంలు వజ్రం, రమాదేవి, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిర్చి సాగుపై ఏడీ విచారణ

ఈపూరు: మండలంలోని బొగ్గరం గ్రామంలో గురువారం ఉద్యానవన సాగు అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్బారెడ్డి రైతులను విచారించారు. గిట్టుబాటు ధర లేక రైతులకు ప్రభుత్వం అందజేసిన పరిహారం పక్కదారి పట్టిందనే ఆరోపణలు రావడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశంచింది. ఈ క్రమంలో ఏడీ సుబ్బారెడ్డి బొగ్గరంలో మిర్చి సాగు చేసిన రైతులను విచారించారు.

చంద్రన్నబీమా అందజేత

నూజెండ్ల: మండలంలోని వి.అప్పాపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన దేసు నాసరయ్య భార్య ఉషాకుమారికి ఏపీఎం జి.సత్యానందం, బీమా మిత్ర రాణి చంద్రన్న బీమా నగదును గురువారం అందజేశారు. కొంతకాలంగా కిడ్నీ సమస్యలతో బాధపడుతూ బుధవారం గుంటూరు జనరల్ ఆసుపత్రిలో నాసరయ్య మరణించాడు. చంద్రన్నబీమా లబ్ధిదారుడిగా నమోదై ఉండటంతో, అతని భార్య ఉషాకుమారికి మట్టిఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందజేశారు. మిగిలిన నగదును త్వరితగతిన అందేలా చూస్తామని ఏపీఎం అన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్రను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

వినుకొండ: అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్రవ్యాప్త చైతన్యయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ కోరారు. స్థానిక కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చైతన్యయాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి బుధవారం ప్రారంభమైందని అన్నారు. సెప్టెంబరు 17న యాత్ర ముగుస్తుందని, మన జిల్లాలో ఈ నెల 28న మొదలై 31వ తేదిన వినుకొండ నియోజకవర్గంలో పర్యటిస్తుందన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం చంద్రబాబు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చి ఐదు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఎటువంటి పురోగతి సాధించలేదన్నారు. ఈ కాల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా 40మంది చనిపోయారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మారుతివరప్రసాద్, బూదాల శ్రీనివాసరావు, అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మంత్రునాయక్, సీహెచ్. పుల్లారెడ్డి, జి. రామకృష్ణ, ఆర్. శ్రీనివాస్, రత్నాచారి, సైదావలి, ఎం.వెంకటేశ్వర్లు, బండి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




వినుకొండ, నూజెండ్లలో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్, మారుతివరప్రసాద్

అగ్రిగోల్డ్ బాధితులకు అసలు, వడ్డీ ఇవ్వాలి

నూజెండ్ల : అగ్రిగోల్డ్ బాధితులకు అసలు, వడ్డీ కలిపి ఇచ్చే వరకు పోరాటం చేస్తామని వినుకొండ నియోజకవర్గ ఏరియా కార్యదర్శి మారుతివరప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన నూజెండ్ల, రవ్వవరం, రాముడుపాలెం తదితర గ్రామాల్లో సీపీఐ నాయకులు పర్యటించి అగ్రిగోల్డ్ బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మారుతివరప్రసాద్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేవరకు సీపీఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు బస్సు యాత్ర ప్రారంభమైందని అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు ఐక్యంగా డిమాండ్లను సాధించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూజెండ్ల సీపీఐ కార్యదర్శి ఉలవలపూడి రాము, సీపీఐ నాయకులు శిలార్, ఏఐటీయూసీ నాయకులు ఆర్.ఏసుదాసు, అగ్రిగోల్డ్ ఏజెంట్లు పాల్గొన్నారు.

సినిమా గైడ్

అరుణా	ఆనందో బ్రహ్మ
వెంకటేశ్వర	జయ జానకి నాయక
సురేష్	నేనే రాజు నేనే మంత్రి
కీర్తి	ఫిదా

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ చైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238

రైతు సేవలో రెవెన్యూ సదస్సు

వినుకొండరూరల్: మండలంలోని అందుగులకొత్తపాలెం గ్రామంలో గురువారం రైతుసేవలో రెవెన్యూ శాఖ గ్రామ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శనగల శివనాగిరెడ్డి ఈ నెలాఖరు వరకు గ్రామసభలు ఏర్పాటు చేశామని, భూసమస్యలు ఉన్న రైతులు దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఒక దరఖాస్తు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీ కమతం నరసింహారావు, సర్వేయర్ రవికుమార్, ఆర్ఐ మురళీధరరావు, వీఆర్వో మంగయ్య, గ్రామస్తులు పాల్గొనారు.



వినుకొండ: సదస్సులో దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ శివనాగిరెడ్డి

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

వనికుంట(ఈపూరు): రైతులు సమస్యలను గ్రామ సభల్లో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని తహసీల్దారు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని వనికుంట గ్రామంలో గురువారం రైతు సేవలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. తహసీల్దారు మాట్లాడుతూ రైతులు గ్రామ సభలో అధికారుల దృష్టికి భూసమస్యలను సమస్యల పరిష్కారం కోసం రైతులు అధికారులకు ధరఖాస్తులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజారావు, వీఆర్వో ఎస్కే నన్నేషా, గ్రామస్థులు పాల్గొన్నారు.

శానంపూడి గ్రామంలో...

శావల్యాపురం: మండలంలోని శానంపూడి గ్రామంలో గురువారం రెవెన్యూ అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు భూవివాదాలకు సంబంధించిన సమస్యలుంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ పుల్లారావు, ఆర్ఐ శంకరరావు, వీఆర్వోలు ఏసురత్నం, వంశీకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించాలి

బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి భగత్‌సింగ్

వినుకొండరూరల్: ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించి భరోసా అందించాలని బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి భగత్‌సింగ్ తెలిపారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని బ్రహ్మణపల్లి పంచాయతీ రాజీవ్‌నగర్‌కు చెందిన ఎస్సీ సామాజిక వర్గ బాధితులను గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ మాట్లాడుతూ సమాజంలో కొన్ని వర్గాలు అకారణంగా దళితులను అవమానాలకు గురిచేస్తున్నారని, భౌతికదాడులకు దిగుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ఎస్సీ కాలనీల్లో అభివృద్ధి కుంటుపడిందని, ప్రభుత్వం ఎస్సీలకు రక్షణ కల్పించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పూర్తిగా అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.



బాధితులను పరామర్శిస్తున్న కేంద్ర కమిటీ కార్యదర్శి భగత్‌సింగ్

ప్రైవేటు విద్యాసంస్థలకు రక్షణ కల్పించే చట్టం తేవాలి

అపుస్మా నియోజకవర్గ అధ్యక్షుడు నబి

వినుకొండరూరల్: ప్రైవేటు విద్యాసంస్థలకు రక్షణ కల్పించే చట్టం తేవాలని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) నియోజకవర్గ అధ్యక్షులు షేక్ నబి అన్నారు. కర్నూలు సంఘటనకు నిరసనగా రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు భద్రత, పాఠశాలల పరిరక్షణ కోరుతూ రాష్ట్ర బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉస్మా సభ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి పట్టణ సీఐ జి.శ్రీనివాసరావు, తహసీల్దార్ కార్యాలయంలో, ఎంఈవో సయ్యద్ జప్రుల్లాకు గురువారం వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలులోని ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థి బలవన్మరణం చెందగా విషయం తెలుసుకొని పరామర్శించడానికి వెళ్లిన కర్నూలు జిల్లా అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై ఆసుపత్రి వద్ద ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు దాడిచేసి గాయపరచడం అమానుషమన్నారు. ఇప్పటికైనా అధికారులు విద్యార్థి సంఘాల దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వి.వి.శర్మ, పి.సుజ్ఞానం, పి.శ్రీనివాసరావు, రవి, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, మల్లేశ్వరి, అరుణ, సాయికుమారి తదితరులు పాల్గొన్నారు.



సీఐ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న అపుస్మా సభ్యులు